www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 21-4-2025 | సంపుటి : 21 | సంచిక : 212 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేలుడు పదార్థాల నిల్వ కేసులో

## వైసీపీ నేత అరెస్ట్

సమగ్ర విచారణకు మంత్రి అనిత ఆదేశం



2వ పేజీలో..

ఆయన మరణం పార్టీకి తీరని లోటు..

టీడీపీ నేత మృతి పట్ల మంత్రి నారా లోకేష్

2లో.

## బాబుకు జన్మదిన శుభాకాంక్షలు






**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖులు ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రి అమిత్‌షా, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు బర్త్‌డే విషెస్ చెప్పారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ట్విటర్ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన దీర్ఘాయుష్షుతో జీవించాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. పవన్‌కల్యాణ్, చిరంజీవి ఎక్స్‌వేదిక ద్వారా చంద్రబాబుకు 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దూరదృష్టి కలిగిన నాయకుడు దొరకడం తెలుగు ప్రజల అదృష్టమంటూ కొనియాడారు. దార్శనికత, కృషి, పట్టుదల, అంకిత భావం, ఉన్న గొప్ప నాయకులంటూ ప్రశంసించారు. చంద్రబాబు అనితర సాధ్యుడంటూ వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలంటూ పవన్‌కల్యాణ్ ట్వీట్ చేశారు. విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతం. భవిష్యత్తు అంచనా వేసి వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమని అన్నారు.

# ఏపీలో మెగా డీఎస్సీ..

### 16,347 పోస్టులకు నోటిఫికేషన్



**అమరావతి, (నినాదం):** ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం **16,347** ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది.


పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని ఆ శాఖ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు.

**షెడ్యూల్**

ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు : ఆన్‌లైన్ ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ
మే 20 నుంచి : నమూనా పరీక్షలు
మే 30 నుంచి : హాల్‌టికెట్ల డౌన్‌లోడ్
జూన్ 6నుంచి జూలై 6వరకు : పరీక్షలు
పరీక్షలు పూర్తయిన తర్వాత రెండో రోజు ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల చేస్తారు. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు.

## నదిలో స్నానానికి వెళ్లి..

ఇద్దరు యువకులు గల్లంతు..



2వ పేజీలో..

**అల్లూరిసీతారామరాజు, (నినాదం):** సీలేరు నది లో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. స్నానం చేసేందుకు వెళ్లిన శ్రీను, దిలీప్ కొద్దిసేపటికే నీటి కొట్టుకుపోయారు. దీంతో వారిద్దరి కోసం ఈతగాళ్లు గాలిస్తున్నారు. స్థానికుల సాయంతో పోలీసులు ఘటనా స్థలంలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగింది. చింతూరు మండలం కల్లేరు వద్ద సీలేరు నదిలో యువకులు శ్రీను, దిలీప్ స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు ఇద్దరు కూడా నీటిలో మునిగిపోయి గల్లంతయ్యారు. ప్రస్తుతం వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు ఇప్పటికే బాధిత కుటుంబాలకు సమాచారం అందజేశారు. దీంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేడు 17వ సివిల్ సర్వీసెస్ డే..

హాజరుకానున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, (నినాదం):** 17వ నేషనల్ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా సోమవారం సివిల్ సర్వెంట్లను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులను ప్రదానం చేయనున్నారు. అలాగే సమగ్ర అభివృద్ధి, గుర్తించిన ప్రాధాన్యతా కార్యక్రమాలు ఆవిష్కరణల అమలుపై విజయగాథలతో కూడిన ఈ పుస్తకాలను సైతం విడుదల చేయనున్నట్లు సిబ్బంది మంత్రిత్వ శాఖ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. అవార్డుల ప్రదానోత్సవానికి ముందు అవార్డు గెలుచుకోవడానికి గల కారణాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఒక చిత్రం కూడా ప్రదర్శించనున్నారు. అనంతరం 'సివిల్ సర్వీసెస్ రీఫార్మ్స్, చాలెంజెస్ అండ్ అపార్చునిటీస్' అనే అంశంపై కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టీవీ సోమనాథన్ అధ్యక్షతన ప్లీనరీ సెషన్ ఉంటుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. సివిల్ సర్వెంట్స్ డే వేడుకల్లో ప్రధాని మోడీ ప్రసంగించడం ఇది ఏడో సారి.

## క్రికెట్ ఆడుతుండగా పిడుగు ఇద్దరి మృతి

02




**ప్రకాశం జిల్లా:** బేస్తవారిపేట మండలం పెద్ద ఓబినేనిపల్లెలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా పిడుగుపడి గోషిపోతల ఆకాష్ (17), పులిగుజు తన్ని (18) అనే ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

## తలతో పోలీస్‌స్టేషన్‌కు..

అస్సాంలో ఓ వృద్ధుడి కిరాతకం



**గుహవటి:** అస్సాంలో 60 ఏండ్ల వృద్ధుడు ఘాతుకానికి పాల్పడాడు. భార్యతో గొడవపడి ఆవేశంలో ఆమె తలనరికి.. అనంతరం తలతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఈ భయానక ఘటన శనివారం రాత్రి చిరాంగ్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర్ బల్లంగురికి చెందిన బితిశ్ హజోంగ్ శనివారం కూలి పని నుంచి ఇంటికి తిరిగి రాగానే భార్య బజంతితో చిన్న విషయమై గొడవ పడ్డాడు. ఆ తర్వాత ఆవేశంలో పదునైన ఆయుధంతో ఆమె తల నరికి హత్య చేశాడు. అనంతరం సైకిల్‌లో నేరుగా బల్లంగురి అవుట్‌పోస్ట్‌కు వెళ్లి పోలీసులకు భార్య తల అప్పగించి వారికి లొంగిపోయాడు. నిందితుడు నిత్యం భార్యతో చిన్న చిన్న విషయాలకు గొడవ పడేవాడని స్థానికులు తెలిపారు. బజంతి మృతదేహాన్ని శవ పరీక్షకు పంపారు. ఫోరెన్సిక్ నిపుణులు నమూనాలను సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.



# వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర లక్ష్యం

### 'పీ4'తో స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం

జన్మదినం సందర్భంగా సీఎం చంద్రబాబు కీలక సందేశం

02

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా రాజకీయ నేతలతో పాటు పలువురు ప్రముఖులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. దీనిపై సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు. తనకు విషెస్ చెప్పినవారికి కృతజ్ఞతలు తెలుపుతూ.. కీలక సందేశం ఇచ్చారు. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు. అలాగే 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

- అమరావతి, (నినాదం)

- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా



## వారివల్లే వలసలు..

## బైడెన్‌పై ట్రంప్ ఫైర్

**వాషింగ్టన్, (నినాదం):** అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్ పై ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ ఫైర్ అయ్యారు. ట్రంప్‌తో పాటూ మరికొందరిని టార్గెట్ చేస్తూ ఎక్స్ వేధికగా ట్రంప్ విరుచుకుపడ్డారు. ఓ వైపు ఈస్టర్ శుభాకాంక్షలు చెబుతూనే మరోవైపు ఇండైరెక్ట్‌గా మండిపడ్డారు. హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారం చేసేవారు. ప్రమాదకర నేరస్థులు, గ్యాంగులను దేశంలోకి తీసుకువచ్చేందుకు పోరాడుతన్న, కుట్రపన్నుతున్నవారందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

## పదేళ్లుగా ఈ బెట్టింగ్..

వైసీపీ నేతల క్రికెట్ బెట్టింగ్ గుట్టురట్టు
ఇద్దరు అన్నదమ్ముల కోసం
రెండు ప్రత్యేక పోలీసు బృందాలు



**పాలకొల్లు, (నినాదం):** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో ఆన్‌లైన్ బెట్టింగ్ గుట్టు రట్టయింది. హైదరాబాద్, విశాఖ కేంద్రాలుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, బెట్టింగ్ నిర్వాహకులైన వైసీపీ నాయకులు యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు పరారీలో ఉన్నట్లు నరసాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద తెలిపారు.

2లో..

## ఆ బస్సులు ఎలా నడిపిస్తారో చూస్తా..

### ఓనర్లకు జేసీ స్ట్రాంగ్ వార్నింగ్



**అమరావతి, (నినాదం):** ప్రైవేటు బస్సు ఓనర్ల పై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఆహ్వానించకుండా హైదరాబాద్ లో ప్రైవేటు బస్సు ఓనర్ల సమావేశం నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రభుత్వానికి బస్సులు లీజుకు ఇచ్చిన వాళ్లు ఎలా నడుపుకుంటారో చూస్తానని హెచ్చరించారు. సమావేశం నిర్వహించిన వాళ్లకు బస్సులపై అవగాహన లేద న్నారు. తాము ఎప్పటి నుంచో బస్సు వ్యాపారంలో ఉన్నామని, మీటింగ్‌కు తనను ఆహ్వానించకపోయినా బాధేమీ లేదన్నారు. ఈ రోజుల్లో మనం బస్సు ఓనర్లమా..?. ముందు ఎవరైతే బస్సులు లీజుకు ఇచ్చారో వాళ్లను తిప్పని వ్వద్దు.. ఎవరెవరో ఇష్టాసారంగా వ్యవహరిస్తున్నారు. బయటవాళ్లు లీజుకు ఎలా ఇస్తారు. వాళ్లను బయటకు జరపండి" అని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఆగమశాస్త్ర పండితులకు

## నెలనెలా సంభావన

2

ఈ-వ్యర్థాల పునర్వినియోగాన్ని

## సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత

2లో..

# ఏక్తానగర్‌లో భారీ విగ్రహం సందర్శన

### పటేల్ విగ్రహ నిర్మాణంపై నారాయణ బృందం అధ్యయనం



2లో..

- గుజరాత్ అధికారుల ప్రజెంటేషన్
- అమరావతి నిర్మాణం నేపథ్యంలో పర్యటన
- అహ్మదాబాద్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ పరిశీలన
- నేడూ గుజరాత్‌లో కొనసాగనున్న టూర్
- స్పోర్ట్స్ సిటీని సందర్శించనున్న మంత్రి, అధికారులు

**అమరావతి, (నినాదం):** రాజధాని నిర్మాణంలో భాగంగా ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్న మంత్రి నారాయణ బృందం రెండు రోజుల పర్యటనకు గుజరాత్ వెళ్లింది. మొదటి రోజు అహ్మదాబాద్, ఏక్తానగర్‌లో పర్యటించింది. ఆదివారం ఉదయం అహ్మదాబాద్‌లో మంత్రి బృందానికి గుజరాత్ అధికారులు స్వాగతం పలికారు. అహ్మదాబాద్ నుంచి బస్సులో ఏక్తానగర్ చేరుకుని, అక్కడ ప్రపంచంలోనే అతి పెద్దదైన సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని, దానికి అనుగుణంగా నిర్మించిన మరికొన్ని కట్టడాలను పరిశీలించారు. 597 అడుగుల ఎత్తుతో అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది? ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు? విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామగ్రి ఉపయోగించారు? అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు. నర్మదానది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణంపై అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలు విగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహంతో పాటు ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# రూ. 41.42 కోట్లతో. 'తుంగభద్ర' గేట్ల మార్పు

### 28 వరకూ బిడ్‌ల దాఖలుకు అవకాశం



2లో..

- 2న బిడ్ తెరిచి.. కాంట్రాక్టర్‌కు పనుల అప్పగింత
- 15 నెలల్లో గేట్ల బిగింపు పనులు పూర్తి చేయాలని షరతు
- ఈ ఏడాది డ్యాంలో 80 టీఎంసీలకు మించి నిల్వ చేయలేని పరిస్థితి
- ఆందోళనలో ఆయకట్టు రైతులు

**అమరావతి:** కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) మార్గదర్శకాల మేరకు తుంగభద్ర డ్యాంలో కాలం చెల్లిన 32 గేట్లను తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు తుంగభద్ర బోర్డు సిద్ధమైంది. ఈ పనులకు రూ.41.42 కోట్లను కాంట్రాక్టు విలువగా నిర్ణయించి ఆదివారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యం

ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం.. అపురూప అవకాశం అని అన్నారు. అంతేగాక మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయని, తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారని, మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని సీఎం మాటిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నానని అన్నారు. ఇక స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం అని, మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తానని చెప్పారు. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమేనని, అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన అంటూ.. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందామని వివరించారు.సమాజంలో అసమానతలు పోవాలి.. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి.. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం అని అన్నారు. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చిందని, ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను.. స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం అని తెలిపారు. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి అని, వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తానని, జనం మన బలం.. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయని, అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నామని తెలియజేశారు.మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలమని, 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష అని తన కోరికను వ్యక్తపరిచారు. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉందని, దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదామని, నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నానని అన్నారు. ఇక తన పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు, అందరికీ టీడీపీ అధినేత మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు.

## అరెస్ట్ పై స్పందించిన మాజీ ఎంపీ హర్షకుమార్..

**మంచి బహుమతి ఇచ్చారంటూ భావోద్వేగం**



**రాజమండ్రి, (నినాదం):** రాజమండ్రి నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లిన మాజీ ఎంపీ హర్షకుమార్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. తన అరెస్ట్ పై తొలిసారిగా స్పందించిన హర్ష కుమార్.. సీఎం చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ఒక క్రిస్టియన్ పాస్టర్ ను చంపించి, కేసును తారుమారు చేయించాడని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల పోస్ట్ మార్టం రిపోర్టును ఇంతవరకు బయటపెట్టలేదని, చంద్రబాబుకు తెలియకుండానే ఇవన్నీ జరుగుతాయా అని ప్రశ్నించారు. క్రిస్టియన్ పాస్టర్ చనిపోతే రాష్ట్రంలోని పాస్టర్లకు తాయిలాలు ఇచ్చి చక్కబెట్టేద్దాం అని అనుకుంటున్నాడని, చంద్రబాబుకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క పిలుపుతో ర్యాలీకి చాలామంది హాజరయ్యారని, వారంతా పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అని నమ్ముతున్నారని అన్నారు. ఈ కేసు విషయంలో రాష్ట్రంలోని ఎస్పీలు, ఐజీలు సిగ్గుపడాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరెస్ట్ చేసినంత మాత్రాన తనకేమి ఐపోదని అన్నారు.చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు మొదట తానే వెళ్లి సంఘీభావం తెలిపానని, మంత్రి నారా లోకేష్ గుర్తు చేసుకోవాలన్నారు. అందుకు మంచి బహుమతి ఇచ్చారని, చంద్రబాబుకు ఫోన్ చేసి చెప్పు లోకేష్ అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కాగా శనివారం పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు ఉన్నాయని పలువురు పాస్టర్లు రాజమండ్రిలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లిన మాజీ ఎంపీ హర్షకుమార్ ను రాజమండ్రి పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఆయన మరణం పార్టీకి తీరని లోటు..

**టీడీపీ నేత మృతి పట్ల మంత్రి నారా లోకేష్**

**అమరావతి, (నినాదం):** జాకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటు అని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లాకు చెందిన నాయకులు జాకీవుల్లా హఠాన్మరణం పొందారు. దీనిపై నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. అనంతపురం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జాకీవుల్లా మృతి బాధాకరమని అన్నారు. తెలుగు విద్యార్థి, తెలుగు యువత నాయకుడిగా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడిగా ఆయన పార్టీకి అనేక రకాల సేవలందిచారని గుర్తు చేసుకున్నారు. అంతేగాక జాకీవుల్లా కుటుంబం పార్టీ పటిష్టతకు కృషిచేసిందని తెలిపారు. ఇక జాకీవుల్లా మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని, వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని మంత్రి లోకేష్ రాసుకొచ్చారు.



### ఆగమశాస్త్ర పండితులకు

## నెలనెలా సంభావన



**ఆత్మకూరు:** ఏప్రిల్ 20 వేద పారాయణం చేసి ఖాళీగా ఉన్న వేద పండితులకు నెలకు రూ. 3వేల చొప్పున సంభావన అందించేందుకు సీఎం చంద్రబాబు ఉత్తర్వులు ఇచ్చినట్లు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని మహాహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేవదాయ శాఖ జోనల్ అధికారి, శ్రీకాళహస్తి ఈవో బాపిరెడ్డితో కలిసి వేద పండితులకు సంభావన చెక్కులు అందజేశారు. రాష్ట్రంలో ఆగమ శాస్త్రం చదివి సర్టిఫికెట్ పొందిన 599 మందికి నెలకు రూ. 3,000 చొప్పున జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు రూ. 53,91,000 సంభావనను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు

## ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలి: ఏపీటీఎఫ్

**అమరావతి, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడంలో చురుకుగా పాల్గొనాలని ఏపీటీఎఫ్-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి టీచర్లకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సోమవారం నుంచి మూడు రోజుల పాటు చేపడుతున్న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో అందరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ ఎన్వీ రమణ



**తిరుమల :** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఆదివారం రాత్రి నైవేద్య విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు పద్మావతి అతిథిగృహం వద్ద ఆయనకు టీటీడీ రిసెప్షన్ అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి బస, దర్శన ఏర్పాట్లు చేశారు. కాగా, సాయంత్రం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని జస్టిస్ ఎన్వీ రమణ దర్శించుకున్నారు.

## బాబు పుట్టినరోజున తిరుమలలో ఒకరోజు అన్నదానం

**రూ.44లక్షల విరాళం అందజేసిన 'భాష్యం' అధినేత రామకృష్ణ**



**తిరుమల/గుంటూరు :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారంనాడు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఒకరోజు అన్నదానం చేశారు. భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ఇందుకోసం రూ. 44 లక్షలు విరాళంగా అందజేశారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు చంద్రబాబు నాయుడు, భాష్యం రామకృష్ణ పేర్లపై ఈ అన్నదానం జరిగింది. టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి దాతతో కలిసి భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.

## వారివల్లే వలసలు.. బైడన్‌పై ట్రంప్ ఫైర్

అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడన్ పై ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ ఫైర్ అయ్యారు. ట్రంప్‌తో పాటూ మరికొందరిని టార్గెట్ చేస్తూ ఎక్స్ వేధికగా ట్రంప్ విరుచుకుపడ్డారు. ఓ వైపు ఈస్టర్ శుభాకాంక్షలు చెబుతూనే మరోవైపు ఇండైరెక్ట్‌గా మండిపడ్డారు. హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారం చేసేవారు. ప్రమాదకర నేరస్థులు, గ్యాంగులను దేశంలోకి తీసుకువచ్చేందుకు పోరాడుతన్న, కుట్రపన్నుతున్నవారందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

ఇలాంటి వ్యక్తులు మనదేశంపై దాడులకు పాల్పడటానికి అనుమతిస్తున్న అసమర్థన్యాయమూర్తులు మరియు దర్యాప్తు అధికారులకు కూడా శుభాకాంక్షలు అంటూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓపెన్ బార్డర్స్ పాలసీ ద్వారా సరిగ్గా తనిఖీలు చేయకపోవడం వల్లనే లక్షలాది మంది వలసదారులు వచ్చారని ఆరోపించారు. ఇప్పటివరకు పనిచేసిన వారిలో అత్యంత అసమర్థుడు బైడెన్ అంటూ మండిపడ్డారు. గతంలో ఆయన ఏం చేశారో ఆయనకే తెలియదని, ఎన్నికల సమయంలో తనను మోసం చేసిన అందరికీ థాంక్స్ అని చెప్పారు.

## దుర్గమ్మ గుడిలో చోరీ..

**బంగారు సూత్రాలు, వెండి కిరీటం ఎత్తుకెళ్లిన దొంగ**



కాకినాడ జిల్లా తొండంగి మండలం పి.అగ్రహారం వలసపాకల లో చోరీ జరిగింది. దుర్గమ్మ గుడి తాళం పగలకొట్టి లోపలికి దొంగ చొరబడ్డారు. అమ్మవారి మెడలో ఉన్న మూడు జతల బంగారు సూత్రాలు, వెండి కిరీటం ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలు గుడి సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయ్యారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగ కోసం గాలిస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజ్‌లో దొంగతనం దృశ్యాలు క్లియర్‌గా కనిపిస్తుండటంతో దొంగను గుర్తించడం పెద్ద కష్టంకాదని అంటున్నారు. త్వరలో కేసును ఛేదిస్తామని పోలీసులు తెలిపారు.

## రూ.41.42 కోట్లతో..'తుంగభద్ర' గేట్ల మార్పు

**28 వరకూ బిడ్‌ల దాఖలుకు అవకాశం**

**2న బిడ్ తెరిచి.. కాంట్రాక్టర్‌కు పనుల అప్పగింత**

**15 నెలల్లో గేట్ల బిగింపు పనులు పూర్తి చేయాలని షరతు**

**ఈ ఏడాది డ్యాంలో 80 టీఎంసీలకు మించి నిల్వ చేయలేని పరిస్థితి**

**ఆందోళనలో ఆయకట్టు రైతులు**



**అమరావతి:** కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) మార్గదర్శకాల మేరకు తుంగభద్ర డ్యాంలో కాలం చెల్లిన 32 గేట్లను తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు తుంగభద్ర బోర్డు సిద్ధమైంది. ఈ పనులకు రూ.41.42 కోట్లను కాంట్రాక్టు విలువగా నిర్ణయించి ఆదివారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. 32 గేట్లు అమర్చే పనులు 15 నెలల్లో పూర్తి చేయాలని గడువు విధించింది. టెండర్‌లో బిడ్‌ల దాఖలుకు ఈనెల 28 వరకూ అవకాశం ఇచ్చింది. అదే రోజున టెక్నికల్ బిడ్ తెరుస్తుంది. అందులో అర్హత సాధించిన కాంట్రాక్టు సంస్థల ఆర్థిక బిడ్‌లను మే 2న తెరవనుంది.

తక్కువ ధర(ఎల్%-%1)కు కోట్ చేసిన సంస్థకు గేట్ల మార్పిడి పనులు అప్పగించనుంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర డ్యాం నిర్వహణకు కేంద్రం తుంగభద్ర బోర్డును ఏర్పాటు చేస్తూ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం డ్యాం, ఎగువ, దిగువ ప్రధాన కాలువల మరమ్మతులు, లైనింగ్ తదితర పనులకు తొలుత ఏపీ ప్రభుత్వం నిధులు ఖర్చు చేయాలి. ఆ తర్వాత కర్ణాటక వాటా నిధులను ఏపీకి కేంద్రం సర్దుబాటు చేస్తుంది. ఈ నిబంధన ప్రకారం తొలుత ఏపీ ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సి ఉన్నా రూ.10వేలు మాత్రమే కేటాయించింది.

## క్రికెట్ ఆడుతుండగా పిడుగు



### ఇద్దరి మృతి

**ప్రకాశం జిల్లా:** బేస్తవారిపేట మండలం పెద్ద ఓబినేనిపల్లెలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా పిడుగుపడి గోషిపోతల ఆకాష్ (17), పులిగుజు తన్ని (18) అనే ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కంభంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**సీలేరు నదిలో పడి..**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం కల్లేరులో విషాదం జరిగింది. సీలేరు నదిలో పడి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. నదిలో కొట్టుకుపోయిన చింతూరుకు చెందిన శ్రీను, దిలీప్ అనే ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. ఒకరిని రక్షించే క్రమంలో మరో యువకుడు కూడా ప్రవాహంలో కొట్టుకుపోయాడు.

## పదేళ్లుగా ఈ బెట్టింగ్

**వైసీపీ నేతల క్రికెట్ బెట్టింగ్ గుట్టురట్టు**

**ఇద్దరు అన్నదమ్ముల కోసం రెండు ప్రత్యేక పోలీసు బృందాలు**

**పాలకొల్లు, (నినాదం):** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో ఆన్‌లైన్ బెట్టింగ్ గుట్టు రట్టయింది. హైదరాబాద్, విశాఖ కేంద్రాలుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, బెట్టింగ్ నిర్వాహకులైన వైసీపీ నాయకులు యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు పరారీలో ఉన్నట్టు నరసాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద తెలిపారు. వీరు పదేళ్లుగా ఈ బెట్టింగ్ నడుపుతున్నట్టు పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ ఇద్దరు అన్నదమ్ముల కోసం రెండు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్టు తెలిపారు. ఆదివారం పట్టణంలోని బ్రాడీపేట బైపాస్ రోడ్డు వద్ద గురుకుల పాఠశాల సమీపంలో టీ-జంక్షన్ వద్ద ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎన్. వెంకట్రావు, వై.వెంకట మురళీ కృష్ణను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెట్టింగ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన సాయి, కోటి, సఖినేటిపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం, రాజోలుకు చెందిన హనుమ, మలికిపురానికి చెందిన శ్రీనుతోపాటు ఇంకా పలువురు ఉన్నట్టు సమాచారం ఉందని వారిని త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు.నిందితుల నుంచి 2 ల్యాప్‌టాపులు, 10 మొబైల్ ఫోన్లు, రూ.33 వేల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కాగా వైసీపీ నాయకుడు యడ్ల తాతాజీ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ రాకెట్టు సూత్రధారిగా వెల్లడి కావడం పట్టణంలో సంచలనమైంది. తాతాజీ పది రోజులుగా పరారీలోనే ఉండగా, ఆయన ఫోన్లు సైతం స్విచ్ ఆఫ్‌లో ఉన్నాయి.

## రాజకీయాలు మానేస్తా..

**ఏపీ బీజేపీ ఎమ్మెల్యే సంచలన నిర్ణయం**



**కడప, (నినాదం):** వైఎస్సార్ కడప జిల్లా చిలంకూరు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్యకాలపాలు నిలిచిపోయాయి. జమ్మల మడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆది నారా యణరెడ్డి అడ్డుకుంటున్నారని, సీఎం చంద్రబాబు తో చెప్పి దాడులు చేయిస్తానంటూ బెదిరిస్తున్నారిస్తున్నారని కలెక్టర్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. తమకు కాంట్రాక్టులు ఇచ్చే వరకూ ఉత్పత్తి చేయొద్దంటూ బెదిరించారని పేర్కొంది. దీంతో భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఫ్యాక్టరీలో తిరిగి ఉత్పత్తిని ప్రారంభించారు. దీంతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీరు చర్చనీయాంశంగా మారింది. ఈమేరకు సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవహారంపై ఎమ్మెల్యే ఆదినారాయణ తాజాగా స్పందించారు. వైసీపీ నాయకులతో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం కుమ్మక్కయిందన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవహారంలో తన తప్పుంటే రాజకీయాలు మానేస్తానని చెప్పారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఆదినారాయణ రెడ్డి తెలిపారు.

## డిప్యూటీ సీఎం ఇలాకలో వివక్ష..

**విచారణ చేపట్టిన ఆర్డీవో, సీఐ**



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకర్గం మల్లంలో ఓ సామా జిక వర్గం పై వివక్ష ఆరోపణలు వెల్లువెత్తాయి. కొంతమందిని ఉన్నత వర్గాలు సామాజిక బహిష్కరణ చేశా యి. దీంతో స్థానిక ఆర్డీవోకు ఫిర్యా దు చేశారు. ఈమేరకు సీఐ సమ క్షంలో ఆర్డీవో విచారణ చేపట్టారు. మల్లం గ్రామాన్ని సందర్శించారు. వివక్షకు గురైన వారిని కలిశారు. వారు చెప్పిన అంశాలను రికార్డు చేశారు. తమను ఉన్నతవర్గాలు సామాజిక బహిష్కరణ చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఫిర్యాదు చేశారు.

## బాబుకు కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమైన వారి జీవితం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు దేవుడు వారికి మరింత శక్తినివ్వాలని కేసీఆర్ కోరుకున్నారు. చంద్రబాబు నాయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌఖ్యాలతో ప్రజాసేవలో మమేకం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఆదివారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## గుంటూరులో మహిళల ధర్నా



**గుంటూరు, (నినాదం):** : నగరంలోని మణి హోటల్ సెంటర్‌లో లక్కీ వైన్స్‌ను తొలగించాలంటూ మహిళలు, స్థానికులు ఆందోళనకు దిగారు. మద్యం షాపు దగ్గరకు వచ్చిన ఎక్సైజ్ సీఐ లతను మహిళలు నిలదీశారు. వైన్ షాపు కారణంగా మద్యం తాగి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని సీఐ లత దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ధర్నా చేస్తున్న స్థానికులపై ఎక్సైజ్ సీఐ లత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ నుంచి మద్యం షాపును తొలగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రూల్స్ ప్రకారమే ఇక్కడ షాప్ కేటాయించామని సీఐ తెలిపారు. వైన్స్ దగ్గర తాగుబోతులు.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా సెక్యూరిటీ కల్పిస్తామంటూ సీఐ లత చెప్పుకొచ్చారు. దీంతో సీఐ లతపై మహిళలు ఆగ్రహించారు. దీంతో సీఐ, మహిళలకు మధ్య వాగ్వివాదం జరిగింది. ధర్నా చేస్తున్న స్థానికులతో వైన్స్ యాజమాన్యం కూడా గొడవకు దిగింది.

### ఈ-వ్యర్థాల పునర్వినియోగాన్ని

## సామాజిక బాధ్యతగా తీసుకోవాలి:

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత**



**కర్నూలు, (నినాదం):** ఈ-వ్యర్థాల పునర్వినియోగాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత అన్నారు. స్థానిక అశోక్‌నగర్‌లో ఆంధ్రప్రదేశ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ-వ్యర్థాల నిర్వహణపై వార్డు కార్యదర్శులు, శానిటరీ కార్యదర్శులు, కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత మాట్లాడుతూ చెత్తసేకరణ సమయంలోనే ఈ-వ్య ర్థాలను విభజించి సంబంధిత కార్మికులకు అందజేయాలని, దీనివల్ల వాటిని రీసైక్లింగ్ పునర్వినియోగం సులభతరమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజ నీర్ పీవీ కిషోర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, గ్రీన గ్లోబల్ రీసైక్లర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పేలుడు పదార్థాల నిల్వ కేసులో

## వైసీపీ నేత అరెస్ట్

**సమగ్ర విచారణకు మంత్రి అనిత ఆదేశం**



**బాపట్ల,(నినాదం):** బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచిన కేసులో వైసీపీ నేత దాసం హనుమంతరావుతో పాటు మరొకరిని అరెస్ట్ చేశారు. ఆదివారం బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు ఈ విషయాన్ని వెల్లడించారు. వీరితో పాటు మరో నలుగురిని నిందితులుగా చేర్చారు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా కేంద్రంగా బిల్లులు లేకుండా పేలుడు పదార్థాలు విక్రయిస్తున్న సాల్వో ఇండస్ట్రీసను ఏ6గా చేర్చారు. హనుమంతరావుకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీ, గోడౌన్‌లో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలను శనివారం పోలీసులు గుర్తించిన సంగతి తెలిసిందే. 5,000 కేజీల పేలుడు పదార్థాలు, 2,300 ఈడీలు లభ్యమయ్యాయి. దీనిపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేయాలని జిల్లా ఎస్పీని హోంమంత్రి అనిత ఆదేశించారు. గత ప్రభుత్వంలో జరిగిన పేలుళ్ల ఘటనలతో ఏళ్ల తరబడి ఇదే వ్యాపారంలో ఉన్న వైసీపీ నేత సహకారం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు చేయాలన్నారు

## బైకును ఢీ కొని ఆర్టీసీ బస్సు బోల్తా


**- నలుగురికి తీవ్ర గాయాలు 25 మందికి స్వల్ప గాయాలు**



**హుజూర్ నగర్ (చింతలపాలెం) ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** బైక్ ను ఢీ కొట్టి అదుపుతప్పి బస్సు బోల్తాపడిన ఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి నక్కగూడెం చింత్రియాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు చింతలపాలెం శివారు కట్ట మైసమ్మ గుడి మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 65 మంది ప్రయాణీకులు ఉన్నారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా 25 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలిసిన వెంటనే చింతలపాలెం స్థానికులు, యువకులు సహాయక చర్యలు చేపట్టి బాధితులను బస్సులో నుండి బయటకు తీశారు. స్థానికులు తమ సొంత వాహనాల్లో స్వల్పంగా గాయపడిన బాధితులను స్థానిక ఆస్పత్రులకు, తీవ్రంగా గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో మేళ్లచెరువు ఆసుపత్రికి అక్కడ నుండి హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే చింతలపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, వాహన లోపం వంటి కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## హరేకృష్ణ బలరామ మందిర నిర్మాణమే లక్ష్యం

**- శ్రీకారం చుట్టిన ఇస్కో ఇన్ఫ్రా డెవలపర్ కృష్ణ బలరాం**





**చెన్నూర్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** భీమారం మండల కేంద్రంలో సుమారు 5 ఎకరాలలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోతున్న నూతన శ్రీకృష్ణ బలరాం ఆలయంతో పాటు మరో నాలుగు దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఇస్కో ఇన్ఫ్రా డెవలపర్ కృష్ణ బలరాం టౌన్షిప్ నిర్వాహకులు ఇందుకు గాను ఐదు ఎకరాల భూమిని హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వాళ్లకు దానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు నూతనంగా నిర్మించతలపెట్టిన దేవాలయాలకు ఎలాంటి నిబంధనలు లేకుండా ఉచితంగానే భూమిని అందించినట్టు నిర్వాహకులు తెలిపారు ఆలాంటి భగవంతునికి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు ఎన్ని కుట్రలు చేసినా న్యాయమే గెలిచింది భీమారం మండల కేంద్రంలోని సరిగ్గా రెండు నెలల క్రితం నిర్మాణం చేపడుతున్న హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణాన్ని అడ్డుకునే లక్ష్యంగా భీమారం పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన కేసును చెన్నూరు కోర్టు విచారణ అనంతరం కొట్టివేసినట్లు సిస్కో ఇన్ఫ్రా డెవలపర్స్ %c% శ్రీ కృష్ణ బలరాం టౌన్ షిప్ నిర్వాహకులు తెలిపారు హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణమే లక్ష్యంగా చేసుకొని ఇట్టి గారి తోటలో తాము ఏర్పాటు చేయున్న 85 అన్ని అనుమతులతో డీటీసీపీ వెంచర్ల త్వరలోనే చేపడుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు వెంచర్లో 5 ఎకరాల స్థలంలో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్రంలో ఎక్కడా కానరాని విధంగా అద్భుతమైన ఆలయ నిర్మాణం చేసి తీరతామని వారు తెలిపారు.. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం కోసమే కొంతమంది తమ వెంచరు పై తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ తమ కష్టమర్లకు న్యాయమైన ప్లాట్ల అమ్మకాలు చేయాలనే మా సంకల్పమే నేడు తమను నిలబెట్టిందని వారు హర్షం వ్యక్తం చేశారు ప్రజలు ఎవరు కూడా అలాంటి అపోహలను నమ్మవద్దని ఎంతో ఆహ్లాదకరమైన చుట్టు గ్రీనరీ తో కూడిన వాతావరణం లో మంచి వెంచర్ని తీసుకొస్తున్నామని ప్రజలందరూ తమను ఆదరించాలని కోరారు గత కొంత కాలంగా తమపై అసత్య ఆరోపణలు ఎదుర్కొనప్పటికీ మా పైన మా కస్టమర్లు ఏజెంట్లు నమ్మకం కోల్పోలేదని వారి నమ్మకమే తమకు బలాన్ని ఇచ్చి నేడు మమ్మల్ని విజయం దిశగా నడిపించి ఆలయ నిర్మాణం చేపట్టడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చేశాయని వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు. కొద్ది రోజుల్లోనే ఆలయ నిర్మాణాన్ని అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో పూర్తి చేస్తామని అలాగే డి.టి.సి.పి అనుమతులతో వెంచర్ యొక్క అభివృద్ధి పనులు చేస్తామని తెలుపుతూ అంతవరకూ ఆలయ నిర్మాణంపై వస్తున్న అపోహలు వీడి హరే కృష్ణ బలరామ మందిర నిర్మాణానికి తమకు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## ఇది మాటల ప్రభుత్వమే



మామిడి పూత రాలిపోయి రైతులు కష్టాల్లో ఉంటే కనీసం సమీక్షించే తీరికలేదని అన్నారు. రైతులు ఇంత కష్టంలో ఉంటే ప్రభుత్వ నాయకులు వారిని పలకరించిన పాపాన పోలేదని అన్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన స్థితి ఎప్పుడూ లేదని పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వర్షాలపై కనీసం రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పడకేసిందని మండిపడ్డారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చెలాయించుకునే ప్రయత్నం చేయడం తప్ప ప్రజల సమస్యలు గురించి పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలో కూడా ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని.. ప్రజలు వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. రైతు భరోసా సగం మందికి రానేలేదని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేశామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నదని.. 60 శాతం మందికి రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా డబ్బులు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే భక్త రామదాసు ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించి 60 వేల ఎకరాలకు నీళ్లు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఒక కొత్త ప్రాజెక్టు చేపట్టలేదని విమర్శించారు. పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని మండిపడ్డారు. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని తేలిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను కోల్పోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తిరోగమన దిశలో పయనిస్తున్నదని వ్యాఖ్యానించారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ పెద్దలను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని సూచించారు.

# కేసీఆర్ హయంలోనే తెలంగాణ అభివృద్ధి

- **మంత్రి పదవిపైనే దృష్టి పెడుతున్న జిల్లా ఎమ్మెల్యేలు**
- **27న రజతోత్సవ సభను విజయవంతం చేయండి**




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ హయంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని భారాస జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ లోని జిల్లా భారాస కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆడబిడ్డల పెళ్లికి రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పిన వాగ్దానం ఎక్కడికి పోయిందని, 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీ ఇస్తానని చెప్పిన హామీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఫ్రీ బస్సు అంటూ బస్సులు తక్కువ నడిపిస్తున్నారని ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు పారదర్శకంగా పని చేయాలని పేర్కొన్నారు. చెన్నూరులో కేసీఆర్ పార్క్ పేరుపైన క్లాత్ వేయడం, భారాస రజతోత్సవ సభకు వాల్ రైటింట్ చేస్తే అధికారులు సిబ్బందితో చెరిపి వేయడం ఏంటని ప్రశ్నించారు. జిల్లాలో గంజాయి విలయతాండవం చేస్తుందని పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు జిల్లాలోని ఎమ్మెల్యేలు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులకు ఏడాదిన్నర తర్వాత శంకుస్థాపన చేస్తున్నారని పేర్కొన్నారు.

**-చెన్నూరుకు ఇచ్చిన హామీలు విస్మరించిన ఎమ్మెల్యే వివేక్..**
ఎన్నికల సమయంలో చెన్నూరు నియోజక వర్గానికి ఇచ్చిన హామీలు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. 40 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం, 100 పడకల ఆసుపత్రి వంటి అనేక హామీలు ఇచ్చి ఎలాంటి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. చెన్నూరులో ఇసుక దందా పెరుగుతుందని కోట్ల రూపాయలు దోచుకుంటున్నా రని ఆరోపించారు. లిరజతోత్సవ సభను విజయవంతం చేయండి. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారాస నాయకులు విజిత్ రావు, రాజా రమేష్, అక్కురీ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములపై భూమాఫియా నజర్..?

- **ధరణి పొరపాట్లను ఆసరా చేసుకుంటున్న వైనం**
- **నిబంధనలను ఉల్లంఘిస్తున్న అధికారులు**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** రైతులు సాగు చేసుకుంటున్న భూములపై భూమాఫియా కన్ను పడింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జోహార్ నగర్ గ్రామ పరిధిలోని రైతుల సాగు భూములను అప్పనంగా కొట్టేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు వెంకటాపురం మండల తహసీల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వారికి సహకారం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 332లో 32 గుంటలు, 333లో రెండెకరాల 20 గుంటలు. 356 లో రెండెకరాలు ఈ భూములను గ్రామ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా కాస్తు కబ్జా కలిగి పంటలు సాగు చేసుకుంటున్నారు. ఈ భూములను 1971 ప్రాంతంలో గ్రామ రైతులు తాటిశెట్టి కనకయ్య అనే పట్టేదారు నుండి కొనుగోలు చేశారు. ధరణిలో జరిగిన పొరపాట్ల వల్ల రైతుల పేర్లపై పట్టాలు రాకపోవడంతో దీన్ని ఆసరాగా చేసుకున్న తాడిశెట్టి కనకయ్య వారసుడు మేఘశ్యామ్ పేరుతో తిరిగి పట్టా పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు స్టేషన్ఘనపూర్ కు చెందిన ఒక రాజకీయ పార్టీకి చెందిన లీడర్ కొంతమంది మాఫియా వాళ్లతో కలిసి ఇప్పటికే వృద్ధుడైన తాడిశెట్టి మేఘశ్యామ్ పేరున పట్టా చేయించుకునేందుకు గత ధరణి పోర్టల్ లో రెండుసార్లు దరఖాస్తు చేశారు. వెంకటాపురం తహశీల్దారుగా పనిచేసే రిటైర్డ్ అయిన అధికారి గతంలోనే వారి దరఖాస్తును తిరస్కరించారు. ఈ విషయాన్ని అటు మేఘశ్యాంతోపాటు ఇటు మోకాపై ఉన్న రైతులకు కూడా సమాచారం ఇచ్చారు. అయినా ఆశ చావని మేఘశ్యామ్ తరఫున లీడర్ తిరిగి ఇటీవల మళ్ళీ దరఖాస్తు చేశారు. అయితే ప్రస్తుతం విధులలో ఉన్న ఇద్దరు అధికారులు వారికి సహకరించి ప్రతిఫలం పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే తాడిశెట్టి కనకయ్య పేరుమీద ధరణిలో కొనసాగుతున్నాఆ భూములను వారు అమ్ముకొని వెళ్లినట్లు ధరణి రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. ధరణిలో సోల్డ్ అవుట్ అని చూపిస్తుంది. ఈ విషయాన్ని రైతులు ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్లులో ఫిర్యాదు చేశారు. అయినా ప్రతిఫలం కోసం ఇద్దరు అధికారుల చుట్టూ కథను నడిపిస్తున్నట్లు సమాచారం. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టంలో వారసత్వ భూములకు రికార్డ్ చేయడానికి అనేక నిబంధనలను విధించినా వాటిని తుంగలో తొక్కి కొత్తగా ఇద్దరు అధికారులు సహకారంతో భూములను కాజేయాలని సదర్ లీడర్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. కాగా ఈనెల 15 న సదరు రైతులు మళ్లీ తహశీల్దార్ కు ఫిర్యాదు చేసిన రైతులను మభ్యపెట్టి ఈ భూములను వారికి కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. గ్రామ రైతులు ఈ విషయంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి కూడా తీసుకువెళ్లారు. రైతుల భూములను పాత పట్టేదారుల వారసులకు పట్టాలు చేయవద్దని అధికారులకు మంత్రి సూచించినట్లు తెలిసింది. కాగా ధరణికి భూభారతికి మధ్య ఉన్న ఈ సంది సమయాన్ని ఆసరగా చేసుకొని సదరు అధికారులు వారికి వారసత్వ పట్టాలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇది జరిగితే మోకాపై ఉన్న రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు మార్చడంలో కంపెనీ సెక్రటరీల కీలక పాత్ర

అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. . ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా నూతన భవన నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఖైరతాబాద్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ బిల్డింగ్‌కు నిర్మాణానికి భూమిపూజ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకు రావడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కార్పొరేట్ గవర్నెన్స్‌కు ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ కీలక ఘట్టమని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ కూడా ఒకటి కావడం సంతోషకరమని చెప్పారు. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు విలువలను పాటిస్తూ పారదర్శకంగా చట్టాలను అనుసరించేలా చేస్తూ దేశ కార్పొరేట్ గవర్నెన్స్‌కు కంపెనీ సెక్రటరీలు వెన్నెముకలా నిలిచారన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్కృతిని పెంపొందించడంతోపాటు దేశీయ వ్యాపారంపై నమ్మకం కలిగేలా చేశారని ప్రశంసించారు. ఈ నమ్మకంతోనే దేశవిదేశాల పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే.. 2047 నాటికి భారత్.. వికసిత భారత్‌గా ఎదిగేందుకు.. ప్రపంచ దేశాల్లో వ్యాపార రంగం అభివృద్ధి చెందేందుకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు కిషన్‌రెడ్డి. ఇక.. ఇప్పటికే భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుందని, కంపెనీ సెక్రటరీల ప్రొఫెషనల్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే ఇది సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

## జపాన్‌లో తెలంగాణ రైజింగ్ బృందం బిజీబిజీ

పర్యటిస్తోంది. నాలుగు రోజులుగా జపాన్‌లోనే ఉంది తెలంగాణ రైజింగ్ బృందం. ఇంతకీ ఈ టీమ్ నాలుగో రోజు ఎక్కడెక్కడ పర్యటించింది. ఏమేం ఒప్పందాలు జరిగాయి? తెలుసుకుందాం. జపాన్?లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం.. కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. నగర మేయర్ కజుహిసా టకేచీని తెలంగాణ బృందం కలిసింది. ఈ సందర్భంగా అక్కడి సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న నగరమే ఈ కితాక్యూషూ. అక్కడి గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. కానీ ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. ఆ నగరం అంతగా ఎలా అభివృద్ధి చెందింది. ఎలాంటి ప్రణాళికలు అమలుచేశారనే వివరాలను తెలంగాణ బృందం తెలుకుంది. మురసాకి రివర్ మ్యూజియంతోపాటు ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌నూ సందర్శించింది రేవంత్ టీమ్. తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగేసింది. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తోపాటు పలు రంగాల్లో జపాన్ సహకారం విస్తరించనుంది. ఈ ఒప్పందాలతో ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, టూరిజంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. టోక్యో చేరిన తొలి రోజే జపాన్ పారిశ్రామిక దిగ్గజం మారుబెనీ కార్పొరేషన్‌తో భారీ ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్ సిటీలోని 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఈ సంస్థ అభివృద్ధి చేయనుంది. ప్రారంభ దశలోనే వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ పార్క్ ద్వారా మరిన్ని జపాన్, మల్టీనేషనల్ కంపెనీలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా 5 వేల కోట్లకుపైగా పెట్టుబడులు.. 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించబడే అవకాశం ఉందని ప్రభుత్వం చెప్తోంది. టోక్యోలోని సోనీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. అనుబంధ సంస్థ అయిన క్రంచిరోల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాల్లో హైదరాబాద్‌ను హబ్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ప్రతిపాదించారు. అలాగే, టోక్యోలోని జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మెట్రో ఫేజ్-2, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, రీజనల్ రింగ్ రోడ్డు లాంటి మెగా ప్రాజెక్టులకు రూ.11వేల 693 కోట్ల విదేశీ రుణం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని టోక్యో తరహాలో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులు జపాన్‌లో పర్యటించనుంది తెలంగాణ బృందం. రూ. 50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా జపాన్‌లో పర్యటిస్తున్న రేవంత్ టీమ్.. లక్ష్యాన్ని సాధిస్తుందా..

# అవయవదానంతో సరికొత్త జీవితం

- **యశోద హాస్పిటల్స్‌లో విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసుకుని పునర్జన్మ పొందిన పేషెంట్ల ఆత్మీయసమ్మేళనం**





**హైదరాబాద్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** అవయవ మార్పిడి చేసుకున్న వారి జీవనశైలి, ముఖ్యంగా కిడ్నీ మార్పిడి చేసుకున్న తరువాత వారి జీవనశైలి ఎలా ఉంటుంది, ట్రాన్స్ ప్లాంట్ కు ముందు వారు అనుభవించిన అనారోగ్య సమస్యలు.. అవయవ మార్పిడి తరువాత వారు అనుభవిస్తున్న (క్వాలిటీ లైఫ్) మెరుగైన జీవన విదానం ఎలా ఉంటుదనేదానిపై ఇప్పుడు ట్రాన్స్ ప్లాంట్ చేయించుకునేందుకు సిద్దంగా ఉన్నవారు పడే ఆందోళన, అపోహలను తొలగించి "అవయవ మార్పిడి" జీవితాలను ఎలా కాపాడుతుందో చూపించే అవగాహనా కార్యక్రమాన్ని ఈ రోజు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్స్, కేర్ ఫర్ యువర్ కిడ్నీ ఫౌండేషన్ మరియు కిడ్నీ వారియర్స్ ఫౌండేషన్ సహకారంతో "సెలబ్రేటింగ్ సెకండ్ ఛాన్సెస్ లైఫ్ విత్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ పేషెంట్స్" పేరిట ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, మాట్లాడుతూ.. భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల భారం పెరుగుతోంది, భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది కొత్త కిడ్నీ రోగులు డయాలసిస్ దశకు చేరుకుంటున్నారు, వీరిలో కేవలం ఇరవై వేల మంది రోగులకు మాత్రమే కిడ్నీ మార్పిడి అందించబడుతుంది. మిగిలిన వారు డయాలసిస్ లో ఉండి, మార్పిడి కోసం వేచి ఉన్నారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ -ఆంధ్రప్రదేశ్) జనాభాలో 20 కంటే ఎక్కువ మందిలో "క్రానిక్ కిడ్నీ డిసీజ్" ప్రాబల్యం పెరుగుతున్నట్లు నివేదికలు చెప్తున్నయన్నారు. తీవ్రమైన కిడ్నీ గాయం నుండి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధికి పురోగతిని నివారించడానికి ముందస్తుగా గుర్తించడం, నివారణ వ్యూహాలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, నొక్కి చెప్పారు. యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి.యస్. రావు మాట్లాడుతూ... యశోద హాస్పిటల్స్ లో అధునాతన సాంకేతికత మరియు నిపుణులైన బహుళ వైద్య విభాగల ద్వారా ప్రపంచ స్థాయి మూత్రపిండాల సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. విజయవంతమైన మూత్రపిండాల మార్పిడి, రోగ నిర్ధారణ నుండి పునరావాసం వరకు మా సమగ్ర సంరక్షణ రోగి సాధికారత మరియు సమాజ అవగాహన పట్ల మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. మూత్రపిండాల సంరక్షణ ఫలితాలను మరియు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి రోగులు మరియు డయాలసిస్ సాంకేతిక నిపుణులకు నిరంతర నైపుణ్య మెరుగుదల విద్యకు ఆసుపత్రి నిబద్ధతను డాక్టర్. జి.యస్. రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి 280 మంది కిడ్నీ మార్పిడి గ్రహీతలు, డయాలసిస్ రోగులు, కిడ్నీ దాతలు మరియు డయాలసిస్ టెక్నీషియన్లు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.

## భూ భారతి చట్టం చారిత్రాత్మకం

- **17 నుండి 30 వరకు అవగాహన సదస్సులు**
- **కొత్త చట్టం గురించి ప్రజల్లోకి విస్తృత చర్చ**
- **ధరణి లోపాలు.. భూ భారతిలో చేర్చిన సానుకూలతలు**




**కోదాడ (నినాదం):** భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు పేరిట రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి-కొత్త ఆర్.ఆర్ చట్టం అమలు చేయనుంది. చట్టం గురించి ప్రజల్లో విస్తృత చర్చ జరపడంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. మండలాల వారిగా నిర్వహించే సదస్సుల్లో అధికారులు పాల్గొని ధరణి లోపాలు, భూ భారతిలో పొందుపర్చిన సానుకూలతలు, ఆర్ ఓఆర్ తప్పిదాల సరవణకు కల్పించిన అప్పీల్ అవకాశాల వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ధరణి వల్ల అనేక సమస్యలు తలెత్తిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి కొత్త చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఏ మేరకు చూపుతోందో చూడాలి.

**ఆర్ ఓ ఆర్ భూమి హక్కుల రికార్డు..** భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డుల ద్వారా గ్రామాల వారిగా భూమి యజమానులు తాము కల్గి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు కావడంతో భూ యజమానుల రికార్డు అని పేర్కొన్నారు. ఆ రికార్డుల్లో పేరున్న వారికే భూయాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారు. ఆర్ఆర్లో ఎవరి పేరు ఉంటే వారే భూమి యజమానిగా పరిగణించబడతారు. రాష్ట్రంలో హక్కుల రికార్డులు ఖాస్రా పహాణీ, 1బీ రిజిస్టర్, ఆర్ఓఆర్1బీ, ధరణి ఇప్పుడు అమల్లోకి రానున్న భూ భారతి అమల్లో ఉన్నాయి. 1బీ రిజిస్టర్నే 2017లో నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన (ఎస్ఆర్ యూపీ) కార్యక్రమం ద్వారా సవరించి ధరణీలో పొందుపరిచారు. 2020లో చేసిన ఆర్ఆర్ చట్టం కింద ధరణీనే హక్కుల రికార్డుగా అమలు చేశారు. భూ భారతి 2025 చట్టం కింద హక్కుల రికార్డులు కొనసాగుతాయి.

**ధరణి చట్టంలోని లోపాలు..** ధరణిలో దొర్లిన తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాల్లేవు. ధరణి సమస్యల పరిష్కారం కోసం అప్పటి ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్కు ఎలాంటి చట్టబద్ధతలేదని ప్రస్తుత చట్టంలో పేర్కొన్నారు. ధరణీ సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేది. పాత ఆర్ఆర్ చట్టంలో ఉన్న అప్పీల్ వ్యవస్థను రద్దు చేశారు. సాధా బైనామాల క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు వీలుండేది కాదు. పార్టెలో చేర్చిన భూముల్ని ధరణిలో ఎక్కించడానికి వీల్లేకుండే, అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ, ఇనాం భూములకు ఆర్ఆర్ 38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించినప్పుడు ధరణిలో నమోదు చేయబడలేదు.


**భూ భారతిలో కీలకాంశాలు..** ధరణీ స్థానంలో భూ భారతి పేరిట కొత్త భూమి హక్కుల రికార్డును అమల్లోకి తెచ్చారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ చేస్తారు. పెండింగ్ సాదా బైనామాల దరఖాస్తుల్ని పరిష్కరిస్తారు. వారసత్వంగావచ్చిన భూములకు మ్యూటే షన్ చేసి నిర్ణీత కాలంలో విచారణ చేపడతారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేసి పాసుపుస్తకాలలో భూమి పటం, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థలుంటాయి. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ద్వారా రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారు.

**మరో 10 రోజులు..** జిల్లాలో భూభారతి చట్టం ప్రయోజనాలపై గురు వారం నుంచి అవగాహన సమావేశాలు ప్రారంభమయ్యాయి. గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో జరిగిన సమావేశాలకు కలెక్టర్ తేజస్ సంద్రాల్ పవార్ హాజరై ఈ చట్టంపై రైతుల్లో ఉన్న సందే హాలను నివృత్తి చేస్తూ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఇలా రోజుకు రెండుచోట్ల మండల కేం ద్రంలోని గ్రామపంచాయతీలతో పాటు రైతు వేదిక ల్లో ఈ సదస్సులను ఏర్పాటు చేశారు. ఈనెల 19న తిరుమలగిరి, నాగారం, 21న కోదాడ, అనంతగిరి, 22న సూర్యాపేట, పెన్పడ్, 23న మఠంపల్లి, పాలకవీడు, 24న తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, 25న మునగాల, నడిగూడెం, 26న ఆత్మకూర్ (ఎస్), నూతనకల్, మద్దిరాల, 28న హుజూర్నగర్, చిలుకూరు, 29న చివ్వెంల, మోతె, 30న మేళ్లచెర్వు,చింతలపాలెం మండలాల్లో ఉండనున్నాయి.

**వేగంగా పరిష్కారానికి అవకాశం..** గతంలో భూసమస్యల పరిష్కారానికి తహసిల్దారులు,ఆర్డీఓలకు ఉన్న అధికారాలను ధరణి పోర్టల్ ద్వారా కలెక్టర్లకు మాత్రమే అప్పగించడంతో భూ సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈ ధరణి అమలులోకి వచ్చిన ఆరేళ్ల కాలంలో సూర్యాపేట జిల్లావ్యాప్తంగా దాదాపు 61,021 దరఖాస్తులు రాగా.. కేవలం 35,042 దరఖాస్తులకు మాత్రమే మోక్షం లభించింది. 21,423 దరఖాస్తులను తిరస్కరించ గా ఇంకా 1,035 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఈ దరఖాస్తులన్నీ ఏళ్లుగా పెండింగ్లో ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అయితే కొత్తచట్టం ప్రకారం నిషేధిత జాబితా, పార్ట్- బీ, మిస్సింగ్ సర్వే నంబర్లు, పేర్ల మార్పు తదితర అంశాల్లో తహసీల్దార్లు, ఆర్డీఓలు అక్కడ పరిష్కారం కాకపోతే కలెక్టర్ వరకు అధికారాలను ఇవ్వడంతో సమస్యలు త్వరితగతిన పరిష్కారమై భూ హక్కులు లభించనున్నాయి.

### పరిష్కారం ఇక సులువు... 21న అవగాహన సదస్సు..

**- హిమబిందు అనంతగిరి మండలం తహసిల్దార్**



భూభారతి చట్టంతో రైతులకు సంబంధించి భూ అపరిష్కృతంగా ఉన్నసమస్యల పరిష్కా రం సులువవుతుంది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతు న్న చట్టాలను అధ్యయనం చేసి, అందులోని అవసరమైన వాటిని నూతన చట్టంలో చేర్చారు. రేపు 21 తారీఖు న ఉదయం 10గ లకు అనంతగిరి మండల పరిధిలోని శాంతి నగర్ సమీపంలో గల గోదాం లో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. రైతులు తప్పక హాజరు కాగలరు.

# నటనకు జీవితాన్ని అంకితం చేసిన భాను ప్రకాష్

బాల్యం నుండే నటనపై ఆసక్తి కలిగి, చివరి శ్వాస వరకు నాటకం కోసమే జీవించిన కృషీవలుడు భానుప్రకాష్. నటనలో, దర్శకత్వం వహించడంలో, నటులను తీర్చి దిద్దడంలో భాను ప్రకాశ్ అందె వేసిన చేయిగా పేరొందాడు. భాను ప్రకాష్ (బొల్లంపల్లి భాను ప్రకాష్ రావు) (ఏప్రిల్ 21, 1939 – జూన్ 7, 2009) తెలంగాణ రాష్ట్ర ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు. భాను ప్రకాష్ 1939, ఏప్రిల్ 21న వెంకటహరి, అండాలమ్మ దంపతులకు నల్లగొండలో జన్మించాడు. హెచ్.ఎ.ఎల్.లో ఉద్యోగం చేసేవాడు. ఆయన మేనమామ ధరణి శ్రీనివాసరావు నాటక రచయిత అవ్వడంవల్ల భాను ప్రకాష్ కేశవ్ మెమోరియల్ స్కూల్లో చదువుతున్న సమయంలో 11 ఏళ్ల వయస్సులోనే తొలిసారిగా వార్షికోత్సవాల సందర్భంగా స్టేజీపై తార్‌మార్ నాటకంలో నటించాడు. ప్రిన్సిపాల్ మొమెంటోతో ప్రశంసించడంతో నటనపట్ల తనలోని ఆసక్తిని పెంచుకున్న భాను ప్రకాష్ తమ కాలనీలోని మిత్రులతో కలిసి నాటకాలు రూపొందించి వినాయకచవితి మండపాల్లో ప్రదర్శించేవాడు. హైదరాబాదులో ఎస్.కె. ఆంజనేయులుకు చెందిన నాటక సంస్థ నిర్వహించే 'విస్మృతి' నాట్యమండలి నాటకాలు, రిహార్సల్స్‌ని చూసి తాను కూడా నాటక దర్శకత్వం చేయాలను కున్నాడు. ఇంటర్ కాలేజీస్థాయి నాటక పోటీల్లో సైఫాబాద్ సైన్స్ కళాశాల నుండి స్వీయ దర్శకత్వంలో 'డాక్టర్ యజ్ఞం' నాటికలో డా. యజ్ఞం పాత్రలో నటించాడు. ఆ పోటీలో బహుమతులు రావడంతో దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాడు. ఆ తరువాత 'గాలివాన', 'గుడిగంటలు', 'గాలిపటం', 'శ్రీమాన్ శ్రీమతి' వంటి నాటకాలలో నటిస్తూ, దర్శకత్వం వహించాడు. 1964లో 'యాచకులు'లో భాను ప్రకాష్ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. 'కళారాధన' సంస్థను స్థాపించి 'వలయం', ' గాలివాన', ' కెరటాలు' వంటి నాటకాలు ప్రదర్శించాడు. ఈ సంస్థను 'గ్రేట్ ఈస్టర్న్ సర్కస్8 కంపెని' అని పిలిచేవారు. ఈ సంస్థ ద్వారా నటుడు నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయ మయ్యాడు. 'చీకటి కోణాలు' నాటకంలో భాను ప్రకాష్ నటనను స్థానం నరసింహారావు అభినందించాడు. 'ఆకాశవాణి'లో కూడా ఆయన 'ఏ గ్రేడ్' ఆర్టిస్టుగా చాలా నాటకాల్లో పాల్గొన్నాడు. ఢిల్లీ, మద్రాస్, కలకత్తా, కాన్పూర్‌లలో నాటకాలను ప్రదర్శించాడు. 'చంద్రగుప్త', 'కన్యాశుల్కం', 'విశ్వ శాంతి', 'సుడిగాలి', 'ఆపద్బాంధవులు', 'న్యాయం', 'పత్తర్ కె ఆంసూ', 'తాజ్ కీ ఛాయామే', 'గాలి వాన ', 'జీవన్నాటకం', 'ఒంటి కాలి పురుగు', 'గాలి గోపురం', 'బాపూ బాటలో' వంటి నాటకాలు మంచి పేరు తెచ్చాయి. 'ప్రతిధ్వనులు', 'ప్రతిబింబాలు', 'వాన వెలిసింది', 'గాలిపటం', 'కాలం వెనక్కు వెళ్లింది' వంటి నాటికల్లో తన నటన ద్వారాను మంచిపేరు పొందాడు. ప్రధానంగా హైదరాబాదు రాష్ట్రంలో సాంఘిక నాటకానికి నాంది పలికాడు. భాను ప్రకాష్ నాటకాన్ని చూసిన నిర్మాత దుక్కిపాటి మధు సూదనరావు 1964లో డాక్టర్ చక్రవర్తి సినిమాలో చిన్న పాత్రను ఇచ్చాడు. ఆ తర్వాత పూలరంగడులో ఎలాంటి టెస్టు లేకుండానే పూర్తి నిడివిగల విలనీ పాత్రను ఇచ్చాడు. డాక్టర్ చక్రవర్తి (1964), పూల రంగడు (1967), చదువుకున్న అమ్మాయిలు (1963), బుద్ధిమంతుడు, ఆత్మీయులు (1969), అమాయకురాలు (1971), విచిత్ర బంధం (1972), భక్త తుకారాం (1973), అన్నదమ్ముల అనుబంధం (1975), కల్పన (1977), అన్నదమ్ముల సవాల్ (1978), ముద్దుల కొడుకు, సీతే రాముడైతే (1979), పారిజాతం, శుభోదయం, <అగ్ని సంస్కారం (1980), నా గురుశిష్యులు (1981), పెళ్లీడు పిల్లలు (1982), యుగ కర్తలు(1987), పల్లె పిలిచింది, రాధాకృష్ణ, చిల్లర దేవుళ్లు, దయామయుడు, శంకర్‌దాదా జిందాబాద్ (చివరి సినిమా) తదితర చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించాడు. 50 ఏళ్లకు పైగా రంగస్థల, సినీ రంగాలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులు, పురస్కారాలు లభించాయి. 'సుడిగాలి', 'గాలివాన', 'కెరటాలు' నాటకాలకు ఉత్తమ దర్శకుడిగా వరుసగా మూడుసార్లు ఎంపికై 'రోలింగ్ షీల్డ్' అందుకున్నాడు. 1972లో మరో రెండు బంగారు పతకాలను, 1974లో 'బళ్లారి రాఘవ' అవార్డుతో వెండి కిరీటం పొందాడు.'యువ కళావాహిని' సంస్థ కె. వెంకటేశ్వరరావు అవార్డు, అవార్డు, తెలుగు విశ్వ విద్యాలయం ఉత్తమ నటుడి అవార్డు, 1992లో ఎ.ఆర్.కృష్ణ స్మారక పురస్కారం, 1998లో ఉగాది పురస్కారం, జూలూరు వీరేశలింగం అవార్డు, కిన్నెర ఉగాది పురస్కారం, నాటక కృషీవలుడు పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక నందమూరి తారక రామారావు రంగస్థల పురస్కారం (2017) ఆయనకు లభించాయి. చివరి శ్వాస వరకు నాటకం కోసమే జీవించిన భాను ప్రకాష్ 2009, జూన్ 7 న తన 70వ యేట తనువు చాలించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# అసమాన మేధావి.... శకుంతలా దేవి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి. శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 –ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు. బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించబడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్యలను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు. శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వరలోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది.1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వేషించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సముచితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు.

ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు.1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు. 1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు. 76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించింది. దానికిఅయితే ఆమె కేవలం 28 సెకన్లలో... 18,947,668,177, 995,426, 462,773, 730...సమాధానం ఇచ్చారు. ఆలా గిన్నీస్ బుక్ రికార్డ్ ఆమె సొంతం అయింది. ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు.

] దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వవిద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరించింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు. గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజగణితం వంటివాటిని చెబుతారు. ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారతదేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవుతున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవిశ్రాంతంగా కృషి గణిత శాస్త్రంలో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.

# పాలనా యంత్రాంగానికి వెన్నెముకలు పౌర సేవలు

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికా రులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థ లో ఈ "భారత పౌర సేవలు" అతిముఖ్య రంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్ది మంది ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌర సేవల అధికారు లు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసన కర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలు పరుస్తుంది. పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ. ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్ర స్థాయిలో విజయ వంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింప బడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఫ్ఎస్) లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్ బీ తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో వున్న భారత పౌరసేవా రంగం (ఇండియన్ సివిల్ సర్వీసెస్) పూర్వ బ్రిటీషు ఇండియా భారత ప్రజా సేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారివారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పౌర సేవల సంస్థ 2016, ఏప్రిల్ 21 ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహిం చేందుకు, ప్రశంసిం చేందుకు పౌర సేవలం దినోత్సవాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులైన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసు కునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వ్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభిం చారు.1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకా ర్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్రం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందిం చిన వ్యక్తులకు బృందాలను పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా నుంది. అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధాన మంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి "ప్రధాన మంత్రి "అవార్డును ఇస్తారు. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌర సేవల ఉద్యోగులకు శిక్షణా కార్యాక్రమాలు నిర్వహించ బడుతాయి. పౌర సేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు, పైబడి విద్యగల



వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు.పి.ఎస్.సి) ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరీలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామి గంగే యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతి పదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# హనుమాన్ దీక్ష.. ఆరోగ్య రక్ష

## యువత చూపు ఆధ్యాత్మికత వైపు - మాల ధారణలో వేలాది మంది యువత - మేలు చేకూర్చే నియమాల కోసం - ధ్యానంతో మనసు ప్రశాంతత

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):



నేటి కంప్యూటర్ యుగంలో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న యువత హనుమాన్ మాలలు ధరించి ప్రశాంతత పొందుతున్నారు. మాలాధారణ నియమాలను పాటిస్తే ఆరోగ్య కరంగా ఉంటుందని దీక్షను ఎంచుకుంటున్నారు. ఇంతే కాకుండా కులమత బేధాలు లేకుండా అందరూ హనుమాన్ దీక్షాపరులు అందరూ ఒకే వద్ద ఉండటంతో పాటు క్రమశిక్షణ ఐకమత్యం ఏర్పడుతుంది. దీక్షాపరులు హనుమాన్ జయంతిని పురష్కరించుకుని గ్రామాల్లో హనుమాన్ మాలలు ధరిస్తారు. ఆలయాల్లో పూజలు ప్రముఖ క్షేత్రాల్లో ఉత్సవాలతో ఎటు చూసినా ఆధ్యాత్మికత వాతావరణం కనిపిస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేలాది మంది యువకులు హనుమాన్ దీక్ష చేపడుతున్నారు. కఠిన నియమాలతో ఆచరించిన హనుమాన్ దీక్ష అధ్యాత్మికత భావాన్ని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యాన్ని సైతం పంచుతుంది. దీక్ష క్రమ పద్ధతిలో జీవనం సాగించడం నిత్యం దేవుడిని ధ్యానం చేయడం వల్ల ఎన్నో ఫలితాలుంటాయి. కఠినమైన నియమాలతో హనుమాన్ కృపతో స్వాములకు ఎన్నో ఆరోగ్య ఫలితాలు లభిస్తాయి. ఇందుకోసం అనేక మంది యువత చూపు ఆధ్యాత్మికత వైపు మళ్ళింది.

**ప్రతి ఏటా జయంతిలకు మాలాధరణ..!**

మాలాధారులు ప్రతి ఏటా హనుమాన్ చిన్న జయంతి, పెద్ద జయంతీలకు మాలలు ధరిస్తారు. భక్తులు తమ వీలును బట్టి 11, 21, 41 రోజుల పాటు మాధరించి ప్రత్యేక పూజల్లో మునుగుతారు. మాలలో ఉన్నన్నీ రోజులు ప్రత్యేక యాత్రలు తిరిగి మొక్కలు తీర్చుకుంటారు.

**చన్నీటి స్నానం..!** హనుమాన్ మాలధారులు దీక్ష కాలమంతా తెల్లవారు జామునే లేచి చల్లని నీళ్లతో స్నానం చేసి పూజకు ఉపక్రమిస్తారు. చల్లని నీటితో స్నానం చేయడం వల్ల మనసుకు హాయి కలుగుతుంది. అంతే కాకుండా ఏకాగ్రత పెరుగుతుంది. ఆలోచనలతో మెదడులో రాపిడి ఏర్పడి తల వేడెక్కుతుంది. చన్నీటి స్నానం వల్ల ఉష్ణం నుంచి తలకు మంచి ఉపశమనం లభిస్తుంది.

**మితాహారం..!** దీక్షాపరులు ప్రతిరోజు మితాహారం మాత్రమే తీసుకుంటారు. మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం తీసుకుంటారు. మితాహారం వల్ల శరీరం తేలికగా ఉంటుంది. ఆరోగ్యం బాగుండటంతో పాటు వ్యాధులు దూరం అవుతాయి. దీక్షాపరులు తీసుకునే ఆహారం పూర్తిగా సాత్వికంగా ఉంటుంది. ఈ వంటల్లో వెల్లుల్లి, ఉల్లి, మసాలా దినుసులు ఉపయోగించరు. దీంతో తిన్న ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది.

**పాదరక్షలు లేకుండా..!**

మాలధారులు దీక్షాకాలం అంతా పాదరక్షలు ధరించరు. కొండగట్టు ఇతర యాత్రలకు వెళ్ళేటప్పుడు యాత్ర అంతా పాదరక్షలు లేకుండానే నడవాల్సి వస్తుంది. భూమికి ఉష్ణోగ్రత ఆయస్కాంతతత్వం ఉంటాయి. పాదాలు నేరుగా భూమిని తాకడం వల్ల స్థితికి తగిన రీతిలో రక్త ప్రసరణ హృదయ స్పందనలు సమకూరుతాయి.

**భూతల శయనం..!**

దీక్ష చేపట్టే భక్తులు నిత్యం కఠిన నేలపై నిద్రిస్తుంటారు. భూతల శయనం సుఖాన్ని మనశ్శాంతిని ఇస్తుంది. భూమి మీద కాసేపు పడుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆరోగ్య పరంగా కూడా మేలు చేస్తుంది.

**చల్లని చందనం..!** రెండు కనుబొమ్మల మధ్య మొదటి భాగం యోగ రిత్యా విశిష్టమైనది. పాల భాగంగా పిలిచే ఈ ప్రాంతంలో ఇతరుల దృష్టి కేంద్రీకృతమవుతుంది. కుంకుమ, విబూది, గంధం, చందనంలో ఏదో ఒకటి పెట్టుకోవడం వల్ల ఇతరుల దృష్టి కేంద్రీకృతం కాదు. నాడీ మండలానికి కేంద్రమైన నుదుటి బొట్టు సున్నితమైంది. ఆరోగ్యదాయకమైంది.

**కాషాయ దుస్తులు..!** మాలధారులు కాషాయ దుస్తులు ధరించాలని నియమం ఉంది. భక్తులు దీక్షను ఎండాకాలంలో వేయాల్సి ఉంటుంది. ఈ దీక్షా కాలంలో ఎండ వేడిమిని వెంటనే గ్రహించి రక్షణ కల్పించడంలో కాషాయపు రంగు ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆరోగ్యానికి రక్ష: - జంగపల్లి తిరుపతి హనుమాన్ భక్తుడు



హనుమాన్ మాల ధరించడం వల్ల మంచి ఆహారం అలవరచు కుంటారు. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆహారంతో పాటు నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటాం. దీంతో మాల ఆరోగ్య రక్షణ ఉంటుంది.. అందరూ ఒకే వద్ద 41 రోజుల పాటు ఐకమత్యంగా ఉండడం అన్ని పనులు చేసుకోవడం అలవడుతుంది. కోరుకున్న పనులు జరుగుతాయని నమ్మకం. ఒత్తిడిని దూరం చేయవచ్చు. మనశ్శాంతిగా ఉండవచ్చు. మాలధరణ చాలా ఉపయోగపడుతుంది.

### మనసు ప్రశాంతత కోసం: - ఠాకూర్ లక్ష్మణ్ గురుస్వామి



హనుమాన్ దీక్ష మాల ధరించడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. నియమాలు పాటించడంతో పాటు మంచి అలవాట్లు అలవరచుకోవాలి. భక్తి భావాలు పెరుగుతాయి. ప్రతియేటా మాల ధరిస్తే చాలా మంచిది. ఏకాగ్రత పెరుగుతుంది. కఠిన నియమాలతో మంచి అలవాట్ల వైపు వెళ్లిపోతాం. క్రమశిక్షణ అలవాటవుతుంది. మంచి పనులు కూడా జరుగుతున్నాయి.

# మోదీ పాలనలో దేశం తిరోగమనం

పదేండ్ల మోదీ పాలనలో దేశం 30 ఏండ్లు వెనక్కి వెళ్లింది. దేశంలో నిరుద్యోగ రేటు 45 ఏండ్ల గరిష్ఠ స్థాయికి చేరింది. జీడీపీ 8 శాతానికి పెరిగిందని గొప్పలు చెప్పుకొంటున్న మోదీ అందుకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు ఎందుకు పెరగడం లేదో సమాధానం చెప్పాలి. దేశ జనాభాలో యువత 83 శాతం ఉన్నారు. అధికారంలోకి రాకముందు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోదీ కనీసం కేంద్రప్రభుత్వంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 10 లక్షల పోస్టుల్ని అయినా భర్తీ చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారు. మరోవైపు రిజర్వేషన్లు అమలు చేయకుండా ఉండటానికి ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రైవేట్‌పరం చేస్తున్నారు. గత పదేండ్లలో మూడున్నర లక్షల ఉద్యోగాల్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో రద్దు చేశారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థల్లో కాంట్రాక్టు ఉద్యోగుల శాతం 88కి పెరిగింది. మరోవైపు సామాన్యులు పొదుపు చేయలేనంతగా ద్రవ్యోల్బణం పెరిగింది. 40 శాతం సంపద దేశంలోని ఒక శాతం జనాభా దగ్గరే కేంద్రీకృతమైంది. ప్రజాస్వామ్య దేశంలో ఇలా సంపద ఒక దగ్గర పోగుపడటం ఏ మాత్రం మంచిది కాదు. భారత్‌ను ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి సాధిస్తున్న దేశంగా బీజేపీ నేతలు అభివర్ణిస్తారు. కానీ, గత పదేండ్లుగా దేశంలో పేదరికం తాండవిస్తున్నది. దేశంలోని అత్యంత ధనవంతులైన 0.4 మందిపై సంపద పన్ను వేస్తే.. సుమారు రూ.8 లక్షల కోట్లు సమకూరుతాయి. కానీ, ఆ పని చేయకుండా అదానీ లాంటి వారికి లబ్ధి చేకూర్చేలా ప్రధాని వ్యవహరిస్తున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలపై కేంద్రప్రభుత్వం అత్యధికంగా పన్నుల భారం వేస్తున్నది. సంపన్నులు, కార్పొరేట్ కంపెనీలకు టాక్స్ రిబేట్లు ఇస్తూ సామాన్యులపై మాత్రం పరోక్షంగా పన్నులు బాదుతున్నారు. 2014లో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.410 ఉండగా.. 2024 నాటికి అది 120 శాతం పెరిగి సుమారు రూ.900కు చేరింది. అలాగే పెట్రోల్ 37 శాతం, డీజిల్ 64 శాతం, వంటనూనె 60 శాతం, పాల ధరలు 71 శాతం పెరిగాయి. ఇలా పదేండ్లలో అన్ని ధరలు 50 శాతం కంటే ఎక్కువగానే పెరిగాయి. ఈ ధరల్ని భరించలేని పేద కుటుంబాలకు చెందిన పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. ఎన్డీయే పాలనలో సుమారు ఏడు కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువకు చేరుకున్నారు. మరోవైపు ఈ ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాదులు 48 శాతం పెరిగాయి. 2011లో చేయాల్సిన జనగణన పూర్తి చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలు, పేదలకు దక్కాల్సిన ప్రయోజనాల్ని తొక్కిపెడుతున్నారు. ఈ దశాబ్ద కాలంలో ప్రజాస్వామ్యాన్ని అంగట్లో సరుకుగా మార్చారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్‌లో ఎమ్మెల్యేల్ని కొనుగోలు చేసి, అక్రమ మార్గంలో అధికారాన్ని చేజిక్కించుకున్నారు. తమకు మద్దతివ్వని, తమ పార్టీలో చేరని ఎమ్మెల్యేలు, ఎంపీలపై సీబీఐ, ఈడీ దాడులు చేయించి, బెదిరించి మరీ బీజేపీలో చేరేలా ఒత్తిడి తెస్తున్నారు. 2014 తర్వాత ప్రతిపక్ష నేతలపై ఈడీ కేసుల శాతం ఎకాఎకీన 95 శాతం పెరగటమే అందుకు నిదర్శనం. దేశంలో సమాఖ్య స్ఫూర్తిని కాలరాసేలా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రణాళిక సంఘాన్ని, జాతీయ అభివృద్ధి మండలిని రద్దు చేసింది. రాష్ట్రాలకు న్యాయంగా ఇవ్వాల్సిన వాటాను ఇవ్వకుండా, రాష్ట్రాలతో చర్చించకుండా నిధుల పంపిణీని చేపడుతున్నది. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తప్పించుకోవటానికి అడ్డదారిలో సెస్సు, సర్‌చార్జ్‌లు విధిస్తున్నది. కాంగ్రెస్ పదేండ్ల పాలనతో పోలిస్తే మోదీ ప్రభుత్వంలో ఇలాంటి వాటి శాతం 15కు పెరిగింది. జీఎస్టీని ప్రవేశపెట్టిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలకున్న స్వేచ్ఛను హరించింది.

రాష్ట్రంలో విధించిన వస్తు సేవల పన్నును కేంద్రం నుంచి ఆడుక్కోవాల్సిన పరిస్థితిని తీసుకువచ్చారు. వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారు. ఎన్నికల్లో డబులు ఇంజిన్ సర్కారు పేరిట ఓటర్లను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. దీర్ఘకాల ప్రయోజనాల కోసం 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' పేరిట సమాఖ్య స్ఫూర్తిని హరించేలా ఎత్తుగడలు వేస్తున్నారు. మతం పేరుతో ఓట్లు దండుకోవటానికి అలవాటు పడిన భారతీయ జనతా పార్టీ 2026లో జనగణన నిర్వహించి, ఆ తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేసి తమకు అనుకూలమైన రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. హిందూత్వ పేరిట కేవలం ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో వచ్చే సీట్లతోనే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తున్నది. ఇదే జరిగితే దక్షిణాదితోపాటు ఈశాన్య రాష్ట్రాలకు పార్లమెంటులో ఎలాంటి ప్రాధాన్యం ఉండదు. ఇప్పటికే ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బీజేపీ చేసిన నిర్వాకం తెలిసిందే. కార్పొరేట్ సంస్థల్ని బెదిరించి వసూలు చేసిన వేల కోట్ల రూపాయల్ని ఆ పార్టీ ఎన్నికల్లో ఉపయోగించి అక్రమాలకు పాల్పడుతున్నది. చివరకు రాజ్యాంగాన్ని మార్చే లక్ష్యాన్ని బయటకు తీస్తున్నది. చరిత్రను మార్చటానికి ప్రయత్నిస్తున్న బీజేపీ దేశంలోని విద్యావ్యవస్థను కాషాయీకరణ చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నది తప్ప, దేశం కోసం కాదనేది వాస్తవం.

## ఆమె ఖాళీని పూరించలేము

ఆమెకు కన్నీళ్లు కంట్లె పడే సరికి
మెట్టినింట్లో కాలు తీసి పుట్టినింట్లో వేసింది
చీకట్లను వెలుతురు మింగినట్లు ఇంట్లో
ఆమె మాటల శబ్దాన్ని శూన్యం మింగేసింది
ఆకిలంతా ఇప్పుడు మొద్దు నిదరబోయి
శింపిరెంటుకల తోటి శిరాకు పడ్తాంది
సింకులోని బోల్లన్నీ కంపుతోటి ముక్కులు
మూసుకుంటున్నయ్

ఆగ్నేయ అర్ర అగ్గికి దూరమై కుక్కర్ విజిల్స్
రాక పాల పొంగులు లేక డీలాపడింది
మూలకున్న చీపిరి చిన్నబోయి తనను
చేతుల్లోకి తీసుకోమని తెగ మారాం జేద్తాంది
ఎక్కడ బట్టలు అక్కడ ఎల్లాకిల్లా పడుకొని
నన్ను ఏకంగా ఎక్కిరిస్తున్నయ్

ఇల్లంతా పాశితోటి ఇకారంగా తయారై
జాతరలో తప్పిపోయిన చంటి పిల్లాడిలా
బగ్గ బెంగ పడ్తాంది
కుండిలోని పూల మొక్కలు ఆమె చేతి
నీళ్లు తాగక దాహంతో వాటి ముఖాలు
మాడిపోతున్నయ్
మార్నింగ్ కప్పు కాఫీ లేక కడుపులోని
పేగులన్నీ ఒకటే అరుస్తున్నయ్

మనం బయట ఎంత బలాదూర్ తిరిగినా
ఇంట్లో ఆమె ఖాళీని మనం పూరించలేము
వాళ్లు ఒల్లంతా కండ్లు చేసుకొని
ఇల్లంతా ఇవురంగా ఈదుతుంటరు
ఇంట్లో వాళ్ళు లేకుంటే మనకు రాతియుగమే
మగువలు లేకుంటే మనందరం అనాధలమే

- తాటిపాముల రమేశ్ (తార)
వరంగల్, 7981566031

## డాక్టరేట్ సాధించిన ఆటో డ్రైవర్..!



ఆయన పేరు గండికోట శంకర్ రావు.. గుంటూరులోని నగర ఆటో డ్రైవర్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. నగరంలోనే ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నారు. అయితే తన కొడుకును స్కూలుకు తీసుకెల్తున్న సమయంలో ఆయనకు పీహెచ్‌డీ చేయాలన్న ఆలోచన వచ్చింది.అయితే అది ఎక్కడ చేయాలన్న ప్రశ్న ఎదురైంది. చాలా ఆలోచించి కాలికట్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేయాలనుకున్నారు. అనుకున్నదే తడువుగానే ఎకనామిక్స్‌లో ఇంటర్నేషనల్ ట్రేడ్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించాలని నిర్ణయానికి వచ్చారు.అయితే గుంటూరుకు చెందిన శంకర్ రావు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదువుకుంటూ వచ్చారు. 1999లో పీజీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నాలు చేసినా అవేవి ఫలించలేదు. కొన్నేళ్లకు గుంటూరుకే చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి జీవనోపాధి కోసం ఆటో డ్రైవర్ గా మారారు. ఆటో నడుపుకుంటూ కటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలోనే తన కొడుకును బడి తీసుకెళ్లి వస్తుండగా పీహెచ్‌డీ చేయాలన్న ఆలోచన వచ్చింది. 2019లో ఎంఫిల్ పూర్తి చేశారు. ఆ తర్వాతే కాలికట్ యూనివర్సిటీ నుండి పీహెచ్‌డీ పూర్తి చేశారు.చేయాలన్న సంకల్పం ఉంటే ఏ వయస్సులోనైనా చదువుకోవచ్చని, ఉన్నత చదువుల్లో రాణించవచ్చని శంకర్ రావు అంటున్నారు. అయితే తమతో పాటు ఆటో నడుపుకునే డ్రైవర్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న విషయం తెలిసి తోటి ఆటో డ్రైవర్లు శంకర్ రావును ఘనంగా సన్మానించారు. గుంటూరు సీఐటీయూ కార్యాలయంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆయన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటువంటి వ్యక్తులు ఎంతో మందికి స్ఫూర్తినిస్తారన్నారని వక్తలు అన్నారు.

## మెగా డీఎస్సీ
# నోటిఫికేషన్ విడుదల

### ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం..

**అమరావతి, ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూసిన నిరుద్యోగులకు ఎట్టకేలకు శుభ తరుణ వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుల నియామకాలకు సంబంధించిన మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం (ఏప్రిల్ 20) ఉదయం 10 గంటలకు విడుదల చేసింది.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కూటమి సర్కార్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 16,347 స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరూ ఈ పోస్టులకు పోటీ పడవచ్చు. అలాగే అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ తాజాగా కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎక్కువ మంది ఈ పోస్టులకు పోటీ పడేందుకు అవకాశం లభించింది.మెగా డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఆదివారం (ఏప్రిల్ 20) ఉదయం 10 గంటల నుంచే ప్రారంభమైనాయి. కూటమి సర్కార్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. మొత్తం 45 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్న విద్యాశాఖ మే 15, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనుంది. ప్రతి ఒక్కరూ దరఖాస్తు ఫీజు కింద రూ.750 చెల్లించవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఫీజుల చెల్లింపులు కూడా మే 15 వరకు అవకాశం ఉంటుంది. అయితే గత డీఎస్సీలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రం ఫీజు చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంటుంది. అంటే వారు దరఖాస్తు ఫీజు చెల్లించనవసరం లేదు. అదనంగా ఇతర సబ్జెక్టులకు దరఖాస్తు చేస్తే



మాత్రం తప్పనిసరిగా ఫీజు చెల్లించాలి. అనంతరం మే 30 నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను అందుబాటులోకి తీసుకువస్తుంది.ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్ 1గా ఇంగ్లిష్ భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు తప్పనిసరిగా తెచ్చుకోవాలి. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్ 2 మార్కులు లెక్కిస్తారు. ఇక ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు టెట్ వెయిటేజీ 20 శాతం వర్తిస్తుంది.ఇక జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు అంటే దాదాపు నెల రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో మెగా డీఎస్సీ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్నాయి. రోజుకు రెండు సెషన్ల చొప్పున ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే మే 20వ తేదీ నుంచి డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు సైతం అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏ సబ్జెక్టు పరీక్ష పూర్తయినప్పటికీ ఆ మరుసటి రెండో రోజే ప్రాథమిక ఆన్సర్ 'కీ' విడుదల చేస్తారు.

### తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్..
## ఈ జిల్లాలకు వర్ష సూచన


ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓ వైపు ఎండలు, మరోవైపు వానలతో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఉదయం వేళ ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం వేళ ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి..ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ వర్ష సూచన చేసింది. ద్రోణి ప్రభావంతో ఆదివారం, సోమవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. తెలంగాణలోని పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.తెలంగాణలో ఆది, సోమవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాలతో పాటు సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాగా.. పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతాయని పేర్కొంది.. శనివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది.ఆంధ్రప్రదేశ్ లోనూ పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాల్లో పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.అలాగే.. ఆదివారం విజయనగరం-10, పార్వతీపురం మన్యం-2 మండలాల్లో తీవ్ర వడగాలులు (12), అలాగే 19 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## బాబు బర్త్ డే వేళ ఏపీలోని నిరుద్యోగులకు గుడ్ న్యూస్

కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన నిరుద్యోగులకు ఎట్టకేలకు శుభ తరుణం వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుల నియామకాలకు సంబంధించిన మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం ఉదయం విడుదల చేసింది.ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కూటమి సర్కార్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 16,347 స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరూ ఈ పోస్టులకు పోటీ పడవచ్చు. అలాగే అభ్యర్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎక్కువ మంది ఈ పోస్టులకు పోటీ పడేందుకు అవకాశం లభించింది.

**మే 15వరకు దరఖాస్తులు**


ఈ మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను విద్య, ఐటీ శాఖల



మంత్రి నారా లోకేశ్ శనివారం 'ఎక్స్' ద్వారా విడుదల చేశారు. ఏప్రిల్ 20 నుంచి మే 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. మే 20 నుంచి నమూనా పరీక్షలు నిర్వహిస్తారు. మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జూలై 6 వరకు సీబీటీ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. డీఎస్సీ అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు లోకేష్. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. ఆ తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల చేస్తారు. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు.మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్ష షెడ్యూల్, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## బాబుకు75.. అన్ని వర్గాల నుంచి శుభాకాంక్షల వెల్లువ

టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకల సంబరాలను అంబరాన్నంటించారు తెలుగు తమ్ముళ్లు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లోని చంద్రబాబు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు.విదేశాల్లో కుటుంబసభ్యుల మధ్య సీఎం చంద్రబాబు కేక్ కట్ చేశారు. పార్టీ జాతీయ కార్యాలయంలోనూ ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు.చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ప్రధాని మోదీ. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడన్నారు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ ట్వీట్ చేశారు.రాష్ట్ర ప్రగతి పునర్జీవింప చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్. పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలంటూ.. విషెష్ చెప్పారు. చంద్రబాబు వ్యవస్థలను నడిపే విధానం స్ఫూర్తిదాయకమన్నారు పవన్. చంద్రబాబు అంటేనే లెజెండ్. తనకు స్ఫూర్తిదాయకం కూడా ఆయనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు మంత్రి లోకేష్.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్. చంద్రబాబు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు జగన్.తెలుగు ప్రజల ప్రగతికి



మార్గనిర్దేశకుడిగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శిల్పిగా, రాజకీయాల్లో నైతికతకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు ఎమ్మెల్యే బాలయ్య. ఎన్నో విప్లవాత్మక మార్పులను చూపించి.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చేస్తున్న దీక్ష ప్రతి తరానికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ కూడా జరిగింది. చంద్రబాబు నిత్య విద్యార్థని అన్నారు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు.నారా అంటే రాజకీయ డిక్షనరీ. చంద్రబాబు నిరంతరం ప్రజల కోసమే ఆలోచిస్తారంటూ కొనియాడారు టీడీపీ నేతలు.విజయవాడలో చంద్రబాబు భారీ కటౌట్‌కు పూలాభిషేకం నిర్వహించి.. టీడీపీ నేతలు కేక్ కట్ చేశారు. దేశంలో ఎంతమంది నాయకులున్నా చంద్రబాబే లెజెండ్ అన్నారు బుద్ధా వెంకన్న. సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు టీడీపీ నేతలు. అఖిలాండం దగ్గర టీడీపీ నేత శ్రీధర్ వర్మ 750 కొబ్బరి కాయలు కొట్టారు. ఏడున్నర కిలోల కర్పూరం వెలిగించి పూజలు చేశారు.చంద్రబాబు లాంటి నాయకుడు లభించడం తెలుగువారి అదృష్టమన్నారు మెగాస్టార్ చిరంజీవి. కృషి, పట్టుదల, అంకిత భావం ఉన్న గొప్ప నాయకులు చంద్రబాబు. ఆయన కనే కలలు నెరవేర్చే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానంటూ చిరంజీవి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోహన్‌బాబు, రాఘవేంద్రరావు, సోనూసూద్, నాగవంశీ, గోపీ చంద్ మలినేని సహా అనేక మంది సినీ ప్రముఖులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.విజన్ 2047 థీమ్‌తో విశాఖ సాగరతీరంలో రూపొందించిన సీఎం చంద్రబాబు సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంటుంది. చైర్ పర్సన్ ప్రణవ గోపాల్ ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. నరసింహం అనే కళాకారుడు ఈ సైకత శిల్పాన్ని అందంగా తీర్చిదిద్దారు.

## రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అతనొక్కడే!..

తాము అనుకున్నది సాధించాలని చాలా మంది కలలు కంటుంటారు..కానీ వాటిని సాధించేందుకు కొందరే కష్టపడతారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా..వాటిని ఎదుర్కొని నిలబడి అనుకున్నది సాధించేవారు కొందరే ఉంటారు.అలాంటి కోవకు చెందిన కుర్రాడే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన ఆకర్ష్ చిట్టినేని. ఇతను అతి తక్కువ మంది ప్రవేశం పొందగలిగే ప్రతిష్ఠాత్మక డ్యూక్ యూనివర్సిటీలో అడ్మిషన్ దక్కించుకున్నాడు. రెండు తెలుగు రాష్ట్రా నుంచి ఈ డ్యూక్ యూనివర్సిటీలో కేవలం ఆకర్ష్ మాత్రమే చోటు దక్కించుకోగా.. దేశ వ్యాప్తంగా ఆరుగురు అడ్మిషన్లు సాధించారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకిగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిన ఆకర్ష్ చిట్టినేనికి అమెరికాలోని 40 ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీస్ నుంచి ఆఫర్స్ వచ్చాయి. వీటితో పాటు రూ. 25 కోట్ల విలువైన స్కాలర్‌షిప్ ఆఫర్ పొందడంతో.. ప్రపంచ స్కాలర్‌ల ఎలైట్ లీగ్‌లోకి అకర్ష్ చేరాడు. ఈ ఆగస్ట్ నెలలో అకర్ష్ ఈ ప్రతిష్ఠాత్మక అమెరికన్ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టనున్నాడు.విజయవాడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదివిన ఆకర్ష్.. వరుసగా ఆరు



సంవత్సరాలు స్కూల్ టాపర్‌గా నిలిచాడు. 10లో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించి..గోల్డ్ మెడల్ కూడా సాధించాడు. ప్రవేశపరీక్షలో 98 శాతం మార్కులు సాధించి నాలుగు అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్ పరీక్షలలో డిస్టింక్షన్లతో ఏపీ స్కాలర్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఇదే కాకుండా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో మల్టీవేరియబుల్ కాలిక్యులస్ అధ్యయనం చేసేందుకు స్కాలర్‌షిప్ పొందాడు. 2023 ఏప్రిల్‌లో అమెరికాలోని అలబామాలో జరిగిన హ్యూమన్ ఎక్స్‌ప్లోరేషన్ రోవర్ ఛాలెంజ్ 2023 పోటీలో కూడా అవార్డు గెలుచుకున్నాడు.ప్రతిష్ఠాత్మక అమెరికన్ డ్యూక్ విశ్వవిద్యాలయంలో చోటు దక్కిడంపై అకర్ష్ హర్షం వ్యక్తం చేశాడు. తన ప్రయాణం కేవలం కళాశాల అడ్మిషన్ల గురించి మాత్రమే కాదని.. తాను నేర్చుకునే పరిజ్ఞానాన్ని ఇతరులకు ఉపయోగపడేలా చేస్తానన్నాడు. "డ్యూక్ యూనివర్సిటీలో తాను కేవలం విద్యార్థిగా మాత్రమే కాకుండా, చరిత్ర సృష్టించే వ్యక్తిగా ఎదగాలని ఆశిస్తున్నట్టు తెలిపాడు.

## భీమిలి బీచ్‌లో మార్నింగ్ వాక్..కనిపించింది చూసి సంబరం

ఆ మత్స్యకారుడు కూడా అనుకోకుండా కలిసి వచ్చిన అదృష్టానికి ఎగిరి గంతేసాడు. విశాఖ భీమిలి ప్రాంతానికి చెందిన అల్లిపెల్లి నరసింగరావు అనే వ్యక్తి స్థానికంగా మత్స్యకార నాయకుడు.ఏళ్లుగా చేపల వేటే ఆయన జీవనాధారం. వంశ పారంపర్యంగా వారి వృత్తి చేపల వేట.అయితే.. నర్సింగరావు గత కొంతకాలంగా చేపల వేట చేయిస్తున్నాడు. ఉదయాన్నే వాకింగ్ చేయడం అతనికి అలవాటుగా మారింది. దీంతో అలా భీమిలి తీరంలో నడుస్తూ ఉన్నాడు. అలా వెళ్తూ ఉండగా.. దూరంగా ఏదో కనిపించింది.. దగ్గరకు వెళ్లే కొద్దీ ఆసక్తి.. ఎట్టకేలకు సమీపానికి చేరుకున్నాడు. అది చేప.. భారీగా ఉంది. దాదాపుగా 12 కిలోల బరువు ఉంటుంది. దాన్ని పరిశీలిస్తే అది పాల బొంత



చేపగా గుర్తించాడు నర్సింగరావు. అనుకోని అదృష్టం కలిసి రావడంతో ఎగిరి గంతేశాడు. వాస్తవానికి చాలామంది సముద్రంలోకి వేటకు వెళ్లిన.. ఈ పాల బొంతల చేపలు దొరకడం అరుదు. అది కూడా ఇంత భారీ చేపలు అస్సలు చిక్కవు. లోతైన జలాల్లో మాత్రమే ఈ చేపలు సంచరిస్తూ ఉంటాయయట. చాలా అరుదుగా లభించే ఈ పాల బొంత చేపలు తినేందుకు చాలా రుచిగా ఉంటాయని అంటున్నారు. ఇలా ఒడ్డుకు కొట్టుకు వచ్చిన ఈ భారీ పాల బొంత చేపను తనతో పాటు తీసుకెళ్లాడు నర్సింగరావు. ఇది కదా మరి అదృష్టం అంటే..!. సుమారు 12 కేజీల బరువున్న ఈ చేప ధర సుమారు రెండు వేల రూపాయలు ఉంటుందని నర్సింగరావు చెబుతున్నారు.

## సీఎం చంద్రబాబుకు.. ప్రధాని మోదీ, పవన్, జగన్ జన్మదిన శుభాకాంక్షలు!

టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం నాటికి 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత రాష్ట్రానికి సీఎంగా ఆయన పని చేశారు.ప్రస్తుతం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, సినీ నటులు, అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడని భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ పోస్ట్ చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనితర సాధ్యుడు చంద్రబాబుకు



వజ్రోత్సవ జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. రాష్ట్ర ప్రగతిని పునరుజ్జీవింపచేయడం ఆయన వంటి దార్శనికుడికే సాధ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని తెలిపారు. భవిష్యత్తు అంచనా వేసి ఆయన వ్యవస్థలను నడిపించే విధానం అందరికి స్ఫూర్తిదాయకమని పవన్ కల్యాణ్ అన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నానంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పవన్ కల్యాణ్‌తో పాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ సీఎం జగన్, మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను అటు ఏపీ ఇటు తెలంగాణల్లో ఘనంగా నిర్వహిస్తున్నాయి టీడీపీ శ్రేణులు. అధినేత బర్త్‌డే సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కేక్ కట్‌చేసి చంద్రబాబుపై రూపొందించిన పాటను నేతలు ఆవిష్కరించనున్నారు. 'స్వర్ణాంధ్ర సారథి చంద్రబాబు' పేరుతో రూపొందించిన అసెంబ్లీ ప్రసంగాల పుస్తకాన్ని అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆవిష్కరిస్తారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు హాజరవుతారు. చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలపై టీడీ జనార్దన్, పూల విక్రమ్ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్నారు.

### జేఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో
# తెలుగోళ్ల సత్తా..

అమరావతి, ఏప్రిల్ 20: దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో దాదాపు అన్ని కేటగిరీల్లో కటాఫ్ పర్సంటైల్ గతేడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది.అలాగే జనరల్, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల్లో అర్హుల సంఖ్యలోనూ స్వల్పంగా తగ్గుదల నమోదైంది. ఇక గతేడాదితో పోలిస్తే 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య సైతం దారుణంగా పడిపోయింది. గతేడాది జేఈఈ మెయిన్ ఫలితాల్లో 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 56 మంది ఉండగా.. ఈ ఏడాది కేవలం 24 మందే 100 పర్సంటైల్ సాధించారు. తెలుగు రాష్ట్రాల్లో100 పర్సంటైల్ సాధించిన వారిలో హర్ష్ ఎ. గుప్తా, వంగల అజయ్‌రెడ్డి, బణిబ్రత మజీ, గుత్తికొండ సాయి మనోజ్ఞ ఉన్నారు. సాయి మనోజ్ఞ మహిళల కేటగిరీలో టాపర్‌గా నిలిచింది. అజయ్‌రెడ్డి ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ టాపర్‌గా నిలిచాడు. అయితే ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి ర్యాంకర్లు సైతం భారీగా తగ్గిపోయారు. గతేడాది జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన 21 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా ఈ సారి ఆ సంఖ్య కేవలం నలుగురికే పరిమితమైంది.జేఈఈ మెయిన్ 2025 కోసం జనవరి, ఏప్రిల్ రెండు సెషన్లలో 15,39,848 మంది దరఖాస్తు చేసుకోగా 14,75,103 మంది హాజరయ్యారు. తుది ఫలితాల్లో జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2,50,236 మంది అర్హత సాధించారు. ఈ ఏడాది జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు స్వల్పంగా తగ్గాయి. ఓపెన్ కేటగిరీలో 93.102 పర్సంటైల్‌గా కటాఫ్‌ను నిర్ణయించారు. గతేడాది ఇది 93.236గా నమోదైంది. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో కటాఫ్‌ను 80.383గా నిర్ణయించగా గతేడాది 81.326గా నమోదైంది. ఓబీసీ కేటగిరీలో గతేడాది 79.675 పర్సంటైల్ ఉండగా ఈ ఏడాది 79.431గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో మాత్రం కటాఫ్ పర్సంటైల్ స్వల్పంగా పెరిగింది. ఎస్సీ 61.152గా, ఎస్టీకి 47.902గా నిర్ణయించారు.మరోవైపు జేఈఈ మెయిన్ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడ్డ 110 మంది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిలిపేసింది. వీరంతా ఫోర్జరీ పత్రాలు ఉపయోగించినట్లు గుర్తించామని అధికారులు చెబుతున్నారు. ఈ స్కోర్‌కు సమానంగా, అంతకంటే ఎక్కువ మార్కులు పొందినవారు మాత్రమే మే 18వ తేదీన జరగనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు. జేఈఈ మెయిన్ ఫలితాల్లో 2,50,236 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించినట్లు ఎన్టీయే ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల ఆధారంగా ఐఐటీల్లోని 17 వేలకుపైగా సీట్లను భర్తీ చేస్తారు. అలాగే జేఈఈ మెయిన్ ద్వారా ప్రవేశం కల్పించే ఎన్ఐటీల్లో దాదాపు 24 వేలు, ట్రిపుల్ ఐటీల్లో 8,500, ఇతర విద్యాసంస్థల్లో దాదాపు 9 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## జేఈఈ మెయిన్‌లో ఏకంగా 24 మందికి 100 పర్సంటైల్.. టాప్ ర్యాంకర్ల ఫుల్ లిస్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 20: జేఈఈ మెయిన్ 2025 తుది విడత ఫలితాలు ఏప్రిల్ 19న విడుదలైన సంగతి తెలిసిందే. వీటితో పాటు జేఈఈ మెయిన్ రెండు విడతల్లో అభ్యర్థుల ర్యాంకులను కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది.ఈ ఏడాది జేఈఈ మెయిన్‌లో దేశవ్యాప్తంగా మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ చేశారు. అందులో నలుగురు విద్యార్థులు తెలుగు రాష్ట్రాలకు చెందని వారు కావడం విశేషం. వీరిలో ముగ్గురు తెలంగాణ, ఒకరు ఏపీకి చెందిన వారు. వంగల అజయ్‌రెడ్డి, బనిబ్రత మాజీ అనే ఇద్దరు అభ్యర్థులకు 300కి 300 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. హర్ష ఎ.గుప్తా 100 పర్సంటైల్ పొందినా వంద శాతం మార్కులు రాకపోవడంతో 15వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఏపీ నుంచి 100 పర్సంటైల్ సాధించిన సాయిమనోజ్ఞ గుత్తికొండ 18వ ర్యాంకు సాధించింది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు జేఈఈ మెయిన్‌లో 100లోపు ర్యాంకుల్లో ఏకంగా 35 వరకు ఉంటారని అంచనా. ఇక వెయ్యిలోపు కనీసం 200 మంది వరకు ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు.రాజస్థాన్‌కు చెందిన అనాస్, రాజస్థాన్‌కు చెందిన ఆయుష్ సింఘాల్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆర్కిస్మాన్ నంది, పశ్చిమ బెంగాల్‌కు చెందిన దేవదత్తా మాఝీ (మహిళా అభ్యర్థి),మహారాష్ట్రకు చెందిన ఆయుష్ రవి చౌదరి, రాజస్థాన్‌కు చెందిన లక్ష్య శర్మ, కర్నాటకకు చెందిన కుశగ్ర గుప్తా తెలంగాణకు చెందిన హర్ష్ ఎ గుప్తా గుజరాత్‌కు చెందిన ఆదిత్ ప్రకాష్ భాగడేఢిల్లీకి చెందిన దక్షఢిల్లీకి చెందిన హర్ష్ ఝా,రాజస్థాన్‌కు చెందిన రజిత్ గుప్తా, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రేయస్ లోహియా రాజస్థాన్‌కు చెందిన సాక్షం జిందాల్,ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సౌరవ్, తెలంగాణకు చెందిన వంగల అజయ్ రెడ్డిమహారాష్ట్రకు చెందిన సానిధ్య సరాఫ్,మహారాష్ట్రకు చెందిన విశాద్ జైన్,రాజస్థాన్‌కు చెందిన అర్ణవ్ సింగ్, గుజరాత్‌కు చెందిన శివన్ వికాస్ తోష్నివాల్ ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

- గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష
- బిఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు



ఆళ్లపల్లి ఏప్రిల్ 20 నినాదం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు అందుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు అన్నారు. ఈనెల 27వ తేదీన హనుమకొండ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించబోయే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాల సందర్భంగా జరుపుకుంటున్న రజతోత్సవ బహిరంగ మహాసభకు ఆళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన కోరారు. తదనంతరం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు, మాజీ జెడ్పీటీసీ కొమరం హనుమంతరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు మండల నాయకుల కార్యకర్తలు చేతుల మీదుగా పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. కార్యకర్తల సన్నాహ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని రేగా అన్నారు. కెసిఆర్ వస్తేనే మళ్లీ తెలంగాణ బాగుపడుతుందని కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలంగాణలో కెసిఆర్ పాలన రావాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. కెసిఆర్ అంటే ప్రజలకు నమ్మకమని రేవంత్ రెడ్డి అంటే అపనమ్మకమని తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంలో తేల్చి చెప్పారన్నారు. ఎన్నికలలో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాలు నిర్వహించిన కేసీఆర్ కు ప్రజల హృదయాలలో చరిత్రలలో సుస్థిర స్థానం ఉందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ఒక బిఆర్ఎస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయని వారు కోరారు. నాటి ఉద్యమ నాయకుడిగా 14 ఏళ్ల పోరాడి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పదేళ్ల పాలనలో యావత్ దేశానికి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శంగా నిలిపారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య, మాజీ సర్పంచులు కొమరం శంకర్ బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె బాబా, రెండో వార్డు సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోపరేట్ డైరెక్టర్ గొగ్గెల రామయ్య, కోపరేట్ డైరెక్టర్ సాంబశివరావు,ఊకే కిషోర్ బాబు, మండల నాయకులు వేముల సత్యం, కొంపెల్లి సాంబయ్య, యాసారపు బాబు, జగన్, కందర్ల రవి, కీసర నరేష్, దొడ్డి రాము, బొల్లి నరసింహారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభివృద్ధియే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవీన్ గౌడ్



భూత్పూర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్): ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందించి అన్ని విధాలుగా నిరుపేదలను అభివృద్ధి చేయడమే తమ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవీన్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లో భాగంగా ఆదివారం మున్సిపాలిటీలోని ఐదవ, ఎనిమిదవ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన పాలన అందించినట్లు గుర్తు చేశారు. ప్రజాపాలనలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి భూత్పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని సూచించారు. ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు విజయ్ కుమార్ గౌడ్, మహేందర్, నరేందర్, పవన్ కుమార్, శివరాములు, ఆగిరి రవి, బత్తుల మల్లికార్జున్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైస్ చైర్మన్‌గా జిలకర్ విజయానంద్

### జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్‌చే ప్రశంసా పత్రం



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) : జేసీఐ ఇండియా అలుమ్ని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ అధికార పర్యటనలో భాగంగా జోన్ 12వ సమావేశం హైదరాబాద్ లో ఒక హెూటల్‌లో నిర్వహించారు. 2025 కార్యక్రమాల వివరాలు,తదిర అంశాలపైన సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని జాతీయ వైస్ చైర్మన్ జైకుమార్ ప్రశంస పత్రాలు అందచేశారు. జిల్కార్ విజయానంద్ కు మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఉత్తమ వైస్ చైర్మన్ గా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ డీవీఎస్ పీ గుప్తా, జాతీయ,జోన్ అధికారులు మనోజ్ , వినయ్ మెహతా, ప్రశాంత్, నవీన్ చావ్లా, శ్యాంసుందర్, శ్రీనివాస్, రాధా కృష్ణ, విశాఖ మాశంకర్, మాజెట్టి నవీన్ సభ్యులు పాల్గొన్నారు.

## భారీగా ఈస్టర్ ర్యాలీ .. ప్రవక్తల ప్రసంగాలకి ప్రజల ఆసక్తి



మణుగూరు ఏప్రిల్ 20 (నినాదం న్యూస్): మానవుల పాప క్షమాపణల విముక్తి కొరకు సిలువ యాగం చేసి మృతి చెందిన యేసు క్రీస్తు, తిరిగి మూడో రోజు ఆదివారం సమాధి నుంచి తిరిగి లేచి మరణాన్ని జయించిన మహెూన్నత వ్యక్తి ఏసుప్రభు ఈస్టర్ సండే ను ఆదివారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ సండే ను పురస్కరించుకుని మణుగూరులో అన్ని క్రైస్తవ సంఘాల కుచెందిన విశ్వాసులు ప్రవక్తలు బోధకులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. ఈస్టర్ సండే ర్యాలీని మణుగూరులో సురక్ష బస్టాండ్ లో ప్రారంభించి తాసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా క్రీస్తు విశ్వాసులు సంఘ కాపరులు ర్యాలీని నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ర్యాలీని ఉద్దేశించి మత బోధకులు ప్రసంగిస్తూ.....

మానవుల పాప క్షమాపణల కోసం యూదులు వంశానికి చెందిన రాజులు చేతిలో అత్యంత కిరాతకంగా హింసించి మేకులతో బంధించి సిలువ పై వేలాడుదీసి బలియాగం అయిన యేసు ప్రభు లోకరక్షకుడుగా మిగిలిపోయారని వారు అన్నారు. సుమారు 2000 సంవత్సరాల క్రితం బలి యాగం అయిపోయిన ఏసుప్రభు సిలువ మ్రానుపై వేలాడుతీసి అత్యంత కిరాతకంగా చంపడం జరిగిందని పేర్కొన్నారు. అయినా ఏసుప్రభువులో ఆయన ఓర్పు సహనం కోల్పోలేదని అది కేవలం ప్రజల పాప విముక్తి కోసమే బలియాగం అవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. సిలువ యాగ సమయంలో ఆయన దేవుని ప్రార్థిస్తూ ఏసుప్రభు ఇలా అన్నారు. దేవా వీళ్ళు ఏం చేస్తున్నారో వీరికి తెలియదు వీళ్ళని క్షమించండి అని సిలువ మ్రానుపై వేలాడుతూ యూదా రాజులను క్షమించిన గొప్ప గుణం మహెూన్నత వ్యక్తి ఏసుప్రభు అని పేర్కొన్నారు. ఏసుప్రభు నుసమాధిలో బంధించి రక్షకులను కాపలాగా ఉంచడం జరిగింది. ఆదివారం ఉదయం 3 గంటలకు ఏసుప్రభు శిష్యులు విశ్వసనీయత కలిగిన మహిళలు మగ్గలేని మరియా కొంతమంది స్త్రీలు వచ్చి, యేసు సమాధి దగ్గర కన్నీరు మున్నేరుగా వినిపించారు. వెంటనే దేవదూతల ప్రత్యక్షమై మీరు సమాధిలో వెతుకుతున్న యేసు ఇక్కడ లేడని ఆయన ప్రాణాలతో బయటపడి దేవుడు రాజ్యం లో ఉన్నాడని వారు పేర్కొన్నారు. ఆ దేవదూతలు మాటలకు విశ్వసించిన మహిళలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ యేసు ఎక్కడున్నాడో చూపించండి అని ప్రాధేయపడ్డారు. ఆ దేవదూతలు మరోసారి అమ్మ వెతుకుచున్న యేసు మీ గ్రామంలోనే మీ పట్టణంలోనే ఉన్నాడు అని చెప్పడం జరిగింది.

ఈ విషయాన్ని మీరు మీ పట్టణ వాసులకు యూదరాజులకు తెలియజేయండి అని సమాచారం పంపించడం జరిగింది. వెంటనే యూదా రాజులు సమాధి వద్దకు వచ్చి సమాధి తెరిచి ఉండడాన్ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. నిజంగా ఈ యేసు దేవుడు దైవ కుమారుడిగా ప్రకటించడంతో యావత్ ప్రపంచం ఏసుప్రభువును దేవుడిగా దైవ కుమారుడిగా నిలిచిపోయాడు వారు పేర్కొన్నారు.ఈ ర్యాలీలో మహిళలు వృద్ధులు పిల్లలతో సైతం పాల్గొని ర్యాలీకి మరింత ఆసక్తి కనపరిచారు.

## భాషా పండితుల కోరిక కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) : భాషా పండితుల 30 సంవత్సరాల కోరిక నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రూప్ టీజీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ పండితుల కృతజ్ఞత సభ నిర్వహిమచారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇస్తు న్నాం అని తెలిపారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిన ఎంతో కష్టపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యో గాలు ఇచ్చామని, రాష్ట్రంలో నేటి వరకు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని వారికి నాయకుల సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకారం అందించి విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ విషయం ప్రజల్లో తీసుకెళ్లాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమల కాంతి క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు జమిలుల్లా, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణాచారి, రాష్ట్ర కో శాధికారి బిక్షపతి, సహాధ్యక్షులు శర్మ, లక్ష్మీనారాయణ, ఘనపురం దేవేంధర్, గంట్యాల ప్రసాద్, నాగమణి, శాలి అరుణోదయ, సతీష్, కుమార్ వ్యాస్, మక్బూల్ హుస్సేన్, వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## కురుమ కులస్తులకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడు ఉంటుంది

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని పులాంగ్ రోడ్ లో కురుమ సంఘ కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులందరినీ అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హంధాన్,రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,నుడా చైర్మన్ కేశ వేణు,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌జె.మల్లేష్ పాల్గొన్నారు.

## నేటి యువత కొమరంభీం పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

### మాజీ ఎంపీపీ కొండ్రు మంజు



ఆళ్లపల్లి ఏప్రిల్ 20 నినాదం న్యూస్: మండల కేంద్రంలో గల ఆదివాసీ కమ్యూనిటీ హాల్ స్థల ప్రాంగణంలో కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కొరకు భూమి పూజ చేశారు. తదనంతరం ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ కొమరం భీం ఆదివాసీల ఆశాజ్యోతి, ఆదివాసీల హక్కుల కోసం, నిజాం ప్రభుత్వ దమన విధానాలకి వ్యతిరేకంగా పోరాడిన వీరుడుగా చరిత్రలో నిలిచారు, జల్ జంగల్ జమీన్ (నీరు,అడవి, భూమి )అనే నినాదంతో ఆదివాసీల హక్కులను కాపాడటానికి తన ప్రాణాలను అర్పించిన మహా నాయకుడు.నేటి యువత కూడా కొమరం భీం పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, సమాజంలో అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి, సమానత్వం, హక్కుల కోసం పోరాడాలని దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే యువతలో ఆత్మ విశ్వాసం, నాయకత్వగుణం, సామాజిక బాధ్యత వంటి విలువలు అవసరం, హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్న మైనదని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పిటిసి కొమరం హనుమం తరావు, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మాజీ సర్పంచ్ మెస్సు కోటేశ్వరరావు, ఈసం సాంబ శివరావు, పిఎసిఎస్ డైరెక్టర్, ఏఈడబ్ల్యూసీఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు, ఊకె కిషోర్ బాబు, వజ్జ పగడయ్య,గొగ్గెల వెంకటేశ్వర్లు, బట్టు, సురేష్, కొమరం వెంకటకృష్ణ, గొగ్గెల గాదెరాజు, సుబ్బారావుబాలకృష్ణ,గొగ్గెల వినోద్, ఏడుల్ల రామ నాథం, ఏడుల్ల రమేష్, గొగ్గెల లక్ష్మయ్య, కొమరం, గాదెరాజు, హనుమంతు, మెస్సు, శ్రీను, చందా, వీరయ్య, వట్టం ముత్తయ్య,ఏడుల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సేవాదాల్ బృందం



చెన్నూర్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):చెన్నూర్ మండలంలోని సోమనపల్లి గ్రామంలో కాంగ్రెస్ సేవాదళ్ బృందం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు రూ.140 కోట్ల ప్రావిడెంట్ ఫండ్ విడుదల చేయించిన ఎంపీ వంశీ కృష్ణకు రిటైర్డ్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు .సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి, వారి తరఫున గళమెత్తిన ఏకైక నాయకుడు గడ్డం వంశీ కృష్ణనే అని రిటైర్డ్ కార్మికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్నికాంగ్రెస్‌సేవాదళ్‌సభ్యులువిజయవంతంగా నిర్వహించారు.

## మే 20న జరిగే కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి




కొడంగల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్): మే 20 న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.సమ్మెకు సంబంధించిన కరపత్రం విడుదల చేసిన అనంతరం సిఐటయుజిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, కార్యదర్శి రామకృష్ణ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలియజేశారు.నేటికి 29 కార్మిక చట్టాని రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిం దని దుయ్యబట్టారు. యూనియన్‌ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కా కుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజ మాన్యాల చేతిలో యూనియన్‌ని పెట్టిందని విమర్శించారు. సిఐటియు, ఏఐటీయూసీ, ఐయన్‌టియు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టిఆర్‌యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని అన్నారు. కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మి కులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటీయు కోడంగల్ మున్సిపల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమి టీ అధ్యక్షులుగా పకీరప్ప, ఉపా ధ్యక్షులుగా మొ గులప్ప, వెంకటలక్ష్మి, కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా మహేష్, సుగు ణమ్మ, కోశాధికారిగా విజయ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రజలందరూ ఫైర్ సేఫ్టీ తప్పకుండా పాటించాలి

### పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) : అగ్నిప్రమాదం ఎప్పుడు ఎలా సంభవిస్తుందో తెలియదని ప్రజలందరూ తప్పకుండా ఫైర్ సేఫ్టీ పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలోని అన్ని పరికరాలు క్షుప్తంగా పరిశీలించారు. స్కూలు విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పిల్లలకు బహుమతులు అందజేశారు. రిటైర్ అయిన ఫైర్ ఆఫీసర్లను, లీడింగ్ ఫైర్ మేలు ఫైర్ మాన్లకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు ఎలా ఎక్కడ సంభవిస్తాయో తెలియదని అన్నారు. మన ఇంట్లో కానీ, మనం కూర్చునే కారులో కానీ, మనం ఇక్కడ కూర్చున్న గాని ఎక్కడ ఉన్న కానీ అగ్నిప్రమాదం సంభవించవచ్చని అన్నారు. దానికంటే ముందు మనం ఫైల్ ప్రికాషన్స్ ఫైర్ సేఫ్టీ మెజర్స్ కంపల్సరీ బిగించుకోవాలన్నారు. కంపల్సరీ పాటించాలన్నారు. ఫైర్ సేఫ్టీ పాటించాలని సూచించారు. అందరూ తప్పకుండా ఫైర్ సేఫ్టీని వినియోగించుకోవాలని అన్నారు. డీఎఫ్ఓ టి. పరమేశ్వర్, ఫైర్ ఆఫీసర్ పి.నర్సింగ్ రావ్, ఆర్మూర్ ఫైర్ ఆఫీసర్ మధుసూదన్, ఐఎన్డీడీఎఎల్, ఫైర్ ఆఫీసర్ విక్రమ్ పాల్గొన్నారు.

## పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిన జైపూర్ పోలీసులు



చెన్నూర్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్): జైపూర్ మండలంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిట్టపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేసిన జైపూర్ ఎస్ ఐ, శ్రీధర్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులు యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు గ్రామస్తులకు నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలు, గంజాయి, నిఘ నేత్రాల పై అవగాహన కల్పించిన పోలీసులు అలాగే యువత చెడు వ్యసనాలకు ఆన్లైన్ గేమ్ జూదం గంజాయి వైపు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జీవితంలో యువత ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు పల్లెట నిద్ర సందర్భంగా గ్రామస్తులకు యువతకు అవగాహన కల్పించిన జైపూర్ పోలీసులు .

# ఆవాస పాఠశాలలో అడ్మిషన్ పరీక్షకు విశేష స్పందన

- భారీగా తరలివచ్చిన విద్యార్థులు
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన పాఠశాల కమిటీ

జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) : జమ్మికుంట మునిసిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామ సమీపాన గల శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో చదువుకోడానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన పరీక్షకు సుమారు 600 మంది విద్యార్థులు హాజరై ప్రవేశ పరీక్ష రాశారు. ప్రస్తుత సమాజంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో ఉన్నప్పటికీ తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని గ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు జమ్మికుంట లోని శ్రీ విద్యారణ్య ఆవాస గురుకుల విద్యాలయంలో తమ పిల్లల చదువుకుంటే వారి భవిష్యత్తు బాగుంటుందని నమ్మి అందులో ప్రవేశం కొరకు ఆదివారం నిర్వహించిన పరీక్షకు తమ తమ పిల్లలను తీసుకొని వచ్చారు.2025- 2026 సంవత్సరానికి గాను నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు హాజరు కావడం తో తల్లిదండ్రులకు ఆందోళన మొదలైంది. తమ పిల్లలకు సీటు వస్తుందో రాదో అని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో సీటు రావాలంటే ఖచ్చితంగా ప్రవేశపరీక్ష రాయాల్సిందే. ఇందులో ఎవరికీ ఎలాంటి పైరవీలు లేవు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను ఆధారంగా తీసుకొని పాఠశాలలో సీటును కేటాయిస్తారు. జమ్మికుంట పట్టణానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో పచ్చని చెట్ల మధ్య శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ఉంది. 1983 లో ఆవాస విద్యాలయాన్ని 19 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేశారు ప్రస్తుతం పాఠశాలలో 519 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో బాయ్స్‌కు, గర్ల్స్‌కు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం ఉండడం రుచికరమైన భోజనాన్ని అందించడం ఇక్కడ ప్రత్యేకత. విద్యతోపాటు క్రమశిక్షణ ను నేర్పడానికి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం ఇక్కడ పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు ఉత్సాహాన్ని చూపుతున్నారు. ఆవాసంలో సీటు వస్తే వాళ్ళ ఆశయాలు నెరవేరినట్టు అని తల్లిదండ్రులు భావిస్తూ సీటు రావడానికి సాయి శక్తుల కృషి చేస్తున్నారు. ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షకు పూర్వ విద్యార్థులు పాఠశాల కమిటీ సభ్యులు ముక్క జితేందర్ గుప్తా డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సమితి అధ్యక్షులు, చిదురాల భాస్కర్ పాఠశాల కార్యదర్శి, టి రాజమౌళి కరీంనగర్ జిల్లా కార్యదర్శి మంజుల మాతాజీ జయంతి మాత అందరు కూడా పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు.



**తల్లిదండ్రుల సహకారం వెలకట్టలేనిది... ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రావు....**

శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో తమ పిల్లలను చదివించడానికి ఇష్టపడి ఇంత దూరం తీసుకువచ్చి తమ పిల్లల భవిష్యత్తు కొరకు వారు పడుతున్నా శ్రమను అభినందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రావు అన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా మెరుగైన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న మా పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న నమ్మకాన్ని మేము ఎప్పుడు నిలబెట్టుకుంటామని వారి సహాయ సహకారాల వల్లే ఈరోజు ఈ పాఠశాల నడుస్తుందని దీనికి సహకరిస్తున్న కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

### -ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు...మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను సేవాలాల్ జయంతి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ..వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ లంబాడ ప్రజలను,జాతులను ఏకం చేసి ఒకే తాటిపై నడిపిన మహా నాయకుడని అలాంటి మహా నాయకుడు ఆరోజు కాలంలో ఉన్నారు కాబట్టే గిరిజనులు అందరూ ఏకమై వ్యవసాయ పనులు చేసుకుంటూ స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు.. దేశ చరిత్రలోనే సేవాలాల్ మహారాజును మించిన గొప్ప నాయకుడు లేరని వారు వారన్నారు... భవిష్యత్ తరాల పిల్లలకు సేవాలాల్ మహారాజ్ గురించి తెలియాలంటే ప్రతి ఇంటిలో అతని ఫోటోను పెట్టుకోవాలన్నారు... అప్పుడే సేవాలాల్ మహారాజ్ గురించి తెలుస్తుందన్నారు..ఆ జన్మ బ్రహ్మచార్యుడిగా ఉండి జగదంబ యాడి సేవలో ఉండి గిరిజనులకు విద్యాబుద్ధులు నేర్పించి అందరిని ఏకతాటిపై నడిపించిన ఆ మహా నాయకుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. నేటి యువతరం సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని అతని బాటలో ప్రయాణించాలన్నారు.ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు... గిరిజనులుగా పుట్టడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని భారతదేశమంతటా గిరిజనులు 15 కోట్ల పైబడి జనాభా ఉన్నారని, గిరిజనులందరూ ఏకమై సేవా లాల్ మహారాజ్ నడిచిన మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో సాగాలన్నారు... గిరిజనులను దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు సేవాలాల్ మహారాజ్ అన్ని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయ రఘురాం రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు లంబాడ భాషతో పాటుగా వేషధారణను కూడా అలవాటు చేసుకోవాలని,గిరిజనుల వేషధారణ అంటే ఎంతో బాగుంటుందని గిరిజనుల పక్షాన 1976 సంవత్సరంలోనే స్వర్గీయులు మంత్రి రామచంద్ర రెడ్డి గిరిజనుల రిజర్వేషన్ కోసం మాటలు లేవనెత్తారన్నారు.. సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు..గిరిజనులు మాత్రం ఆ నాయకుడు కోసం చేసిన సేవలను గుర్తించుకొని వాటిని నెరవేర్చి మార్గంలో నడుచుకోవాలన్నారు...ఈ కార్యక్రమం లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రు నాయక్,సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్,నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,దేశిరామ్ నాయక్,భూక్యా రవి రాథోడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్,కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ ఐలమల్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లు,చాపల యాదగిరి రెడ్డి, సంపేట రాము గౌడ్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,బండి శ్రీనివాస్,మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,రాములు నాయక్, వీరన్న నాయక్,భూక్యా కృష్ణా నాయక్,కోట వెంకటరెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, పాంగోత్ రాంలాల్ నాయక్,కమలాకర్, రాజశేఖర్, ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లైవ్ స్టేట్ కో ఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, నరసింహారెడ్డి,రవి నాయక్, మండలాల యూత్ అధ్యక్షులు నరేష్, సురేష్, ప్రశాంత్, శ్రీకాంత్,రాజు, కాంగ్రెస్ నాయకులు అలవల ప్రజాపతి,అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సేవాలాల్ భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## జాతరకు ముస్తాబైన గంగాభవాని దేవాలయం

### - భక్తుల కోర్కెలు తీర్చే మహిమగల తల్లి గంగాభవాని

### - మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** స్వయంభుగా పాలేరు నది ఒడ్డున వెలిసిన గంగా భవాని తల్లి చాలా మహిమగలదని మాజీ ఆర్టిఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు... మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల పాలేరు నది ఒడ్డున వెలిసిన గంగాభవాని చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో సిరి సంపదలను ఇస్తుందని,ఆ అమ్మవారి ఆశీస్సులతో తండాలు గ్రామాలు సుభిక్షంగా ఉంటున్నాయి అన్నారు... 21వ తారీకు నుండి 25వ తారీకు వరకు గంగాభవాని జాతర నడుస్తుందని,మూడు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు..ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగాభవాని జాతర భక్తులతో కీటకిటలాడుతుందని,కోరిన భక్తులకు కోరికలు తీర్చే మహిమగల తల్లి గంగా భవాని అని అన్నారు... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు గంగా భవాని భక్తుడిగా మొక్కులుచెల్లించుకుంటున్నానన్నారు... ఈ ఏడాది కూడా ఏప్రిల్ 21 వ తారీఖున జాతర మొదలై 25వ తారీఖున ముగుస్తుందని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు... ఆ తల్లి ఆశీస్సులతో ఉన్నంత విద్యలు చదువుకొని అతి చిన్న వయసులోనే ఆర్టిఐ కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందించానన్నారు..వారితో పాటుగా తండావాసులు పాల్గొన్నారు...

## వివాహ, గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** ఖిల్లా ఘనపూర్ మండలం కమాలోద్దిన్ పూర్, రుక్కనపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ, గృహ ప్రవేశ, డోలారోహణం కార్యక్రమాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన బీ ఆర్ యస్ పార్టీ కార్యకర్త అనారోగ్య కారణంగా బాధపడడం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నిరంజన్ రెడ్డి పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.మల్కిమిలియన్పల్లి, తిరుమాలయపల్లి గ్రామాలలో జరిగిన నామకరణ డోలారోహణం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. తిరుమాలయపల్లి గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, బాలిశ్వర్ రెడ్డి, మన్యం గౌడ్, పిణ్య నాయక్, పురేందర్ రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో బడిబాట



**మల్హర్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మల్హర్ మండలం మల్లారం గ్రామంలో వినూత్నంగా నిర్వహించారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వసతుల గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రైవేట్ వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహా రావు, టీచర్స్ రాజేంద్రప్రసాద్, శ్రీధర్, శ్రీనివాస్, మురళి ,మనోహర్ రావు, యోగానంద స్వామి, సుజాత, వాసవి ,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ విద్యార్థికి ఐఐటిలో 969 ర్యాంక్



**కోదాడ, ఏప్రిల్ 20( నినాదం న్యూస్):** తేజ విద్యాలయ కోదాడ లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న తిప్పన అభిరామ్ రెడ్డి ఇంటర్ ఎస్సార్ కాలేజ్ వరంగల్ లో చదువుతున్నాడు. నిన్న ప్రకటించిన జేఈఈ ఐఐటి 2025 మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచి 99.48 పర్సంటైల్ తో ఆల్ ఇండియా స్థాయిలో 969 ర్యాంకు సాధించాడు. అభిరామ్ తన లక్ష్యం సివిల్ సర్వీసెస్ సాధించడమని చెప్పాడు. తేజ విద్యాలయలో 10వ తరగతి చదువుతున్నప్పుడు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయిలో ఇంటాక్ హెరిటేజ్ క్విజ్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## పల్లె పల్లె నుంచి కదులుదాం



**నూతనకల్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పల్లె పల్లె నుంచి కదులుదామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మండల ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశమై సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. 27న గ్రామగ్రామాన పార్టీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరాలన్నారు. నాయకులు,కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిలు గౌడ్, లింగరాజు యాదవ్, సోమిరెడ్డి, విద్యాసాగర్, వెంకన్న, మల్లికార్జున్, విజయ్, వీరు యాదవ్, సురేందర్, కోటియా, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 20(నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత, నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకులను మండలంలోని వి టి. నగర్ లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దోటి సంతోష్, డాక్టర్ పొట్టబత్తుల విజయ్ కుమార్, ఉప్పల రమేష్ , సిద్ధగొని నరసింహ,దొడ్డి శ్రీను, ఎదుళ్ల బాలయ్య, ఎదుళ్ళ సాలయ్య, సూరి ముత్యాలు , చింతల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావాన్ని పంచిన అఖండ హనుమాన్ చాలీసా పారాయణం



**మల్హర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం హనుమాన్ టెంపుల్ లో మల్లారం భజన భక్తులు హనుమాన్ దీక్ష స్వాములు ఉదయం 5 గంటలకు యోగ హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం ప్రతి రోజు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యాన్ని పదిలంగా రక్షించుకోవడానికి యోగా అన్ని వయసుల వారికి ప్రయోజనకరంగా ఉంటుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. రోజువారీ యోగా సాధన వల్ల అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయి, యోగ ఆరోగ్యంగా ఉంచుతుంది, రక్తపోటును తగ్గిస్తుంది, ఊబకాయాన్ని నియంత్రిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుందన్నారు. జ్యోతిష్య పండితులు హనుమాన్ చాలీసా చదవితే అర్ధాష్టమ శని, అష్టమశని, గోచార వశాత్తు జరుగుతున్న శని మహర్ధశ, శని వేధలు కలుగుతున్నప్పుడు హనుమాన్ చాలీసాను రోజుకు 11 సార్లు క్రమం తప్పకుండా చదివితే శని వలన వచ్చే ఆనారోగ్యాలు ఏమైతే ఉన్నా అవన్నీ తగ్గుముఖం పడతాయని జ్యోతిష్య పండితులు చెప్పుతున్నారు ,ఉదయాన్నే 11 సార్లు హనుమాన్ చాలీసా చదవలేని వారు ఉదయం స్నానం చేసి రాత్రి పడుకునే లోపల శుచిగా ఉన్నప్పుడు మిగిలిన 10సార్లు పూర్తిచేయాలన్నారు. ఇలా రోజుకు 11 సార్లు పారాయణం చేసినవారికి ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్నా వాటినుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. జాతకంలో గండ దోషాలు ఉన్నా తొలిగిపోతాయన్నారు. హనుమాన్ చాలీసా పారాయణ చేస్తే వాటి నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట శ్రీనివాస్, లింగన్నపేట శేఖర్, గంగాధరి సమ్మయ్య, జంబోజు రఘుణయ్య, సాధుల రామచంద్రంతో పాటు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరండి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** పెద్దమందడి మండలం మోజర్ల, గట్ల ఖానాపూర్, మద్దిగట్ల, అమ్మపల్లి, స్కూల్ తాండ, వెల్టూరు గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ గోడపత్రికలను విడుదల చేశారు. కేసీఆర్ రైతులను రాజులను చేస్తే రేవంత్ రెడ్డి ఆత్మహత్యల పాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, వెంటనే గద్దె దిగాలని వారు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని, నేడు కరెంటు కోతలతో పంటలు ఎండిపోయి రైతులు నానా హరిగోస పడుతున్నారని, ఇది రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు మండల బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు విట్టా శశివర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, మోజర్ల సునీత, తిరుపతయ్య, చంద్రయ్య, సతీష్, రఘు వర్ధన్ రెడ్డి, వెంకటేష్, హనుమంతు, సురేష్, కృష్ణారెడ్డి, వెంకటయ్య, యాదయ్య, రామేశ్వర్ రెడ్డి, బందన్న, బుచ్చన్న, గోపాల్ నాయక్, దండు అశోక్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరుకే చలివేంద్రం... కుండలు ఏవీ...?




**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** ప్రతీ మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలు, జనసంచారం ఎక్కువగా ఉండే గ్రామాల్లో చలివేంద్రాలను మండల కేంద్రాల్లో రెండు, గ్రామాల్లో ఒకటి విధిగా ఉండాలని స్పష్టం చేసింది. అందుకు చిన్న షెడ్డును నిర్మించాలని, అందులో , డిస్పోజబుల్ గ్లాస్లు, డస్బిన్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది... నీళ్లను తాగొచ్చా? లేదా? అని అధికారులు మొదట నాణ్యతను పరీక్షిస్తారు. నీళ్లు స్వచ్ఛమైనవే అని నిర్ధారించిన తర్వాతే చలివేంద్రాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తారు. వీటి నిర్వహణకు గ్రామపంచాయతీల సిబ్బందిని పర్యవేక్షించవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు.... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనంతగిరి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద అధికారులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. కేవలం కొన్ని రోజులు మాత్రమే చలివేంద్రంలో నీటిని ఏర్పాటు చేశారు. తరువాత ఆ చలివేంద్రాన్ని పట్టించుకునే నాథుడే కరువైపోయారని వాహనదారులు మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ కూడిల వద్ద ఏర్పాటుచేసిన రహదారి వాహనదారులకు ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుంది. కానీ గ్రామపంచాయతీ అధికారులు మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో చలివేంద్రం ప్రజలకు ఉపయోగ లేకుండా పోయింది... రహదారుల వెంట ఉన్న గ్రామపంచాయతీలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్న అనంతగిరి మండలంలో ఎక్కడ ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఉన్న చలివేంద్రంలో కుండలు, నీటిని ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రజల దాహార్తి తీర్చాలని ప్రజల కోరుతున్నారు.

## పచ్చని చెట్లపై గొడ్డలి వేటు...?



**కోదాడ (నినాదం న్యూస్):** ఏటా హరితహారంలో వివిధ ప్రభుత్వ శాఖలకు ప్రభుత్వం మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశిస్తోంది. ఆయా శాఖలు వాటిని నాటేందుకు స్థలం కోసం పెద్దగా శ్రమించకుండా రహదారులను ఎంచుకుంటున్నాయి. వంద మొక్కలునాటితే అందులో దక్కేవి అరకొరే..అయితే వాటిపైనఅప్పటికే విద్యుత్తు తీగలు ఉంటున్నాయి. ఈ మొక ఎదిగి తీగలను తాకగానే విద్యుత్తు సరఫరాలోఅంతరాయాలు చోటు చేసుకుంటాయని డిస్కం అధికారులు ఏటా వర్షాకాలం ఆరంభంలో వాటి కొమ్మలు నరికిస్తున్నారు. ఫలితంగా చెట్టు ఎదిగే అవకాశమే ఉండదు. ఏటా ఎదురయ్యే ఈ సమస్య పరిష్కారంపై ప్రభుత్వ శాఖల అధికారులు దృష్టిసారించాలి. పదుల రూపాయల విలువైన మొక్కను వందల రూపాయల వ్యయంతో నాటి, సంరక్షిస్తే..వేలాది రూపాయలు వెచ్చించి ఏటా నరికించడం తంతుగా మారింది. తద్వారా ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా హరితహార లక్ష్యం నీరు పడుతుంది. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలోని త్రిపురవరం వెళ్లే రహదారి వెంబడి సుమారు కిలోమీటర్ మేరకు పచ్చనీ చెట్లను ఆదివారం విద్యుత్ అధికారులు నరికి పడేశారు. లెవెన్ కె.వి విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్నాడంతో అధికారులు నరికి వేసినట్లుగా చెబుతున్నారు. కొమ్మలను తొలగించాల్సిన అధికారులు చెట్లు మొత్తం నరకడంపై పర్యావరణ ప్రేమికులు అసహన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా కనీసం అవగాహన లేకుండా విద్యుత్ తీగల కింద మొక్కలు వేయడం అవి పెరిగి ఉపయోగం లోకి వచ్చే సమయంలో నరిక వేయడం జరుగుతుండడంతో మొక్కలను నాటడం ఎందుకు నాటి పెరిగాక చెట్లను నరకడం ఎందుకని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## విటి నగర్‌లో భారీ వర్షం



**చింతపల్లి, ఏప్రిల్ 20(నినాదం న్యూస్) :** మండల కేంద్రంతో పాటు మండలంలోని వెంకటేశ్వరనగర్ (మాల్) లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పాటు ఈదురుగాళ్ల వలన చెట్లు కూలిపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. వెంకటేశ్వరనగర్ లో ఒక డబ్బాలో చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వికలాంగురాలైన కొత్త మంగమ్మకు చెందిన రేకుల షెడ్డు పూర్తిగా కుప్పకూలిపోయింది. సుమారు 50 వేల విలువ గల సరుకులు నీటిపాలయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 6 చెట్లు కుప్పకూలిపోయాయి. ఈదురుగాళ్లు, భారీ వర్షం కారణంగా నష్టపోయినవారికి ప్రభుత్వం సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

## బీజేపీలోకి చేరికలు

### -పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్



**ఎల్కతుర్తి:** ఏప్రిల్ 20(నినాదం న్యూస్) మండలంలో కేశవపూర్ గ్రామం నుంచి బిజెపిలో చెరారు. కేంద్ర మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గ్రామ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు.రోకనవేన రవి.మద్ది రాములు(రజిత) మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు.. వీరితో సొల్లేటి దేవేందర్ రెడ్డి. పాస్తం సంపత్.. గన్నోజి రాకేష్.శ్రీకాంత్.పోలు రాము.. పోలు లక్ష్మణ్..మౌటామ్ రాము. పోలు పర్వతాలు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాలరెడ్డి.. పార్లమెంట్ ప్రభారీ ప్రవీణ్ రావు..అసంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి....మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ పోలు నరేష్ పోలు కోటి.. పోలు శివసేన. బొక్కల పాటి కుమార్. తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆబోతు రాజు




**నర్సంపేట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** రైతు సంక్షేమ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్సంపేట పట్టణానికి చెందిన ఆబోతు రాజు యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం సంఘం వ్యవస్థాక అధ్యక్షులు ప్రేమ్ సాగర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ రైతుకు సహాయం చేయాలానే ఉద్దేశ్యంతో సంఘములో చేరడం జరిగిందన్నారు. తన ఎన్నకకు సహకరించిన అధ్యక్షులు ప్రేమ్ సాగర్ యాదవ్ కు, వివిధ జిల్లాల అధ్యక్షులు లకు రాజు యాదవ్ తెలిపారు.

## బాలజోజికి ఎమ్మెల్యే దొంతి నివాళులు




**నర్సంపేట, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం తిమ్మారాయిని పహాడ్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటీసి దాసరి బాలజోజి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై బాలజోజి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, ఎర్ర యాకూబ్ రెడ్డి, భూక్యా గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సిద్దన రమేష్, తప్పేట రమేష్, మజ్జిక రాంబాబు, మహ్మద్ అసిఫ్, అంబాల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతికి పరితపించే వ్యక్తి చంద్రబాబు నాయుడు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** కార్మికులు, కర్షకులు, యువత, మహిళా అభ్యున్నతి కోసం పరితపించే మహా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టీటీడీపీ నాయకులు కొనియాడారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలు తెలుగు ప్రజలు ఉన్నంత వరకు మర్చిపోరని వారన్నారు. నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు వేడుకున్నారు.

## మట్టి అక్రమ రవాణా : పట్టించుకోని అధికారులు



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 19 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్, జిన్నారం మట్టి మాఫియా బరితెగిస్తోంది. రెండు మండలాల వ్యాప్తంగా అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నించినా.. అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది. సంగారెడ్డి జిల్లా జిన్నారం, రాళ్లకత్వం , అమీన్ పూర్, బొమ్మన్ కుటా గ్రామలలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. రెండు మండలాల శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యంపోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి లక్షల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగంనడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, పోలీస్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో లారీలు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి.

## చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న నాయకులు



**నాచారం, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న టిడిపి నాయకులు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా తెలుగు దేశం పార్టీ అడ్ హక్ కమిటీ సభ్యు లు కనకమేడల రాంబాబు ఆధ్వర్యం లో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

## కొడంగల్‌లో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కొడంగల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన కార్యక్రమాన్ని ఆదివారం కోడం గల్ పట్టణం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం తేదేపా నాయకులు తలారి శేఖర్ , డీ.కే. రాములు సామల వెంకటప్రసాద్ లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అను భవం, అభివృద్ధిపై అపార అవగాహన, ఆంధ్ర రాష్టానికి పెట్టుబడులు తెచ్చే సమర్థత ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ సైబరాబాద్ నగరం ఆయన ఘనతే అని వారు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమా లను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి అంజిలయ్య , ఆవుల అమృత రెడ్డి ,బస్వరాజ్ ,మల్లేష్ , సంపల్లి వెంకటయ్య మద్దూరు రవి ,నిడ్జింత సాయప్ప తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ అక్క మహంకాళి కామరాతి సమేత బీరప్ప స్వామి గుడి కమిటీ



**నాచారం, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** చైర్మన్ జెట్టా శ్రీశైలం, వైస్ చైర్మన్ వస్పరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కంది రాములు, జనరల్ సెక్రటరీ వనకాల వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కలకొండ రవి, శీతాల ఐలయ్య, చీర జంగయ్య, సూర్ణం శివ, సంయుక్త కార్యదర్శి బుగ్గ గణేష్ , సూర్ణ కొట్టి దొడ్డి నర్సింహా, గోవింద్ రవీందర్, ప్రచారకార్యదర్శి బెల్లం కుమార్, మేకల నర్సింహా, బొడ్డు బుచ్చేందర్, గోరకంటి యకరాజు, కోశాధికారి చిరునాగుల వీరేష్, సలహాదారులు వస్పరి చంద్రయ్య, తాటిపెల్లి కొమురయ్య, కంది నర్సింహా, జల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ వనకాల నవీన్, బర్మా స్వామి, జోగు రాంచేందర్, చిగుళ్ల రాజు, ఇరుమాళ్ళ నాగరాజు, తాటిపెల్లి యాదగిరి, బెల్లం సంపత్, బట్టు పరశురామ్, జోగు వెంకటేష్, కొక్కలకొండ ఉపేందర్, ముత్తా శ్యామ్ సుందర్, కాకర్ల కుమార్, కొక్కలకొండా ఉపేందర్ బీరయ్య, శెట్టి మల్లేష్, వస్పరి సంపత్ లను ఎన్నుకున్నారు.

## వివాహ వేడుకకు హాజరైన దేవి లాల్ జాదవ్



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని డి మార్ట్ ఎదురుగా సాహారా రోడ్ పరిధిలోని ప్రధాన రహదారి ఎం. ఈ. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చెందిన రామావత్ పద్మ సిత్య నాయక్ కుమార్తె గీతాంజలి రోహిత్ నాయక్ తో వివాహవేడుకలు రంగ రంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. లీలా దేవీ లాల్ జాదవ్, గాంధీ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఉపేందర్ జాదవ్, తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ లో సత్తా చాటిన ఫణి రాజ్ జాదవ్, మాజీ సర్పంచ్ హనుమాన్ నాయక్ రాథోడ్, ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి లీడర్ సుబ్బు నాయక్, ఉపాధ్యాయులు జ్యోతి సుదర్శన్, సునీత, జె. ప్రవీణ్ నాయక్, సోనా భాయి, కమ్లి బాయి, యువనేత జగన్ నాయక్, సుక్లీ భాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబసభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ పద్మా సింగ్ నాయకులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**





**చేవెళ్ల ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సమక్షంలో చేవెళ్ల మున్సిపాలిటీ మల్లారెడ్డిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్గారి మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, రాములు, వెంకట్ స్వామి, మల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోపాల్, అంజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ వారి అనుచరులు 20 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే కాలలే యాదయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపత్రికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు భారీఎత్తున తరలిరండి

- **బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కోట్ల యాదగిరి, సల్లా మహేందర్ రెడ్డి**



**కొడంగల్,ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** ఈనెల 27 న వరంగల్ లో జరిగే బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు బొంరాస్ పేట్ మండలం నుండి బిఆర్ ఎస్ నాయకులు భారీఎత్తున తరలిరావాలని బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, సీనియర్ నాయకులు సల్లా మహేందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బొంరాస్ పేటలో వారు మాట్లాడుతూ, బిఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ నాయకత్వం లో రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు. పార్టీ స్థాపించిన అనంతరం 14 ఏళ్ళు స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరుగని కృషి చేసి,ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని, ఉద్యమంలో ప్రతి గడప, ప్రతి గుండె భాగం పంచుకున్నాయన్నారు.సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ నాయకత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కరవును తరిమేసి, వలసలను ఆపిన ఘనత కేసిఆర్ దే అన్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు రైతులకు ధీమా నిచ్చాయనీ, రైతు తలెత్తుకుని బతికేవిధంగా చక్కటి పాలన అందించారనీ గుర్తుచేశారు.ఇంటింటికీ మంచినీళ్లు అందించి ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని కాపాడిన దార్శనికుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని కొనియాడారు.నేడు తెలంగాణ ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నట్లు వారు అభిప్రాయపడ్డారు. ఈనెల 27 న మండలం లోని ప్రతి గ్రామం లో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, అధిక సంఖ్యలో బిఆర్ ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

### దేవభూమి నగర్ కాలనీలో 36 లక్షలతో మంజూరైన
## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియో జకవర్గం గాజులరామారం 125 డివిజన్ దేవ భూమి నగర్ కాలనీ వాసుల విన్నపం మేరకు 36 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలించారు.అనంతరం దేవభూమి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కాలనీ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేవభూమి నగర్ కాలనీ అభివృద్ధికి, కాలనీ భవనం నిర్మాణానికి గత 7 సంవత్సరాల క్రితం తను స్థలం ఇచ్చానని గుర్తుచేశారు.ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నాడని అలాంటి వారికి ప్రజలు బుద్ధిచెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా పాలన, ప్రజా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చౌదరిగారి బుచ్చిరెడ్డి, అధ్యక్షులు బిక్షపతి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, జనరల్ సెక్రటరీ రాజేష్, నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పార్వతిషం, రజనీకాంత్, రామిరెడ్డి, నాగరాజు, నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు., తాటిపెల్లి యాదగిరి, బెల్లం సంపత్, బట్టు పరశురామ్,జోగు వెంకటేష్, కొక్కలకొండ ఉపేందర్, ముత్తా శ్యామ్ సుందర్, కాకర్ల కుమార్, కొక్కలకొండా ఉపేందర్ బీరయ్య, శెట్టి మల్లేష్, వస్పరి సంపత్ లను ఎన్నుకున్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** పేదప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉందని తుక్కుగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో తుక్కుగూడ మున్సిపాలిటీ హర్ష గూడ కు చెందిన పి. జయమ్మ భర్త రాములు కు గత సంవత్సరం ఆరోగ్య సమస్య వల్ల ఆసుపత్రి బిల్స్ పెట్టి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు కోసం మాజీ కౌన్సిలర్ రవి నాయక్ దృష్టికి తీసుకెళ్లా గా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో రాములు కు రూ. 36 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు భరోసా అందిస్తున్నారన్నారు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది ప్రజల జీవితాలు బాగుపడ్డాయని పేర్కొన్నారు, ప్రపంచదేశాల్లోని సీఎం రిలీఫ్ ఫండ్ సంక్షేమ పథకాలు ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చావుని నాదర్ అలిబేగ్ బస్తీ అధ్యక్షుడిగా నర్సింగ్ రావు



**మహేశ్వరం ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలలో చావుని నాధర్ అలీ బేగ్ బస్తి లో అఖిలభారత షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఎస్ సి ఆర్ పి సోసైటీ జనరల్ సెక్రెటరీ కె. బాలకృష్ణ, పటేల్ విష్ణు ప్రకాష్, పటేల్ విజయ్ కుమార్, గడ్డం సత్యనారాయణ, తలారి సత్య ప్రకాష్ లు హాజరై నూతన కమిటీ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. చావుని నాదర్ అలీ బేగ్ బస్తి అధ్యక్షులుగా ఎం. నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ జి. రాకేష్, అడ్వైజర్ ఎస్. తిరుమల రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అఖిల భారత షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు తనవంతు కృషి చేయాలని సమాజ సేవలో ముందుండి పోరాడుతున్నన్నారు. నూతన కమిటీ అధ్యక్షులకు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షులు నర్సింగరావు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## భూదాన భూములను పరిరక్షించాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 20( నినాదం న్యూస్) :** వజ్రోత్సహోదుకలు సర్వోదం తెలణ సర్వోదయ మభూస్వాముల నుంచి సేకరించి, పేదల జీవనోపాధి కోసం పంపిణీ చేసిన భూదానోద్యమ భూములను పరిరక్షించాలని జాతీయ సర్వ సేవా సంఘ్ అధ్యక్షుడు చందన్ పాల్, మాజీ ఎంపీ అజీజ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు.హైదరాబాద్ జిల్లా తెలంగాణ, ఏపీ సర్వోదయ మండల కమిటీ ఆధ్వర్యంలో భూదాన వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతూ.. మహారాష్ట్రలో పుట్టి దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వినోబాబావే ఆశయాన్ని రియల్టర్లు, స్వార్థ రాజకీయ నాయకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ నేషనల్ ప్రెసిడెంట్ ఫార్మర్ మినిస్టర్ ఫర్ ద తెలంగాణ అమర్ సింగ్ తిలావత్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, రుక్కుమని బాయి, జూపల్లి రాములు యాదవ్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోదయ మండలి అధ్యక్షుడు నీలం రాంబాబు నాయుడు, షేక్ హుస్సేన్, కృష్ణ ప్రసాద్, గిరిప్రసాద్, దీన బంధు, ఎస్ యాదమ్మ, ఎన్. దత్తమణి పాల్గొన్నారు.

## నాగారం ఇంద్రమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లు దరఖాస్తు పత్రాలు స్వీకరణ



**నాగారం ప్రతినిధి, ఏప్రిల్ 20, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి సత్యనారాయణ కాలనీలో 17వ వార్డు ఇంద్రమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లు అప్లికేషన్ ఫామ్ లు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిజమైన నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, సోములు, మున్సిపల్ సిబ్బంది, 17వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రేడ్ -2 కమిషనర్‌గా పదోన్నతి

**- నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి**




**నాగారం ప్రతినిధి, ఏప్రిల్ 20, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న ఎస్.భాస్కర్ రెడ్డికి మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ – 3 నుండి గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కమిషనర్ భాస్కర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కల్యాణ మహోత్సవం

**- పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ "ఏ" లో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు లాల్ మహమ్మద్ , దండే రాజు, మరలింగ , పవన్ , శ్రీనివాస్ గౌడ్, అన్వర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**అల్వాల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పర్ గూడ సంజయ్ గాంధీ నగర్ లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, సత్యమూర్తి, సత్యనారాయణ, సంపత్ రావు, నహీం ఖాన్, మసీద్,అబ్దుల్, అరుణ్,రాహుల్, మౌసిన్, బ్రమ్మయ్య, పద్మా,నవీన్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో రాజ్యమేలుతున్న మెడికల్ మాఫియా

- మందులు అమ్ముతున్న నకిలీ మెడికల్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా

**రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**




**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** జిల్లాలో మెడికల్ మాఫియా రాజ్య మేలుతోంది. ల్లా వ్యాప్తంగా నకిలీ మెడికల్ మందులు అమ్మే మెడికల్ ఏజెన్సీ. మెడికల్ షాప్ యాజమాన్యాపై చర్యలు తీసుకోవాలి. అనుమతులు లేని మెడికల్ షాపు. మెడికల్ ఏజెన్సీ యాజమాన్యులపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలి.నకిలీ మందులు అమ్ముకునే మెడిసిన్ ఏజెంట్లపై కఠినంగా శిక్షించాలి.. సుమారు వెయ్యికిపైగా ఉన్న హోల్సేల్, రిటైల్ మెడికల్ దుకాణాలలో కొన్ని మెడికల్ షాఫ్ లు అక్రమ దందా జోరుగా కొనసాగిస్తున్నారు. ఉత్తర తెలంగాణలోనే అత్యధికంగా డ్రగ్స్ దందా నడిచే కరీంనగర్లో నిషేధిత మందులు, ప్రభుత్వ మందులు, జనరిక్ మందులు అనే తేడా లేకుండా రిటైల్షాపుల్లో అమ్మకాలు కోనసాగిస్తున్నారు. మెడికల్ ఏజెన్సీ. మెడికల్ షాపింగ్ యాజమాన్యాలు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, కుతాడి శివరాజ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని మెడికల్ ఏజెన్సీ. మెడికల్ షాఫ్ యాజమాన్యం మెడికల్ మాఫియా ధనర్జనే ధ్యేయంగా ప్రజల నుండి డబ్బులు గుజ్జుతున్నారు. నకిలీ మందులు. అమ్మి ప్రజల ప్రాణం తీస్తున్నారు. భారీగా నకిలీ మందులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ప్రజలు నకిలీ మందులు వాడటం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. మెడికల్ షాపుల యజమానులు ఎన్ని వేల మందులు కొన్నా బిల్లులు మాత్రం ఇవ్వడం లేదు. ఎవరైనా అడిగితే తెల్లకాగితంపై రాసి ఇస్తున్నారు. ఎందుకు ఇలా రాసి ఇస్తున్నరని అడుగుతే ఇంతే అని అంటున్నారు. జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు సైతం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో మెడికల్ మందుల దుకాణాల యజమానుల ఇష్టా రాజ్యం కొనసాగుతోందిని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు జనరిక్ మందులను అత్యధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ, జనరిక్ మందులను బహిరంగంగా ప్రవేట్ మెడికల్ షాప్ లో బ్రాండెడ్ గా అమ్మకాలు చేయడం వంటి దందా జిల్లావ్యాప్తంగా విచ్చలవిడిగా కొనసాగుతుందిని అన్నారు. జిల్లా డ్రగ్ అధికారులు చర్యలు చేపట్టక పోతే ప్రజల ప్రాణాలు .ఆర్థికపరంగా, ఆరోగ్య పరంగా దోపిడీకి గురయ్యే అవకాశం ఉందిని. ఇప్పటికైనా డ్రగ్ అధికారులు చర్యలు తీసుకుని మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో ప్రజల పక్షంలో న్యాయ పోరాటంచేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించిన తమ్ముళ్లు

**వంచ శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ అడ్ హాక్ కమిటీ, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం**



**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజనరీ లీడర్ నిత్య కృషీవలుడు, అలుపెరుగని పోరాట యోధుడు, నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేడుకలను కరీంనగర్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ 20 -20 రూపొందించి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి బాటలకు పునాది వేయడం జరిగిందని. దూర దృష్టితో రూపొందించిన విజన్ 20 20తో పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రూపుదిద్దుకోన్నాయి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలతో ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్ర మాలతో సుపరిపాలన అందిస్తున్నారు. తెలు గుదేశం పార్టీ అధికారంలో ఉండగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు కనిపిస్తున్నాయి. ప్రజలకు మంచి పాలన అందిస్తూ నారా చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. గ్రామాలలోని ప్రజలు ఇప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలును గుర్తు చేసుకుంటున్నారు. విజన్ తో హైదరాబాద్ ఒక ప్రపంచ నగరంగా రూపు దిద్దుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం, మాజీ ఇంచార్జ్ కళ్యాడపు ఆగయ్య, సందె బోయిన రాజేశం, తీగుట్ల రమేష్, రొడ్డ శ్రీధర్, రొడ్డ శ్రీనివాస్, నందాల శివ శంకర ప్రసాద్, తాటికొండ శేఖర్, లొంకా భాస్కర్, హయగ్రీవ చారి, ఆకుల కాంతయ్య ఎర్రవెల్లి వినీత్,ఇట్టె మల్లేశం, మేకల రాజమల్లు, జాన్ అబ్రహం, ఉప్పు నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: సుడా చైర్మన్ కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి

- గత బిఆర్ఎస్ పాలనలో రైతు దోపిడీకి గురైండు
- పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**కరీంనగర్, ఏప్రిల్20(నినాదం న్యూస్):** పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. మొదట తీగలగుట్టపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాంభించిన తర్వాత చామన్పల్లి లో, దుబ్బపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు దోపిడీకి గురయ్యారని క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు దోచుకున్నారని అప్పుడు దోచుకున్న వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని,రుణ మాఫీ చేసి చూపించిందని రైతు భరోసా ఇచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,మూల రవీందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కాశెట్టిశ్రీనివాస్,శ్యామ్ సుందర్ రెడ్డి కొలగాని అనిల్, కొలగాని శ్రీనివాస్,అట్టేపు వేణు, కిరణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, దీకొండ శంకరయ్య, జగ్గని కనుకయ్య,సిఏ మమత, పెద్దిగారి తిరుపతి,కాంపెల్లి కీర్తి కుమార్, గంగుల దిలీప్,లింగంపల్లి మంగ,బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందకుంట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరిట హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అన్నింటిని విస్మరించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ఆ పార్టీకి ఎవరు కూడా అనుకూలంగా లేరని స్థానిక సంస్థల్లో గెలుపు సాధించేందుకే యువ వికాసం పేరిట పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కపట రాజకీయం చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేద్దామని ప్రజలందరూ కేసీఆర్ వైపే చూస్తున్నారని రానున్న రోజుల్లో మన ప్రభుత్వమే తెలంగాణలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఇంటింటికీ తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి ,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, మాజీ ఎం పీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్, మాజీ సర్పంచులు కలాలరాజిరెడ్డి, కందిదిలీప్‌రెడ్డి,తిప్పర పోయిన మొగిలి, పుట్టరాజు, తిరుపతి రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి ,రాకేష్ వీరస్వామి, సతీష్, నరేంద్రతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ బెట్టింగ్ సేవ్ లైఫ్ 2కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సే నో టూ బెట్టింగ్ సేవ్ లైఫ్ అనే నినాదం తో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమాన్ని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంబించారు. ఈ రన్ నగరంలోని మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి తెలంగాణ చౌక్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ, ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు ఆన్ లైన్ బెట్టింగ్‌కి బలై ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్రమైన బాధ గురి చేసిందన్నారు. మన సమాజంలో బెట్టింగ్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారింది. ఇది మనిషిని ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ సంబంధాల పరంగా నాశనం చేస్తుంది అన్నారు. చిన్న సరదాగా మొదలైన పందెం చివరికి తీవ్రమైన వ్యసనంగా మారి, జీవితాన్ని చీల్చేస్తుందన్నారు. సుడా చైర్మన్ మాట్లాడుతూ, బెట్టింగ్ వల్ల వస్తున్న దుష్పరిణామాలు ఎన్నో ఉన్నాయని నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఆశతో వ్యక్తి మరింత లోతుగా పందెంలో చిక్కుకుంటాదన్నారు. ఇలాగే కొన్ని కుటుంబాలు విడిపోవడం, ఆత్మహత్యలకు దారితీసే ఘటనలు కూడా జరుగుతున్నాయి అన్నారు. పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బెట్టింగ్ అనేది శాశ్వతమైన విజయాన్ని ఇవ్వదు అన్నారు. ఇది తాత్కాలికమైన మోహం మాత్రమే అని యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని ఇలా నాశనం చేయకుండా, చదువులో, కెరీర్‌లో, సృజనాత్మకతలో వినియోగించాలి అని అన్నారు. ప్రభుత్వం బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల అవగాహన పెంచుకొని, బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పందెం ఒక వ్యసనం, దానిని వద్దనండి అనే సందేశాన్ని అందరం వ్యాపిం పజేయాలి అని కోరారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టింగ్ మహమ్మారి మీద సిట్ వేయడం గొప్ప విషయమన్నారు. యువత ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని యువ వికాసం లాంటి ప్రభుత్వ పతకాలను సరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బెట్టింగ్, డ్రగ్స్ లాంటి మహమ్మారి ల మీద చేపడుతున్న కఠిన నిర్ణయాల స్ఫూర్తితో యువతని చెడు నుండి పక్కకు మరల్చేందుకు, ఉపయోగపడుతాయాన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్, ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు,అజీమ్,కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిల్, మనకొండూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోర్తి అరవింద్, కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, బండి శరణ్య, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, నాయకులు కేశవ్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**సుడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** రెండవ డివిజన్ విద్యారణ్యపురిలోని రోడ్డు నంబర్ 3, గుంతల మయంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తో పాటు కాలనీ ప్రజల విజ్ఞాపన మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రీనివాస్ లావణ్య తో పాటు డివిజన్ స్థానికులు లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,జగన్ మొజన్ రెడ్డి, స్వామి, తోట రాములు, మూల మధుసూదన్ రెడ్డి, రొండ్ల అశోక్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డింగరి హరికృష్ణ ఆచార్యకు అరుదైన పురస్కారం



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులుగా పనిచేస్తున్న శ్రీమాన్ డింగరి హరి కృష్ణ ఆచార్యకు శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయర్ స్వామి చేతుల మీదుగా అరుదైన పురస్కారం లభించింది. శ్రీమాన్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథ ఆచార్య స్వామి వారి శతజ జయంతి మహోత్సవ సమరోహము లో భాగంగా శ్రీ పంచరాత్రాగమ విభాగంలో ప్రతిభా సంపన్నులైన డింగరి హరికృష్ణమాచార్య శ్రీమద్రాగునాథ దేశిక విశేష పురస్కారము లభించింది. త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రియ శిష్యునిగా ఉంటూ అన్ని వేదాలను అవలోకగా అభ్యసించి అందరి మన్నలను పొందుతున్నాడు. వెంకటేశ్వర దేవాలయం పూజారికి అరుదైన పురస్కారం లభించడం పట్ల వెంకటేశ్వర దేవాలయం అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా, జమ్మికుంట పట్టణంలోని వ్యాపారులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ పీజీ కళాశాల లో 2004 2007 బి జెడ్ సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. డిగ్రీ పూర్తి అయి 18 సంవత్సరాలు గడిచిన అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకువచ్చిన కళాశాల చాణక్య కళాశాలయని కొనియాడారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ హై స్కూల్2008-09 10వ తరగతి విద్యార్థులు, శ్రీ సరస్వతీ శిశు మందిర్1999-2000 పదవ తరగతి విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ధబ్బెట రవీందర్, ప్రభాకర్, ఆకినపల్లి శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, శ్రీనివాస్, శివయ్య, సోమయ్య, వీరప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కలమ్మ ఆలయ 19వ వార్షికోత్సవంకు ముస్తాబు



**అల్వాల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** ఈనెల 22, 23 తేదీలలో రెండు రోజులపాటు సికింద్రాబాద్ శివాజీ నగర్ లోని శ్రీ డొక్కలమ్మ ఆలయ 19 వా వార్షికోత్సవము ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మన ధన. వస్తు. రూపేనా సహకరించి అమ్మవారి ఆశీస్సులు పొందగలరు మనవి

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం రమాదేవి



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండలం మర్రివానిపల్లి, గడ్డివానిపల్లి, టేకుర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇల్లంతకుంట ఏపిఎం రమాదేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు: ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మర్రివానిపల్లి అరుణోదయ గ్రామ సంఘం, గడ్డివానిపల్లి వీరాంజనేయ గ్రామ సంఘం, టేకుర్తి అంజలి గ్రామ సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రైతులు ఎంతో ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని సన్న వారికి బోనస్ కూడా ఇస్తుందని రైతులు పంట కోసిన తర్వాత ఆరబెట్టి తాలు లేకుండా ఐకెపి కేంద్రం తీసుకువచ్చి వరి ధాన్యం అమ్ముకొని మద్దతు ధరల పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కళ్యెం సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ వేముల జైపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కళ్లెం రాజిరెడ్డి, సంఘం అధ్యక్షురాలు శ్రీలత, అనూష, మమత, వివో ఏలు సరోజన , అరుణ, సుజాత, సీసీలు జనార్ధన్‌రమేష్‌సుమలతతోపాటు రైతులుఅమాలికార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ఏసుక్రీస్తు సిలువలో మరణించి మూడు రోజులకు సజీవుడుగా తిరిగి లేచి పునరుద్దానవంతుడు లోక రక్షకుడు ఏసుప్రభు అని పాస్టర్ జోజి అన్నారు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో.. గెస్సమనే ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలను కరుణపురం పాస్టర్ జోజి బ్రదర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆదివారం ప్రార్థన మందిరములోని క్రైస్తవ సహోదరి సహోదరి మనలు వేకువ జామున ఉదయకాల సమయమున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా పాస్టర్ జోజి వాక్యాల ద్వారా మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక పాపముల నిమిత్తము తనను తాను సిలువలో మరణించిన తిరిగి మూడు రోజుల తర్వాత ఏసుక్రీస్తు తిరిగి పునరుద్దానుడిగా ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవ సహోదరి ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు, అలాగే ఏసుక్రీస్తు లోక రక్షకుడికి మరణము లేదని పేర్కొన్నారు, ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరి సహోదరి మనులు, సంగీత సాహత్యాలతో ప్రత్యేక ప్రార్థనలు, పాటలు పాటలు పాడారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, విరవరపు రామనాథం, ఎర్ర సారయ్య, రమేష్ , గుల్లి కుమార్, సమ్మయ్య, గుల్లి పెద్ద మల్లయ్య, గుల్లి సతీష్, మోలుగురు మొగిలి, రాజేందర్, బర్నబా లతో మందిరంలోని మహిళా సహోదరీ సహోదరి మనులు చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## శాల పల్లె ఇందిరా నగర్ గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా గద్దల శ్రీధర్ నియామకం**



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ ఆధ్వర్యంలో మండలంలోని శాల పల్లె ఇందిరా నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గద్దల శ్రీధర్ ను నియమించినట్లు మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని నాపై నమ్మకంతో ప్రణవ్ బాబు నాకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతర కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తానని రెండు గ్రామాల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు కొనసాగుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు పుల్ల రాధా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉమాపతిరావు రవి బండారి సదానందం జయరాజ్ శివారెడ్డి స్వరూప విద్యాసాగర్ బిక్షపతి మహేందర్ శ్రీను అనిల్ నారాయణ రమేష్ దామోదర్ సంపత్ ఐలయ్య మొదలు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



**జమ్మికుంట,ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హై స్కూల్ క్రీడామైదానంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన హాకీ క్లబ్ అధ్యక్షుడుతోటరాజేంద్రప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమామహేశ్వర్ ని, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి సజ్జు ని క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్లో హాకీ క్రీడకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. హుజురాబాద్‌లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు మేము కృషి చేస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూసార శంకర్, వేముల రవికుమార్,ఆరెల్లి రమేష్, ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే రాజేష్, ఎస్ విక్రమ్, ఏం విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తోపాటు హాకీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ పుట్టిన రోజు సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సఫిల్ గూడా చౌరస్తా లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నారా చంద్రబాబు నాయుడు గారికి కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం కోఆర్డినేటర్లు వగ్గు చంద్ర శేఖర్ రావు, కరణం గోపి, పిట్ల రామకృష్ణ ముదిరాజ్ ,నాయకులు బిగుళ్ల శ్రీనివాస్, నర్సమ్మ, రమేష్, ఈశ్వర్ ,అచ్యుత చారి సుమన్ బాబు, భాస్కర చారి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.


# వేసవిలో ఆరోగ్యం కోసం తప్పకుండా తినాల్సిన పండ్లు ఇవే.. ఎందుకంటే?

పుచ్చకాయ: ఈ పండు సుమారు 91 శాతం వరకు నీటిని కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అంతేకాకుండా ఇందులో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది తక్కువ కాలరీలతో కూడిన ఆరోగ్యకరమైన పండు. శరీరానికి అవసరమైన పలు పోషకాలు ఇందులో లభిస్తాయి. ఇది విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియంకు మంచి మూలం. పుచ్చకాయ తినడం వల్ల వేడి వల్ల కలిగే అలసట తొలగిపోతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిని సలాడ్ లేదా జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు.

కర్బూజ: దాదాపు 90 శాతం వరకు నీటితో కూడిన ఈ పండు మంచి ఫైబర్ సోర్స్ కూడా. దీనిని తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగవుతుంది మరియు మరబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. పుచ్చకాయలో నీరు కూడా పుష్కలంగా ఉంటుంది. వేడిలో ఉపశమనం ఇస్తుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి లతో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని తాజాగా ఉంచుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వేడి వల్ల కలిగే చికాకును తగ్గిస్తుంది. దీన్ని ఉదయం అల్పాహారంలో తీసుకుంటే చాలా మంచిది.

పనసపండు: వేసవిలో మనకు విరివిగా దొరికే పండ్లలో పనసపండు ఒకటి. పనస పండులో సుమారు 76 శాతం వరకు నీరు ఉంటుంది. ఇది బీ–కాంప్లెక్స్ విటమిన్లకు మంచి మూలం. శక్తిని ఇస్తూ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇందులో విటమిన్– ఎ, సి, బి6 లతో పాటు థియామిన్, రిబోఫ్లావిన్, నియాసిన్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, సోడియం, జింక్, ఫైబర్ ను సమృద్ధిగా కలిగి ఉంది.

జామకాయ: ఇందులో 80 శాతం వరకు నీరు ఉంటుంది. అదేవిధంగా కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలూ ఇందులో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి ఉత్తమ ఆరోగ్యాన్ని అందించడంలో సహాయపడతాయి. జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు చేసే మేలు అంతా ఇంతా కదు. ఈ కాయలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. పైగా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి.



నారింజ: నారింజ రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు.. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి కూడా సమృద్ధిగా ఉంటుంది. వేసవిలో దీన్ని తీసుకోవడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా అలసట, నీరసం కూడా తొలగిపోతుంది. నారింజ రసం తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. నిర్జలీకరణం కూడా జరగదు.

# పోషకాలమయం కొబ్బరినూనె జుట్టుకే కాదు..

## ఆరోగ్యానికి ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా?



కొబ్బరి నూనె చర్మానికి సహజమైన తేమను అందిస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీ స్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. ఇందులో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు కూడా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలతో చర్మంపై ఉండే సమస్యలను తగ్గిస్తాయి. కొబ్బరి నూనె వాడకంతో చర్మ సంబంధిత సమస్యలు దాదాపుగా అంతమవుతాయి.
కేశ సంరక్షణకు మాత్రమే కాకుండా, కొబ్బరినూనెను వాడటం ద్వారా దంతాలు, చిగుళ్ల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చు. కొబ్బరి నూనెలోని మీడియం చెయిన్ ఫ్యా టీ యాసిడ్లు గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలపై చక్కటి ప్రభావాన్ని చూపిస్తాయి. ఇవి శరీరాన్ని సజీవంగా ఉంచే పోషకాలు కావడంతో, రోజువారీ ఆరోగ్య సంరక్షణలో భాగంగా తప్పక వినియోగించవలసిన అంశంగా చెప్పవచ్చు.

ప్రతి రోజు రాత్రి నిద్రకు ముందు ఒక టీ స్పూన్ కొబ్బరినూనె తీసుకుంటే ఇది సహజ విరేచన చర్యగా పనిచేస్తుంది. తద్వారా సుఖ విరేచనమవుతుంది. జీర్ణాశయంలో ఉన్న వ్యర్థ పదార్థాలు, విషతత్వాలు బయటకు వెళ్లిపోతాయి. పెద్దపేగు శుభ్రంగా మారుతుంది. మలబద్ధక సమస్య తగ్గుతుంది. అలాగే కొబ్బరినూనె జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక వరంగా చెప్పవచ్చు. ఇందులో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు శరీర మెటాబాలిజాన్ని వేగవంతం చేస్తాయి. దీని వల్ల శరీరంలో అదనంగా నిల్వ ఉండే క్యాలరీలు ఖర్చువుతూ, కొవ్వు కరిగిపోతుంది. చర్మం నుంచి జీర్ణవ్యవస్థ దాకా, జుట్టు నుంచి గుండె ఆరోగ్య దాకా అన్ని దశల్లో ఇది అద్భుత ఫలితాలిచ్చే ఔషధ గుణాలు కలిగిన సహజ సంపదగా నిపుణులు చెబుతున్నారు.

కొబ్బరి నూనె వాడకంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు దరిచేరవు. ఇందులో ఉండే అన్ శాచురేటెడ్ కొవ్వులు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# నల్లగా ఉన్నాయి కదా అని తీసి పారేయకండి..

## బెనిఫిట్స్ తెలిస్తే షాకవుతారు!


నల్ల మిరియాలను "సుగంధ ద్రవ్యాల రాజు" అని కూడా పిలుస్తారు. ఇది ఆహార రుచిని పెంచడానికి మసాలాగా ఉపయోగించడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నల్ల మిరియాలను వేల సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తున్నారు, ఇప్పుడు దీనికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు కూడా వెలుగులోకి వచ్చాయి.

నల్ల మిరియాలు ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తాయి? : నల్ల మిరియాల ప్రధాన ప్రయోజనాలు జీర్ణవ్యవస్థ నుండి రోగనిరోధక శక్తి, నిద్ర, చర్మం, జుట్టు, బరువు నియంత్రణ, చక్కెర నియంత్రణ వరకు ఉంటాయి. జీర్ణక్రియకు నల్ల మిరియాలు ఒక అద్భుతమైన నివారణగా పరిగణిస్తారు. ఆయుర్వేదంలో ఇది జీర్ణ అగ్నిని పెంచుతుందని అంటారు. నల్ల మిరియాలు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. అలాగే శరీరం నుండి గ్యాస్, అజీర్ణం, ఇతర కడుపు సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి. నిద్రపోయే ముందు నల్ల మిరియాలు తినడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.



ఆయుర్వేదంలో నల్ల మిరియాలను అద్భుతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా, ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది. నల్ల మిరియాలలో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరం లోపల పేరుకుపోయిన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీనితో పాటు, నల్ల మిరియాలు తినడం వల్ల వాపు తగ్గుతుంది. ఆర్థరైటిస్, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. నల్ల మిరియాలలో లభించే యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని ఉత్తేజపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, నల్ల మిరియాలు తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే, నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, మంచి నిద్రను ప్రేరేపిస్తుంది. బరువు తగ్గడానికి నల్ల మిరియాలు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించవచ్చు. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరంలోని కొవ్వును కాల్చే ప్రక్రియను పెంచుతుంది. నల్ల మిరియాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు బలంగా మరియు ఆరోగ్యంగా ఉంటుంది.
నల్ల మిరియాల ఆరోగ్య ప్రయోజనాల్లో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరం ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. డయాబెటిస్ రోగులు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. నల్ల మిరియాలు శ్వాసకోశ సమస్యలను కూడా తగ్గిస్తాయి. ఇది శ్లేష్మం తగ్గించడానికి, ఊపిరితిత్తులను క్లియర్ చేయడానికి సహాయపడుతుంది. ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి సమస్యలలో నల్ల మిరియాలు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, నల్ల మిరియాలు తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.
నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. నల్ల మిరియాలలో ఉండే క్రియాశీల సమ్మేళనం పైపెరిన్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని కొన్ని పరిశోధనలు చూపించాయి. ఇది అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి మానసిక అనారోగ్యాలలో ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. పైపెరిన్ తీసుకోవడం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. మెదడులో అల్జీమర్స్ వంటి పరిస్థితులతో ముడిపడి ఉన్న హానికరమైన ప్రోటీన్ల నిర్మాణాన్ని తగ్గిస్తుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# మునగాకుతో ఆ లోపాన్ని సరిచేయొచ్చట..



**మునగాకు, లేదా మోరింగా ఆకులను ఆరోగ్య ప్రయోజనాల గనిగా పిలుస్తారు. ఈ ఆకుకూరలను సాంప్రదాయ ఔషధంలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వీటి పాత్రపై ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. మునగాకు శక్తిని, రక్తప్రసరణను, హార్మోన్ల సమతుల్యతను పెంచడం ద్వారా** లైంగిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

మునగాకులోని పోషకాలు

మునగాకులు విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (జింక్, ఐరన్, కాల్షియం), మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి. ఈ పోషకాలు శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి మరియు ఒత్తిడిని తగ్గిస్తాయి, ఇవి లైంగిక ఆరోగ్యానికి కీలకం. జింక్, ముఖ్యంగా, పురుషులలో టెస్టోస్టెరాన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, అలాగే స్త్రీలలో హార్మోన్ల సమతుల్యతకు సహాయపడుతుంది.

లైంగిక ఆరోగ్యానికి ప్రయోజనాలు

శక్తి , స్టామినాకు: మునగాకులోని విటమిన్ %జ%, ఐరన్ రక్తప్రసరణను మెరుగుపరిచి, శారీరక శక్తిని పెంచుతాయి, ఇది లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది.
ఒత్తిడి తగ్గింపు: యాంటీఆక్సిడెంట్లు ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, మానసిక శాంతిని ప్రోత్సహిస్తాయి, ఇది లైంగిక ఆసక్తిని పెంచుతుంది.

హార్మోన్ల సమతుల్యత: మునగాకులోని పోషకాలు హార్మోన్ల అసమతుల్యతను సరిచేస్తాయి, ఇది పురుషులు మరియు స్త్రీలలో సంతానోత్పత్తి ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.

స్త్రీల సమస్యలకు చక్కని పరిష్కారం..
స్త్రీల ఆరోగ్య సమస్యలను సహజంగా పరిష్కరించే శక్తివంతమైన ఆహారంగా ఈ ఆకులకు పేరుంది. ఈ ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండి, రుతుక్రమ సమస్యలు, రక్తహీనత, హార్మోన్ల అసమతుల్యత, సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. సాంప్రదాయ ఆయుర్వేదంలో మునగాకు స్త్రీల శ్రేయస్సు కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.
నారింజ కంటే 7 రెట్లు మిన్న..
మునగాకులు విటమిన్లు ఎ, సి, ఇ, జింక్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియంతో నిండి ఉన్నాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడమే కాక, హార్మోన్ల సమతుల్యత, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. మునగాకులో నారింజ కంటే 7 రెట్లు ఎక్కువ విటమిన్ సి, పాల కంటే 4 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది, ఇవి స్త్రీల ఆరోగ్యానికి కీలకం.
ఎలా ఉపయోగించాలి?
మునగాకును కూరలు, సూప్‌లు, లేదా స్మూతీలలో చేర్చవచ్చు. రోజూ ఒక చిన్న గిన్నె మునగాకు కూర తినడం లేదా మునగాకు పొడిని ఆహారంలో కలపడం ద్వారా దాని ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, అధిక మోతాదులో తీసుకోవడం మానుకోవాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలి.
చిట్కాలు
తాజా మునగాకులను ఎంచుకోండి లేదా నాణ్యమైన మునగాకు పొడిని ఉపయోగించండి. మునగాకును అతిగా వండకుండా జాగ్రత్త వహించండి, ఎందుకంటే ఇది పోషకాలను కోల్పోయే అవకాశం ఉంది.
లైంగిక ఆరోగ్యం కోసం మునగాకుతో పాటు సమతుల ఆహారం మరియు వ్యాయామం కూడా ముఖ్యం.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభం రూ.18,835 కోట్లు

దిల్లీ: 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన రూ.17,622 కోట్ల నుంచి 6.8% పెరిగి రూ.18,835 కోట్లకు చేరింది. స్టాండలోన్ పద్ధతిలో రూ.17,616 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. కిందటేడాది ఇదే సమయంలో నమోదైన రూ.16,512 కోట్ల లాభంతో పోలిస్తే ఇది 6.6% పెరిగింది. మొత్తం ఆదాయం కూడా రూ.89,639 కోట్ల నుంచి పెరిగి రూ.89,488 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం 10.3 శాతం వరకు పెరిగి రూ.32,070 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ మార్జిన్ 3.5 శాతానికి పెరిగింది. స్థూల రుణాల్లో 5.4% వృద్ధి ఉంది. 2024-25లో పరిశ్రమ వృద్ధి అయిన 11% కంటే తక్కువగా రుణాల్లో వృద్ధి నమోదైనట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్‌ఓ) శ్రీనివాసన్ వైద్యనాథన్ తెలిపారు. 2025-26లో పరిశ్రమ వృద్ధికి తగ్గట్లుగానే రుణాల్లో వృద్ధిని నమోదు చేయాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇక డిపాజిట్లలో 15 శాతానికి పైగా వృద్ధి ఉందని అన్నారు. దీనివల్ల రుణ- డిపాజిట్ల నిష్పత్తి మార్చిలో 96 శాతానికి దిగివచ్చిందని అన్నారు. కిందటేడాది ఇదే సమయంలో ఇది 104 శాతంగా ఉందని తెలిపారు. 2026-27 నాటికి ఈ నిష్పత్తిని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్- హెచ్‌డీఎఫ్‌సీల విలీనానికి ముందున్న స్థాయికి (85-90%) తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
ఆ రెండు విభాగాల వృద్ధిపై ప్రభావం గృహ, కార్పొరేట్ రుణ విభాగంలో పోటీ సంస్థల నుంచి తక్కువ వడ్డీ రేట్ల ఒత్తిడి నెలకొనడంతో రుణాల వృద్ధిపై ప్రభావం పడుతోందని శ్రీనివాసన్ వైద్యనాథన్ తెలిపారు. ముఖ్యంగా ఈ పరిస్థితితో తమ గృహ రుణాల మంజూరుపై 20% ప్రభావం పడిందని చెప్పారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్




మొత్తం రుణ పుస్తక విలువలో గృహ రుణాల వాటానే 30 శాతంగా ఉంటుంది. పోటీ సంస్థలు అత్యంత తక్కువగా 8.1- 8.2 శాతం వడ్డీ రేట్లకే రుణాలను అందిస్తున్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. ఈ పరిణామం తమపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుండటంతో.. రుణ వడ్డీ రేట్ల నిర్ణయం విషయంలో చాలా అప్రమత్తంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రిటెయిల్ రుణాల విభాగంలో అధిక వృద్ధికి అవకాశాలు ఉన్నట్లుగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో దాదాపు 700 జిల్లాలకు తమ కార్యకలాపాలను విస్తరించినట్లు చెప్పారు.

సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఇతర ఆదాయం రూ.12,030 కోట్లుగా ఉంది. ఏడాదిక్రితం ఇదే సమయంతో పోలిస్తే ఇది తక్కువే. అయితే ఆ సమయంలో అనుబంధ సంస్థ విక్రయం వల్ల ఇతర ఆదాయం ఎక్కువగా నమోదైంది.
స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.42 శాతం నుంచి 1.33 శాతానికి మెరుగయ్యింది. 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ గల ఒక్కో షేరుకు రూ.22 (2,200%) డివిడెండును బోర్డు సిఫారసు చేసింది. అనుబంధ సంస్థల విషయానికొస్తే.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ నికర లాభం రూ.2,180 కోట్లుగా నమోదైంది. జనవరి-మార్చిలో జీవిత బీమా విభాగ లాభం రూ.410 కోట్ల నుంచి రూ.480 కోట్లకు పెరిగింది. జనరల్ ఇన్సూరెన్స్ బీమా విభాగ లాభం రూ.70 కోట్లు కాగా.. అసెట్ మేనేజ్‌మెంట్ వ్యాపార విభాగ లాభం రూ.540 కోట్ల నుంచి రూ.640 కోట్లకు పెరిగింది.

నినాదం మార్కెట్

## ఉక్కు, అల్యూమినియం పరిశ్రమకు ఇబ్బందే!

దిల్లీ: సెయిల్ తర్వాత అతి పెద్ద ఉక్కు తయారీ సంస్థ యార్సెలర్ మిత్తల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఇండియా కూడా అమెరికా టారిఫ్‌లపై ఆందోళన వ్యక్తం చేసింది. దేశీయ పరిశ్రమపై అమెరికా పాలనా విభాగం సుంకాలు విధించాలని తీసుకున్న నిర్ణయం ప్రభావం చూపుతుందని పేర్కొంది. 'దేశీయ ఉక్కు పరిశ్రమకు రక్షణవాదం అవసరం. భారతీయ విపణి దిగుమతి ఉక్కుపై ఆసక్తిగా లేద'ని ఏఎంఎన్ఎస్ ఇండియా డైరెక్టర్, ఉపాధ్యక్షుడు (సేల్స్ అండ్ మార్కెటింగ్) రంజన్ ధర్ వెల్లడించారు. దేశీయ ఉక్కు, అల్యూమినియం పరిశ్రమపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో రంజన్ తాజాగా స్పందించారు. గతంలో సెయిల్ ఛైర్మన్ అమరేంద్రూ ప్రకాశ్ కూడా అమెరికా అధిక సుంకాల విధింపుపై మాట్లాడుతూ.. 'అమెరికాకు ఉక్కు, అల్యూమినియం ఎగుమతి చేస్తున్న దేశాలు అధిక సుంకాల ప్రభావంతో భారత్‌కు ఎగుమతి చేయడం మొదలుపెడితే ఇక్కడి పరిశ్రమకు ఇబ్బందులు కలుగుతాయ'ని తెలిపారు. ప్రపంచంలోనే ఉక్కు ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా ఉన్న చైనా, అమెరికాకు ఎక్కువగా ఎగుమతి చేస్తుంటుందని, అక్కడకు ఎగుమతులు తగ్గితే ఆ ఉత్పత్తిని మరో చోటకు పంపించాల్సి ఉంటుందని రంజన్ ధర్ తెలిపారు. 2024-25లో భారత్‌కు చైనా నుంచి ఉక్కు ఎగుమతులు బాగా పెరిగాయి. చైనా 1 బిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసింది. అక్కడ వినియోగం ఉత్పత్తికి తగ్గట్లు లేకపోవడంతో 110 మిలియన్ టన్నుల ఉక్కును ఎగుమతి చేసింది. టాటా స్టీల్ అధికారిని టారిఫ్‌ల గురించి ఇటీవల ప్రశ్నించగా, పరిస్థితిని అంచనా వేస్తున్నామని, దీనిపై స్పందించడం ముందస్తు చర్య అవుతుందని పేర్కొన్నారు.

# ఎన్‌ఎస్‌ఈలో కొత్త 84 లక్షల డీమ్యాట్ ఖాతాలు

భారత స్టాక్ మార్కెట్లలో కొత్త ఇన్వెస్టర్లు గణనీయంగా చేరుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేపిటల్ మార్కెట్లలో లక్షలాది మంది కొత్త రిటైల్ పెట్టుబడిదారులు వచ్చారు. ఈ సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ)లో 84 లక్షలకు పైగా కొత్త యాక్టివ్ డీమ్యాట్ ఖాతాలు వచ్చాయి. ఏడాది ప్రాతిపదికన ఇది 20.5 శాతం ఎక్కువ, ఫలితంగా ఎన్ఎస్ఈలో మొత్తం యాక్టివ్ డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య 4.92 కోట్లకు చేరుకుంది. ఈ స్థాయిలో పెరుగుదలలో ప్రధానంగా డిజిటల్ బ్రోకరేజీ కంపెనీలు గ్రో, ఏంజెల్ వన్ 57 శాతం వాటాను సొంతం చేసుకున్నాయి. అత్యధికంగా 34 లక్షల కొత్త అకౌంట్లతో గ్రో సింగిల్-లార్జెస్ట్ బ్రోకరేజ్ కంపెనీగా నిలిచింది. ఈ కంపెనీ యాక్టివ్ క్లయింట్ బేస్ గతేడాది మార్చిలో 95 లక్షలు ఉండగా, ఈ ఏడాది మార్చి నాటికి 36 శాతం వృద్ధితో 1.29 కోట్లకు పెరిగింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, ఇదే సమయంలో గ్రో మార్కెట్ వాటా 23.28 శాతం నుంచి 26.26 శాతానికి పెరిగింది. ఏంజెల్ వన్ కొత్తగా 14.6 లక్షల డీమ్యాట్ ఖాతాలను కొత్తగా చేర్చుకోగా, యాక్టివ్ యూజర్ బేస్ 75.7 లక్షలకు చేరుకుంది. కంపెనీ మార్కెట్ వాటా 15.38 శాతానికి పెరిగింది. కొత్తగా ఎన్ఎస్ఈలో యాడ్ అయిన డీమ్యాట్ అకౌంట్లలో ఈ రెండు కంపెనీల వాటాయే 48.6 లక్షలుగా ఉంది. ఇవి కాకుండా జెరోధా 5.8 లక్షల కొత్త డీమ్యాట్ ఖాతాలను పొందింది. ప్రధానంగా టైర్-2, టైర్-3, టైర్-4 వంటి పట్టణాల నుంచి ఎక్కువ సంఖ్యలో పెట్టుబడిదారులు




చేడుతున్నారని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు.

## నేటి నుండి రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

### -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నీయాజ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** రాజీవ్ యువ వికాసం కింద వివిధ యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు నేటి నుం డి(21/04/2025) మున్సిపల్ కార్యాలయం లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమి షనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం నుండి 25 వ తేదీ వ రకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు 21 న ఉదయం 11.00 గ "లకు యూనియన్ బ్యాంక్, మధ్యాహ్నం ఒంటిగంటకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్, 22 న, మధ్యాహ్నం హెచ్. డి. ఎఫ్. సి. బ్యాంక్,23 న ఎస్. బి. ఐ. ( పూసాల ) 24.25 తేదీలలో ఎస్.బి. ఐ. మెయిన్ బ్రాంచ్, రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధి దారులకు ఇంటర్వ్యూలు కలవని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఉదయం కే డి సి సి బ్యాంక్ యూ నియన్ బ్యాంక్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, 23 న ఎస్ బి ఐ పూసాల, 24,25 ఎస్బిఐ మెయిన్ బ్రాం చ్ లకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయంలో నిర్దేశించిన బ్యాంకు లు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## అదుపు తప్పి లారీ బోల్తా




**మంథని ఏప్రిల్ 20 ( నినాదం న్యూస్):** అదుపుతప్పి లారీ బోల్తాపడిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడే డు మానేర్ వాగుపై తాత్కాలి కంగా వేసిన మట్టి రోడ్డు వద్ద లారీ అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, వాహనదారులు తెలిపిన వివరాల మేరకు.. తెల్లవారుజామున ఉదయం నాలుగు గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నుండి ఉనకలోడుతో వస్తున్న కంటైనర్ లారీ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వాగులో వేసిన మట్టి రోడ్డు మీదుగా పెద్దపల్లికి వెళ్తున్న 07 యుఎఫ్ 0975 నెంబర్ గల కంటైనర్ లారీ ఓడేడు మానేరు వాగు మట్టి రోడ్డు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. అందులో ఉన్న డ్రైవర్, క్లీనర్ తోపాటు లేబర్లుకు ఎలాంటి గాయాలు కాలేదు. మానేరు వాగులో పడ్డ ఉనుక లారీని రెండు క్రేన్లను సహాయం తో అదుపుతప్పి పడ్డ లారీని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



**గోదావరిఖని ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** రామగుండం పారిశ్రామిక ప్రాంత గౌడ కుల బంధువుల దైవం రేణుక ఎల్లమ్మ తల్లీ, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ముందుగా ఆదివారం పోచమ్మ బోనం, పట్నం వేయడం జరిగినది. ఈరోజు డప్పు సప్పుల తోటి డీజే బ్యాండ్లతోటి వందల సంఖ్యలో బోనం తీయడం జరిగినది. ఈకార్యక్రమంలో గౌడ కుల బంధువులందరూ పాల్గొనడం జరిగినది. 48 వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, బొట్టు శ్రీనివాస్ గౌడ్ బిందె నాగభూషణం గౌడ్ రామ్మూర్తి గౌడ్, నాగుల సురేందర్ గౌడ్ సంపత్ గౌడ్ యాదగిరి గౌడ్ బాలరాజు గౌడ్ తాడూరి మురళి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ బుర్ర రాజయ్య గౌడ్ ఐరేని ప్రవీణ్ గౌడ్, దిలీప్ గౌడ్ సింగం మమత గౌడ్ అమృత రాజు ఫంక్షన్ హాల్ కోటేష్ గౌడ్ గారు తదితరులు పాల్గొనడం జరిగినది.

## బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 20 (నినాదం న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సుల్తానాబాద్ మీదుగా ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళు ుండగా పూసాలచౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికి సాలువతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు చౌద రి మహేందర్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కందు నూరి కుమార్, కామణి రాజేంద్రప్ర సాద్, రఘు పతి రావు, గుడ్ల వెంకటేష్, కొల్లూరి సంతోష్, సతీ ష్, బుర్ర సతీష్, ఇల్లందుల ఎల్లయ్య, గజ బీంకార్ పవన్, పల్లె తిరుపతి, సృజన్ తదితరులు పాల్గొ న్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**మంథని ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం లోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన కేడిసిసి డైరెక్టర్ అల్లం గోవర్ధన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ యువ నాయకులు దుద్దిల్ల శ్రీనుబాబు ఆదివారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నారోజు సత్యనారాయణ వనమాల ల కూతురు వివాహం ఇటీవల జరగగా వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పి టిసి చొప్పరి సదానందం, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు దొడ్డ బాలాజీ, అల్లం కుమార స్వామి,మద్దెల రాజయ్య, వినీత్, జక్కుల సాయి, ప్రసాద్, సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం రంగనాయక స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివ పార్వతులను ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాతృమూర్తి సిర్పూర్ మాజీ శాసన సభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురాతన ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్లానింగ్ కమిటీ బోర్డు మెంబర్ కోంద్ర మనోహర్ గౌడ్, మాజీ సర్పంచీలు మోహన్, వసీ ఉల్లఖాన్, రాకేష్, మెస్రం రాజారాం, సింగిల్ విండో డైరెక్టర్ తేలే బాపు, సామల తిరుపతి, ఉమ్మెర బాలకృష్ణ, మాజీ ఉప సర్పంచీలు సంతోష్, తిరుపతి, మహేష్, బెనికి శ్యామ్ సుందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

- కలెక్టర్ కుమార్ దీపక్
- కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
- మహిళ క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**చెన్నూర్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను ప్రవేశపెట్టిందని, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశి ల్దార్ మల్లికార్జున్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవ కాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరు గుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించి నా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిం చడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధం గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీక రించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబం ధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీ కరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా క్యాంటీన్ ను ప్రారంభిం చారు.

## పునరుత్థాన ఆరాధనలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని టౌన్ ఏప్రిల్ -20 (నినాదం న్యూస్) :** క్రైస్తవుల పర్వదినం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఆదివారం మంథని పట్టణంలోని ఎరుకలగూ డంలో గల బెతేల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో జరిగిన యేసుక్రీస్తు పునరుత్తాన ఆరాధన కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని క్రైస్తవులందరికీ ఈస్టర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణాన్ని జయించిన యేసు క్రీస్తును ఆరాధించడం ఎంతో అదృష్టం అని ఆయన బోధనలు మానవాళికి ప్రేమ,శాంతి మార్గం చూపాయని అతని అనుగ్రహం అందరి పై ఉండాలని ఆశిస్తూన్నామన్నారు. యేసుక్రీస్తు అందరిని ఒకే విధంగా చూశారని అదే మార్గంలో మేము కూడా మంథని నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరినీ సమానంగా చూస్తామని ఆప్రభు చూపిన మార్గంలో నడుచు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాస్టర్ గౌరవాధ్యక్షులు ఎలిసా, ఎంసిపిఎఫ్ అధ్యక్షులు ఐతు డేవిడ్, ఐతు లూకా, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ – సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ నాయకులు , అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## వైకుంఠపతి ఆశయ సాధన కోసం కృషి చేయాలి






### స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, గుణపతి

**సుల్తానాబాద్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** సుదీర్ఘ తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ప్రత్యే క శైలిని కనబరచుకొని రాష్ట్రంలో ఎక్కడ లేని వి ధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరంతర రిలే నిరాహార దీక్షలు కొనసాగించిన తెలంగాణ పోరాట ఉద్యమ కారుడు పారుపల్లి వైకుంఠపతి ఆశయ సాధన కో సం ప్రతి ఒక్కరు పాటుపడాలని స్పోర్ట్స్ క్లబ్ అ ధ్యక్షులు రవీందర్, పారుపల్లి గుణపతి తిప్పా ర పు దయాకర్ ఆరేపల్లి ఇలా రావు అన్నారు. ఆది వారం పారుపల్లి వైకుంటపతి 9వ వర్ధంతి కార్యక్ర మాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వైకుంట పతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభు త్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారుపల్లి వైకుంటపతి సుశిక్షితుడైన కార్యకర్త నుండి నాయ కునిగా ఎదిగిన గొప్ప నేత అని కొనియాడారు. తె లంగాణ ఉద్యమంలో ఎక్కడ ఎప్పుడు లేని విధం గా పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగించి అన్ని వర్గాలను భా గస్వామ్యం చేసిన గొప్ప తెలంగాణ వాది అని కొ నియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా వైకుంఠపతి ఎన్నో ఉద్యమాలు చేసి ఆదర్శంగా ని లిచారని అలాంటి వ్యక్తి జయంతి వర్ధంతి కార్య క్రమాలను చేసి స్మరించుకోవడం అవసరమని వై కుంఠపతి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పా టుపడాలని సూచించారు. ఎలాంటి ఆడంబ రా లు లేకుండా అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేసిన ఏకైక వ్యక్తి పారుపల్లి వైకుం టపతి అని కొనియాడారు. వైకుంఠపతి తన రాజ కీయ జీవితంలో ఎంతోమందిని రాజకీయంగా ఎదుగుదలకు కృషిచేసిన గొప్ప నేతగా వారు అ భివర్ణించారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి వై కుంటపతి అభిమానులు బండ ఓదెలు, జాపతి రాజిరెడ్డి, గెల్లు శ్రీనివాస్, బైరగోని ప్రభాకర్ గౌడ్, తిప్పారపు దయాకర్, ఆరెపల్లి ఇలా రావు, తోట వెంకటేష్, ఆరేపల్లి సరేష్, నరేందర్, శ్రీనివాస్, మియాపురం శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ లక్ష్యం

- మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ధ్యేయం
- స్కూల్ డ్రెస్ ల తయారీ లను మహిళా సంఘాలకే
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**ఎలిగేడు(సుల్తానాబాద్) ఏప్రిల్ 20(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలను బలో పేతం చేసి వారిని కోటేశ్వరులుగా చేయడమే సీ ఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, స్కూల్ డ్రెస్సుల తయారీలను మహిళా సంఘాలకే అప్ప చెప్పిన ఘనత కాంగ్రెస్కు దక్కిందని పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నా రు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట లో ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి స్కూల్ డ్రెస్ టైల రింగ్ కేంద్రాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవిజయ రమ ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించా రు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు గా చేయడానికి రాబోయే రోజులలో మహిళా సం ఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు నడిపించే విధంగా చర్యలు చేపట్టనున్న ట్లు తెలిపారు. అంతేకాకుండా స్కూల్ డ్రెస్సుల తయారీని మహిళా సంఘాలకే అప్పజెప్పామని, తద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే విజ య విజయ రమణారావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు తో పాటు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియా బేతేల్ దర్శన సంఘం లో ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చ్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పాస్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ..ఈ పండుగ యేసుక్రీస్తు సిలువ మరణం పొందిన తర్వాత తిరిగి మూడవరోజు పునరుత్థాన దినముగా జరుపుకుంటారని తెలిపారు. ఇది క్రైస్తవ విశ్వాసంలో కీలకమైన రోజు అని పేర్కొన్నారు.

## ప్రజావాణి రద్దు

**పెద్దపల్లి, ఏప్రిల్ 20(నినాదం):** పెద్దపల్లి కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగా హన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



**మంథని ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** మంథని అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఆదివారం అగ్నిమాపక కేంద్రాధికారి శివశంకర వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజలకు అగ్ని ప్రమాదాల పైన అవగాహన కల్పించారు. విధి నిర్వహణ నుండి ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి మంథని అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక అధికారులు నివాళులర్పించి మౌనం పాటించారు. ప్రజలంతా అగ్ని ప్రమాదాల పైన జాగ్రత్తగా ఉండాలని అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ లు సదానందం, దేవేందర్ తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న శ్రీనుబాబు



**మంథని ఏప్రిల్ 20( నినాదం న్యూస్):** మంథని నియోజక వర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం లింగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణ కర్తలు మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, సాయి శ్రీనివాసరావు విగ్రహ దాత తాళ్ల శేఖర్ శ్రీను బాబు ను సన్మానించారు. పోచమ్మ తల్లి దీవెనలతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ క్షేమంగా, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో కలకాలం ఉండాలని శీను బాబు ఆకాంక్షించారు. ఆయన వెంట అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్)**:హాజీపూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళాలు రాష్ట్రంలో కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వం లక్ష్మమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారిని మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం । తెలంగాణ
21 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

# వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** వేసవిలో ప్రజల దహతి తీర్చేందుకుగాను చలివేంద్రాలు ఎంతగానో దోహదప డతాయని ఈ తరుణంలో వాటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సురేష్ సేవా సమితి వారి చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో 2001వ సంవత్సరం లో మొదలైన చలివేంద్రం ఇప్పటికీ ప్రతి వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తితో నిస్వార్థంగా చేసే సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని నార్ల సురేష్ సేవా సమితి వారు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఉత్తమ సేవరత్న అవార్డు గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నార్ల సురేష్ మాట్లాడుతూ చలివేంద్ర కార్యక్రమం ఈ సంవత్సరంతో 25 వసంతాల శుభ సందర్భంలో సూర్య భగవానుని పూజ అన్న ప్రసాద వితరణ నాయకులకు మేమెంటోస్ అందజేశామన్నారు. మనం సంపాదించిన సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే తద్వారా సమాజం సుఖశాంతులతో విరాజిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, పవన్, సురేష్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

# నడక ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది

- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శారీరక శ్రమ తగ్గడంతో చాలా మందిలో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని, దీంతో అనారోగ్యం బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని నడక ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ లో అవంతిక కన్స్ట్రక్షన్?, ఇగ్నైట్ కళశాల వారు సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ వారి ఆధ్వ ర్యంలో ఆదివారం 2వ ఎడిషన్ మియాపూర్ రన్ 5కే, 10కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవంతిక కన్స్ట్రక్షన్?, ఇగ్నైట్ కళశాల వారు సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ ఎడిషన్ మియాపూర్ 5కే, 10కే రన్ నిర్వహించడం చాలా అభినందనియం అని అన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరమని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుందని, ఎంతో మందికి స్ఫూర్తి గా నిలుస్తుందని అన్నారు. వృద్ధులు, యువత, చిన్న పిల్లలు పాల్గొనడం ఎంతో ఆనందయాకం అని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం, ప్రశాంతత చేకూరు తుందని, మారిన జీవన శైలిలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలని, ఈ రన్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, ఇది ఒక మంచి శుభపరిణామం అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అవంతిక కన్స్ట్రక్షన్ అధినేత, శ్రీనివాస్ రెడ్డి, ఇగ్నైట్ కళశాల చైర్మన్ రమేష్, కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అధైర్యం వద్దు.. తడిసిన ప్రతి గింజను కొంటాం

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కురిసిన అకాల వర్షానికి పెద్దమందడి, ఖిల్లా ఘణపురం, ఇతర మండలాల్లోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుల కుటుంబాల్లో ఆనందం

- **రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
- **ఎక్కడ ఇబ్బందులు వచ్చినా వెంటనే తెలపండి**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాలతో రైతుల కుటుంబాలలో ఆనందం వెల్లి విరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సి. హెచ్ విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం కనుకుల, రామునిపల్లి, రేగడి మద్దికుంట, అల్లి పూర్ గ్రామా లలో కనుకుల, సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐకెపి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని సమాజంలో రైతుల కు కూడా గౌరవం పెరిగిందని అన్నారు.తాను ఎ మ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ధాన్యం ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని అ న్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ ,రై తు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ ప థకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కనుకుల, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజ మ ల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, సీఈఓ బొంగోని శం కర్, సతీష్ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటి సి లు,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నెక్ట్స్ సినిమాలో నా పాత్ర సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది

**- హాట్ యాంకర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్**



తెలుగు ఇండస్ట్రీలో హాట్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వారిలో అనసూయ భరద్వాజ్ ఒకరు. జబర్దస్త్ షోతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. తర్వాత బుల్లితెర నుంచి వెండితెరకు ఎంట్రీ ఇచ్చింది. ఇక రామ్ చరణ్ 'రంగస్థలం'లో రంగమ్మత్త క్యారెక్టర్‌లో లీనమైపోయి యాక్టింగ్ పరంగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. దీంతో వరుస ఆఫర్లు అందుకుంటూ సినీ రంగంలో కూడా తనకంటూ స్పెషల్ ఈమేజ్ క్రియేట్ చేసుకుని దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే ఇటీవల 'పుష్ప' 'పుష్ప-2')లో దాక్షాయణిగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మరోసారి తన యాక్టింగ్ స్కిల్స్‌తో అందరిని కట్టిపడేసింది. ప్రజెంట్ సినిమాలు, టీవీ షోలతో బిజీ లైఫ్ లీడ్ చేస్తున్న అను బేబీ.. సోషల్ మీడియాలో కూడా తన అందాలతో రచ్చ చేస్తుంది. ట్రెండీ ఫొటో షూట్‌లతో రెచ్చిపోతూ నెటిజన్లకు గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న ఈ యాంకరమ్మ.. తన నెక్ట్స్ సినిమాపై హింట్ ఇచ్చింది. రంగమ్మత్త, దాక్షాయణిగా ట్రెండ్ సెట్ చేసిన మీ నెక్ట్స్ ఫిలిమ్స్ ఏంటీ అని యాంకర్స్ ప్రశ్నించగా.. 'కొన్ని సినిమాలు అయితే సైన్ చేశాను. వాటిలో నేను డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తాను. నేను చేసిన సినిమాల్లో అనసూయ అనగానే ఆడియన్స్‌కు నా క్యారెక్టరే గుర్తుకు రావాలని ప్లాన్ చేసుకున్నాను. అలాంటి చిత్రాలే చేస్తున్నాను. ఖచ్చితంగా మీరు ఎంటర్‌టైన్‌తో పాటు సర్‌ప్రైజ్ కూడా అవుతారు' అంటూ చెప్పుకొచ్చింది.

# తప్పిపోయాను అంటూ మెగా బ్యూటీ పోస్ట్



'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా మనందరికీ సుపరిచితమే. తన అందం, అభినయంతో కుర్రాళ్లను ఫిదా చేసింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'జోరు' 'జిల్' 'బెంగాల్ టైగర్' 'శివం' 'సుప్రీమ్' 'హైపర్', 'జై లవకుశ' 'రాజా ది గ్రేట్' వంటి సినిమాల్లో నటించి మంచి పాపులారిటీ సంపాదించుకున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన తెలుసు కదా మూవీలో నటిస్తోంది. అలాగే బాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేస్తుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం సినిమాలనే కాకుండా వెబ్ సిరీస్‌లోనూ నటిస్తూ మెప్పిస్తోంది ఈ అమ్మడు. అలా ఓ పక్కా సినిమాలతో ఫుల్ బిజీ ఉన్నప్పటికీ మరో పక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో హీట్ పుట్టించడంతో పాటు ఫ్యాన్స్ ఫాలోయింగ్ కూడా పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రాశి ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో వాటర్‌లో హాట్ షో చేసింది. అంతే కాకుండా ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలతో పిచ్చెక్కిస్తుంది. ఇక ఈ పిక్స్‌కు తప్పిపోయాను.. కానీ కొనుగొనడానికి సిద్ధంగా లేను అని రాసుకొచ్చింది.

# ఆమె నన్ను అంత మాట అనడంతో షాకయ్యాను..



ఒకప్పటి స్టార్ హీరోయిన్ సిమ్రాన్ కోలీవుడ్, టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. నాగార్జున చిరంజీవి బాలకృష్ణ ,శ్రీకాంత్ వంటి వారితో నటించి ఎన్నో హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. ఇక ఏడాది పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె ఇటీవల 'శబ్దం' చిత్రంతో ప్రేక్షకులను అలరించింది. తాజాగా, ఓ అవార్డు వేడుకల్లో పాల్గొన్న సిమ్రాన్ తనకు ఎదురైన ఓ అనుభవాన్ని పంచుకుంది. "నేను గతంలో ఓ నటికి నటించిన సినిమా చూసి మెసేజ్ చేశాను. అమె రోల్‌ను చూసి నేను సర్‌ప్రైజ్ అయ్యానని మెచ్చుకున్నాను. దానికి ఆమె వెంటనే రిప్లై ఇచ్చింది. అంటీ రోల్స్ చేయడం కంటే ఇది ఎంతో బెటర్ అని చెప్పింది. నిజానికి ఆమె పంపిన మెసేజ్ చూసిన నేను షాక్ అయ్యాను. అలాంటి మెసేజ్‌ను పెడుతుందని ఊహించలేదు. ఆ తర్వాత సైలెంట్‌గా ఉన్నాను. కానీ దానికి ఇప్పుడు సమాధానం చెప్పాలనుకుంటున్నాను. పనికిమాలిన డబ్బా రోల్స్ నటించడం కంటే ఆంటీ, అమ్మ పాత్రలు నటించడం బెటర్ అని నేను భావిస్తున్నా. మనం ఏ పని చేసినా కాన్ఫిడెంట్‌గా ముందుకు సాగాలి. మనపై మనం నమ్మకం ఉంచినప్పుడే వర్క్ కూడా అనుకున్న విధంగా చేయగలుగుతాం. కాబట్టి దేనిని చులకనగా చూడకూడని నా అభిప్రాయం" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక సిమ్రాన్ ఇదంతా లైలా గురించే చెప్పిందని నెట్టింట చర్చలు జరుగుతున్నాయి.

# మగవారిని ఉద్దేశించి కామెంట్స్ చేసిన జాన్వీ కపూర్



అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఇక ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఇక మొదటి మూవీనే బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో జాన్వీకి తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటూ జాన్వీ టాలీవుడ్ ఇండస్ట్రీలో రాణిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చిబాబు సనా కాంబోలో రాబోతున్న 'పెద్ది'లో జాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోన్న ఈ సినిమాలోంచి విడుదలైన పోస్టర్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేశాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ కపూర్ మగవారిని ఉద్దేశించి సెన్సేషనల్ కామెంట్స్ చేసింది. "నాకు పీరియడ్స్ వచ్చిన సమయంలో విపరీతమైన మూడు స్వింగ్స్ వస్తాయి. నా మాట తీరును భట్టి నేను పీరియడ్స్‌లో ఉన్నాను అని ఎదుటి వారికి అర్థం అయిపోతుంది. నేను చిరుకుగా కనిపించేసరికి నీకు ఇది ఆ సమయమా అని అడుగుతారు. అలా అడిగే విధానం వల్ల ఒక్కోసారి బాధను కలిగిస్తోంది. కొందరు నా నెలసరి నొప్పి అనేది చాలా చిన్న విషయంగా పరిగణిస్తూ వ్యగ్యంగా మాట్లాడుతారు. కానీ కొందరు మాత్రం అర్థం చేసుకుని మనకు ప్రశాంతత కలిగేలా ప్రవర్తిస్తారు. రెస్ట్ తీసుకోమని చెప్తారు. అయితే పీరియడ్ నొప్పి అనుభవించేవారికి మాత్రమే తెలుస్తోంది. ఈ సమయంలో మహిళలు పడే బాధను, ఈ మానసిక స్థితిని అబ్బాయిలు ఒక్క నిమిషం కూడా భరించలేరని కచ్చితంగా చెప్పగలను, ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణుయుద్ధాలే జరిగేవి కావచ్చు" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జాన్వీ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న స్త్రీలు ఆమె ధైర్యాన్ని మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# శివాజీపై స్టార్ డైరెక్టర్ ప్రశంసలు



తెలుగు సినిమా పరిశ్రమలో తన నటనా ప్రతిభతో ప్రేక్షకుల మనసులను ఆకర్షిస్తున్నారు శివాజీ ఇటీవల విడుదలైన 'కోర్ట్' సినిమాతో మరోసారి తన నటనా సత్తాను చాటాడు.. నాని నిర్మాతగా, ప్రియదర్శి, రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద సత్తా చాటింది. అలాగే ఇటీవలే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చి.. ప్రజెంట్ టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతుంది. ఈ సినిమాలో శివాజీ పాత్ర అత్యంత కీలకమైనది కాగా, ఆయన నటనలోని సహజత్వం, భావోద్వేగ ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో సోషల్ మీడియాలో శివాజీ నటనకు ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా స్టార్ డైరెక్టర్ సుకుమార్ కూడా 'కోర్ట్' సినిమాను వీక్షించి, శివాజీ నటనకు ఫిదా అయ్యారు. దీంతో శివాజీని కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ కాగా.. నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'కోర్ట్' సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన శివాజీ, ప్రస్తుతం బిజీ షెడ్యూల్‌తో ఉన్నారు. ఈ సినిమాలో శివాజీ పాత్ర అత్యంత కీలకమైనది కాగా, ఆయన నటనలోని సహజత్వం, భావోద్వేగ ప్రదర్శన ప్రేక్షకులను కట్టిపడేసింది.ఆయన 'దండోరా' అనే సినిమాలో నటిస్తున్నారు. అంతేకాకుండా, తన సొంత నిర్మాణంలో తాను హీరోగా లయ హీరోయిన్‌గా ఒక సినిమాను కూడా రూపొందిస్తున్నారు. నటుడిగా, నిర్మాతగా రెండు విభాగాల్లోనూ తన ప్రతిభను చాటుకోవడం శివాజీ విశేషం.

# తెలుగులో మోహన్ లాల్ 'తుడరుమ్'..



మలయాళ స్టార్ మోహన్ లాల్ నటిస్తున్న వరుస చిత్రాల్లో 'తుడరుమ్' ఒకటి. తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శోభన హీరోయిన్‌గా నటిస్తుంది. ఇందులో మోహన్ లాల్ టాక్సీ డ్రైవర్ పాత్రలో కనిపించనున్నాడు. దీనిని భారీ బడ్జెట్‌తో ఎమ్. రంజిత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇప్పటికే పూర్తి అయిందని తెలుస్తుండగా.. జనవరిలో రిలీజ్ కావాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల చేత వాయిదా పడింది. అయితే.. మరోసారి 'తుడరుమ్' మూవీ వాయిదా పడినట్లు వార్తలు వస్తుండగా.. దీనిని ఖండిస్తూ ఇటీవల మోహన్ లాల్ ఓ ట్వీట్ పెట్టారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741